ఆంధ్రసచిత్రవారపత్రిక



7-6-68


కుటుంబంలో ప్రతిఒక్కరు
తప్పక చూడవలసిన చిక్కని చక్కని కథ!
దర్శకుడు: వి. మధుసూదనరావు
నిర్మాత:
అనిల్ ప్రభాస్
త్వరలో విడుదల.
రచన: ఆత్రేయ • సంగీతం: కె.వి. మహదేవన్.
కెమెరా: వి. రామమూర్తి • కళ: యస్. కృష్ణారావు

ఉత్తరాలు

సీరియల్స్

మీరు ప్రచురిస్తున్న రెండు సీరియల్సు చాల బాగున్నవి. విద్యార్థినుల హాస్టలుతో ప్రారంభమై సరిక్రొత్త పంథాలో వస్తున్న "హృదయం చిగిర్చింది" అనేది నిజంగా హృదయాన్ని చిగిరిస్తోంది 17—5—68 తో "లవ్ కుమార్ చరితము" పూర్తి చేసినారు. మరల మరియొక్క బొమ్మల కథను ప్రారంభిస్తారని తలచుచున్నాను ఈ విధమయిన సీరియల్స్‌తో ప్రచురిస్తూ పత్రికమీద మరింత ఉత్సాహము కల్గిస్తారని ఆశించుచున్నాను

చిరంజీవి, (అనంతపూర్)

* * *

"పద్మశ్రీ"వంటమూరి తారకరామారావుగారిముఖ చిత్రంతో 17—5—68వెలువడిన ఆంధ్రపత్రిక చాలా బాగుంది. కె. రామలక్ష్మిగారి సీరియల్ "హృదయం చిగిర్చింది" బాగా ఆకర్షిస్తుంది. రచయిత్రి, రామారావు, వారిజ, పాత్రలను చాలా గొప్పగా సృష్టించింది.

స్వర్గీయ శ్రీ సముద్రాల రాఘవాచార్య విరచితమైన "రామాయణ దివ్యగాథ"ను మీ పత్రికలో ప్రచురించినందుకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు

బలభద్రరామయ్య, (మద్రాసు)

ఈ వారం అనగా 3—5—68 వారపత్రికలో కొన్ని పొరపాట్లు వున్నాయి

1 హృదయం చిగుర్చింది సీరియల్‌నందు "అంతదాక అక్కర్లేదు రమా, నే వింతటువునని తెలియగనే". అని వ్రాశారు

ఈ మాటలు చెప్పునది తమ. రమ, రమనే సంభోధించడమేమిటి, సరళా అని వుండాలి

2 చీకటి కడుపున కాంతిలో 'ఆవిడకు వల్ల..' అనివుంది ఆవిడకు అని వుండాలి

3 లేఖావాణిలో బహుమతి పొందిన ప్రశ్నలో ప్రశ్న పంపినది స్త్రీ కాగా బొమ్మ పురుషుని వేశారు

ఇలాంటి స్వల్ప లోపాలు మినహాయించి యికమీదటయిన పత్రిక సర్వాంగ సుందరంగా వెలువడగలదని ఆశిస్తాను.

యస్ అబ్దుల్‌ముబారక్, (దువ్వూరు)

వ్యాసాలు

ఈవారం ఆంధ్రసచిత్రవారపత్రికలో కీ. శే. మార్టిన్ లూథర్‌కింగ్‌గారి నా 'అహింసాయాత్ర' ప్రచురించి, ఆశాంతిప్రియుని మహోన్నత ఆశయాలను తెల్పినందుకు ఎంతో సంతోషకరమైన విషయం.

ఎ. వి స్వామి, (కరీం నగరము)

* * *

ఈ వారం ధర్మపథంలో 'గుహుని రామభక్తి' బాగుంది ఈ వారం ఒకటే అన్న మాటేమిటి! ప్రతివారం శ్రీ బులుసు వెంకట రమణయ్యగారు ధర్మపథం శీర్షికలో వ్రాస్తున్న నీతి వృత్తాంతాలు చాలా బాగుంటున్నాయి ఆయనకు మా అభినందనములు

శాంతమూర్తి, (హైదరాబాదు)

* * *

17—5—68 నాటి పత్రికలో నలినీ మోహన్‌గారి "భూమికి చిల్లు" అనేవ్యాసం చదివాను చాల చక్కగా, విస్పష్టంగా ఉన్నది. ఇటువంటి వాటిని కూడా హాస్యరసపూరితంగా, హృద్యంగా వ్రాయగల్గిన డాక్టర్‌గారికి "హేట్సాఫ్". ఇదివరకు ఎప్పుడో డాక్యుమెంటరీ అనుకొంటాను— ఒకచిత్రం చూశాము "ఒక 'పాయింట్'కి వెళ్లినపుడు 'ఇనుముకూడా కాగితం లాగా భగ్గుమనే ఉష్ణోగ్రత ఉంటుంది!" అంటూ చెబుతారు—ఆచిత్రంలో అంతకన్నా ఈవ్యాసం వివులంగా విజ్ఞాన దాయకంగా ఉన్నది

జమ్మి కోనేటిరావుగారి 'రంగులరాట్నం'ఆసక్తికరంగా ఉంటూంది

పైవారు ఇద్దరితో బాటు పత్రికానిర్వాహకులకు కూడా మా అభినందనలు

"X—పెరిమెంట్" కథ చదివాను మాబోటి వారి ఆక్రోశంలోగల పరమార్థం సోదర పాఠకులకి అర్థమై ఉంటుంది మా అనుమానం యేమిటంటే, ప్రెస్‌లో 'టైపు'లు సమగ్రంగా లేవేమోనని! 'స్త్ర' వంటివి ముద్రించాలంటే, తకార, రకారాలు గల ఒకే 'టైపు' ఉంటుంది అటువంటివి లేకపోతే, లేదా, కావలసినన్ని లేకపోతే,మరో

ఎమెస్కో పాకెట్ బుక్స్

జూన్ విడుదలలు



ఇద్దరం ఒకటే
వీరాజీ
ప్రగతి పథంలో ఆధునిక వివాహం
వెల రు 2



కళ్యాణఘడియ
అద్దేపల్లి వివేకానందాదేవి
జాత్యంతర ప్రణయాన్ని వస్తువుగా గ్రహించిన జాతీయ నవల
వెల రు.2



ప్రేయసి ప్రియంవద
ఉషశ్రీ
బావా మరదళ్ల సరాగాలు శ్రుతిమించిన రాగాలు
వెల రు 2



దరిచేరిన ప్రాణాలు
ఇల్లిందల సరస్వతీదేవి
విధి ప్రతిఘటించిన ధీరవనిత విమల చరిత్ర
వెల రు 2

మీదగ్గరలో వున్న బుక్‌షాప్‌లో గాని, దినపత్రికలమ్మే న్యూస్ ఏజంటుని గాని అడగండి లేవంటే తెప్పించి పెట్టమనండి. లేదా మాకు వ్రాయండి. పాఠకులు నాలుగూ ఒకేసారి తెప్పిస్తే పోస్టేజి ఉచితం. సొమ్ము పూర్తిగా ముందే మనియార్డరు కట్టాలి విడివిడిగా కావాలంటే ఒకో ప్రతికి 25 పై. పోస్టేజి అదనం ఇదీ, పుస్తకం ఖరీదూ ముందుగా M O పంపాలి రిజిస్టర్‌పోస్టయితే ప్యాకెట్‌కి 70 పై అదనం

ఇంతవరకు విడుదలైన ఎమెస్కో పాకెట్ బుక్స్

1. దిండు క్రింది పోకచెక్క - విశ్వనాథ సత్యనారాయణ (కల్పనాత్మక చారిత్రక నవల)
2. బ్రతికిన కాలేజి - పాలగుమ్మి పద్మరాజు (మనోహరమైన హాస్య నవల)
3. సాక్షి - ముళ్లపూడి వెంకటరమణ ('సాక్షి' సినిమా స్క్రిప్టు నాటకం)
4. గ్రహణం విడిచింది - ద్వివేదుల విశాలా (సాంఘిక నవల)
5. విచిత్రనటీయం - చలం (హాస్య వ్యంగ్య కథలు)
6. పిడికెడు ఆకాశం - గొల్లపూడి మారుతీరావు (సాంఘిక నవల)
7. హౌస్ సర్జన్ - కొమ్మూరి వేణుగోపాలరావు (వైద్యవృత్తి భూమికగా తెలుగులో సరికొత్తగా వచ్చిన నవల)
8. నిరీక్షణ - ఉన్నవ విజయలక్ష్మి (మధ్యతరగతి జీవితవిశేషాలను చిత్రించే నవల)
9. కాశ్మీరపట్టమహిషి - పి. గణపతిశాస్త్రి (కాశ్మీర చారిత్రక నవల)
10. ఆత్మబలి - పి ఆనందారామం (సాంఘిక నవల)
11. సుఖం కోసం - వీరాజీ (సాంఘిక నవల)
12. బంధమూ, అనుబంధమూ - పి వి కృష్ణమూర్తి (సినీ జీవిత నవల)
13. స్వీట్ హోం - ముప్పాళ రంగనాయకమ్మ (సాంసారిక హాస్య నవల)
14. మూడు శరత్తులు - మంజుశ్రీ (సాంఘిక నవల)
15. కోనేరూ, సెలయేరూ - వానమూర్తి (సాంఘిక నవల)
16. ఇదే దారి - బలివాడ కాంతారావు (సాంఘిక నవల)
17. బుద్ధుని జాతక కథలు - శ్రీ శివశంకరస్వామి (కథలు)
18. అహం - అనర్థం - ముద్దంశెట్టి (సాంఘిక నవల)
19. స్వయంవరణం - మహీధర రామమోహనరావు (సాంఘిక నవల)
20. అదృష్టచక్రం - హరికిషన్ (సాంఘిక నవల)
21. వక్రగతులు : ఇతరకథలు - మధురాంతకం రాజారాం
22. గిరీశం ది గ్రేట్ సెకండ్ స్టెప్ - వల్లమన్నాటి కుటుంబరావు (హాస్య - వ్యంగ్య రచన)
23. సామాన్యుడి కామన - హితశ్రీ (సామాజిక నవల)
24. ప్రాణాంతక ప్రణయం - వి. యస్. అవధాని (అధిమానసిక నవల)
25. శ్రుతితప్పిన రాగం - పి. వి రాజమన్నారు (సాంఘిక నవల)
26. చిట్లీ చిట్లని గాజులు - విశ్వనాథ సత్యనారాయణ (కల్పనాత్మక చారిత్రక నవల)
27. దైవమిచ్చిన భార్య - చలం (సాంఘిక నవల)
28. రత్నకంబళం - రేవనూరి శమంత
29. శారధి - ద్వివేదుల విశాలాక్షి (సాంఘిక నవల)
30. అపరాజిత - వాకాటి పాండురంగరావ్ (సాంఘిక కథలు)
31. పూల తెరలు - కోమలాదేవి
32. అది ప్రశ్న, ఇది జవాబు - అవసరాల రామకృష్ణారావు (సాంఘిక నవల)

పుస్తక విక్రేతలకు ఆకర్షణీయమైన టరమ్స్ వివరాలకు వ్రాయండి

ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్
రాష్ట్రపతి రోడ్ ◆ సికిందరాబాద్

ఉత్తరాలు

తేలికగా కంపోజు చేయవచ్చు '్ర' (క్ర) వంటి 'క్రావ ' లేకపోతే, 'ి' (కి) వంటివి ఉంటాయి గదా! అలాగే, 'క్ష' వంటివాటికి కూడా మార్గాంతరం ఉన్నది అంతే గాని, భాషని, లిపిని 'చిత్రవధ' చేయడం న్యాయ్యమా?!

ఒకవేళ, భాష—లిపులను 'సంస్కరించాలనిగాని' 'ఉద్ధరించా'లనిగాని కోరిక ఉంటే, దానికి మార్గం ఇదికాదు. 'లింగ్విస్టిక్ ప్రొఫెసర్స్'ని సంప్రదించి ప్రజాభీష్టాన్ని అర్థం చేసుకుని మరీ చెయ్యాలి!

"పదుగురాడు మాట పాటియై ధర జెల్లు" అయితే యిది'పదుగురాడు' మాటేనా అని?!?

అన్నట్లు కాటల్యగారివీ, శ్రీమతి రామలక్ష్మిగారివీ శీర్షికలు మమ్మల్ని అలరింప జేస్తున్నాయి ధన్యవాదాలు

—రవిశర్మ అండ్ ఫ్రెండ్స్, (హైదరాబాద్)

ఫిలిం బాలట్

మీరు నిర్వహించిన ఫిలిం బాలట్‌పై విమర్శ, ప్రతివిమర్శ చదివిన తర్వాత, మద్రాసు ఫిలింఫ్యాన్సు నిర్ణయించిన "ఉత్తముల్ని" చూచాక యిది రాస్తున్నా

ప్రేక్షకులలో ఎంతమంది పత్రికల్ని చదువుతారు? అందులో మీ పత్రికను చదివేవారి శాతం ఎంత? అందులోనూ బలట్‌పత్రికను నింపి పంపే వారు ఎందరుంటారు? అసలు ఓట్లపద్ధతిలో ఉత్తముల్ని నిర్ణయించడం ఎంతవరకు సమర్థనీయం? ఎన్నికలలో గెలిచిన ప్రతివారు అఖండ దేశభక్తులు కానక్కర్లేదని ప్రత్యక్షఅనుభవం చెబుతోంది కదా! ప్రపంచ ప్రఖ్యాతమైన ఆస్కారు బహుమతులు ఓట్లపద్ధతిలో జరగడం లేదన్నది గుర్తించుకోవాలి అందువల్ల నిర్ణయాల్ని నిష్పక్షపాతమైన న్యాయనిర్ణేతల సంఘానికి వదలడం భావ్యం అందువల్ల వచ్చేసంవత్సరం నుండి, మీ పత్రిక అమ్మకాల్లు కొద్దిగా తగ్గినా సరే ఈ ఓట్ల పద్ధతి మానేసి, రెండవ పద్ధతిని అనుసరించడం మంచిది

—దేవీచంద్, (కాకినాడ)

ఆంధ్ర చలనచిత్ర పరిశ్రమ సభ్యులకు విజ్ఞప్తి

భారత స్వాతంత్ర్య ప్రదాత, అహింసా సిద్ధాంత ప్రవక్త, విశ్వమానవ శాంతిదూత, మహాత్మాగాంధీ తన జీవిత కాలంలో సంచరించిన ప్రదేశములన్నియూ భారతీయులకు పవిత్ర యాత్రాస్థలములైనవి గాంధీస్మారక స్తంభస్థాపనకు జాతీయ గాంధీస్మారక నిధివారు ఎన్నుకున్న ఆరు అట్టి ప్రదేశములలో ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ పట్టణం ఒకటి

పవిత్ర కృష్ణానదీ తీరాన కనకదుర్గా క్షేత్రమైన విజయవాడలో 1921వ సం మార్చి 31, ఏప్రియల్ 1వ తేదీలలో జరిగిన అఖిలభారత కాంగ్రెస్ మహాసభలోనే గాంధీజీ కాంగ్రెస్ రథసారథ్యం స్వీకరించారు ప్రఖ్యాతాంధ్రుడు, విజయవాడ పురనివాసి, స్వర్గీయ శ్రీ పింగళి వెంకయ్యగారు గాంధీజీ ఆదేశంపై కాంగ్రెస్ త్రివర్ణ పతాకమును రూపొందించినది విజయవాడలోనే. ప్రథమ కాంగ్రెస్ నిర్మాణ కార్యక్రమం రూపొందించినదికూడ విజయవాడలోనే గాంధీజీ జీవితంలోనూ, కాంగ్రెస్ చరిత్రలోనూ ఇంతటి ప్రాముఖ్యమైనది కనుకనే సంకల్పించిన దేశంలోని ఆరు గాంధీ స్మారక స్తంభములలో ఒకటి విజయవాడలో స్థాపించ నుద్దేశించబడినది

ఆంధ్రదేశానికి నడిబొడ్డుగా నుండి ఆంధ్ర జాతీయోద్యమానికి కీలకస్థానమైన విజయవాడ పట్టణ మధ్యంలోనున్న గాంధీపర్వతంపై ఈ గాంధీస్మారక స్తంభమును స్థాపించుటకు నిశ్చయింపబడినది గాంధీస్మారక స్తంభమునకూ, గాంధీస్మారక గ్రంథాలయమునకూ స్వర్గీయ లాల్‌బహదూర్ శాస్త్రి 1964వ సం అక్టోబరు 9 వ తేదీన శంకుస్థాపన చేశారు అప్పటినుండి గాంధిపర్వతాన్ని లోకోత్తరమైన గాంధీస్మారక చిహ్నంగా రూపొందించుటకు భారతజల విద్యుత్‌శాఖమంత్రి డా కె యల్ రావు గారి పర్యవేక్షణక్రింద అనేక ప్రణాళికలు తయారు చేయబడినవి, భారతాధ్యక్షుడు డా జకీర్‌హుస్సేన్, భారత ఉపాధ్యక్షులు శ్రీ వి వి గిరి జాతీయ గాంధీ స్మారక నిధి అధ్యక్షులు శ్రీ ఆర్ ఆర్ దివాకర్, అఖిలభారత ఖాదీ గ్రామపరిశ్రమల సంఘాధ్యక్షులు శ్రీ యు ఎన్ ఢేబర్, మాజీ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్ నాడార్, భారత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ యస్ నిజలింగప్ప, మాజీభారత ఆరోగ్యశాఖా మంత్రి డా సుశీలానయ్యర్, మాజీ గాంధికార్యదర్శి డా ప్యారేలాల్, భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి మొదలైన మహామహులెందరో గాంధీ పర్వతాన్ని సందర్శించి అచ్చట జరిగే మహత్తర నిర్మాణ కార్యక్రమాన్ని ఆశీర్వదించారు

గాంధీపర్వతంపై సంకల్పించిన కార్యక్రమాలలో "శబ్ద—ఛాయా యంత్ర సహాయంతో గాంధీజీ జీవిత విశేషాలను సందేశమును" ప్రబోధం చేసే ప్రదర్శన మొకటి (Life and Message of Mahatma Gandhi in Sound and Light.) ప్రపంచంలో ప్రప్రథమంగా ఒక విస్మయమైన ప్రదర్శన గాంధీపర్వతంపై విజయవాడలో నెలకొల్ప బడుచున్నది

పూజ్యబాపూజీ యెడల మనందరి భక్తి విశ్వాసములను కృతజ్ఞతను ప్రదర్శించుటకు కలిగిన యీ సదవకాశమును సద్వినియోగం చేసుకోవలెనని నా మనవి ఈకార్యక్రమ సాధనలో మీ సంపూర్ణ సహకారం లభించగలదని నా నమ్మకం

ఈ కార్యక్రమ నిర్వహణలో తమరు భాగస్వాములై తమ యథోచిత విరాళమును వెంటనే "గాంధీహిల్ సొసైటీ, గాంధీహిల్, విజయవాడ—1"కు పంపి సాకారించి తలపెట్టిన కార్యక్రమమును దిగ్విజయం చేయ ప్రార్థన

"గాంధీహిల్ సొసైటీ"కి పంపు విరాళములు ఇన్‌కమ్‌టాక్సు ఆక్టు, 1961 సెక్షన్ 88(1)ను అనుసరించి ఇన్‌కమ్‌టాక్స్‌నుండి మినహాయింపబడినవని దయచేసి గమనింప ప్రార్థన

చిత్తగించవలెను,

ఎస్. టి. రామారావు.

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం : 7—6—'68

కీలకనామ సం॥ జ్యేష్ఠ మాసం శుద్ధ ఏకాదశి

సంపుటము . 60 సంచిక ; 39

స్థాపితము:
1908

ముఖ్య సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ


ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీథి, మద్రాసు-1

పోస్టుద్వారా

సంవత్సర చందా	26 00
6 మాసముల చందా	13.00
3 మాసముల చందా	6 50

విషయానుక్రమణిక

ముఖచిత్రం నటి హేమమాలిని
(ఫొటో: మాణిక్యత్యాగరాజన్)



రక్షించండి!
రక్షించండి!!
ఆం.ప్ర.తాత్కాలిక ఉపాధ్యాయులు
మునుగుతున్న పడవ
నిరుద్యోగ సముద్రం
మనం కలిసి జీవించుదాం
కమ్యూనిస్టు పార్టీ
ఓటరు
కలకత్తా బై ఎలక్షన్ గుణపాఠం
ప్రతిసారీ నువ్వు ప్రజల్ని మోసం చేయలేవు!
ముఖ్యమంత్రి
ప్రయోజనంలేని ప్రచారం!
సామ్యవాద సూత్రాలపై సోషలిస్టుల ప్రచారం!

ప్రధాని విదేశ పర్యటనల ఫలితం?

ఢిల్లీ ఇప్పుడు ఎడారిలా వేడిగా వుంది. ప్రధానమంత్రిగారు విదేశ పర్యటనలో వున్నారు సింగపూర్, ఆస్ట్రేలియా, న్యూజిలెండు, మలేసియా దేశాలని పర్యటించి వస్తారు తర్వాత లాటిన్ అమెరికా వెళ్తారు ఆ తర్వాత ఇండొనీషియా, జపాన్ దేశాల పర్యటనకూడా ఈ సంవత్సరంలోనే ముగించేస్తారు. ఆమె కూడా ఒక పటాలం బయల్దేరింది అందులో చాల మంది పత్రికా రచయితలుకూడా ఉన్నారు ప్రధాన మంత్రిగారి కోసం సింగపూర్‌లో ఒక మహాఘనమైన స్వాగతోత్సవం ఎదురు చూస్తోంది - అని ఒక పత్రికా రచయిత అమాయక భారత ప్రజలకి చెప్పారు. అదే నిజమైతే మన ప్రధాన మంత్రిగారి రాకకుముందు — ఆస్ట్రేలియా ప్రభుత్వం తమ తమ కార్యాలయాలకి మూడురోజుల సెలవు ఇచ్చేసివుండాలి! మరి శ్రీమతి గాంధీగారిని చూడబోయి చూడబోతారా ఆ ప్రజలు?

ఇంగ్లాండు మహారాణి భారత దేశాన్ని దర్శించినప్పుడు మనం ఎలా విరగబడి చూశామో, అలానే మన శ్రీమతి గాంధీ గారిని విదేశవాసులు చూస్తారు — అని కొందరు అభిమానులు అనుకుంటున్నారు అమెరికా, బ్రిటిషు రష్యా, ఫ్రాన్సు, జర్మనీ మొదలైన దేశాల్లో అధికారంలో వున్న పెద్దలు విదేశ పర్యటన చేస్తున్నారూ అంటే దానికి రాజకీయమైన కొన్ని ప్రయోజనాలు తప్పకుండా వుంటాయి శ్రీమతి గాంధీ, నేపాల్ రాజా, ఇరాన్ దేశపు షా గారు చేసేవి దేశం ఖర్చుపైన యాత్రలు! శ్రీమతి గాంధీ రెండుసార్లు రష్యాకి వెళ్ళారు రష్యామీద అభిమానం చూపించారు, అమెరికాతో తమ భావాలు పొసగని కారణాలు స్పష్టీకరించారు జరిగిందేమిటి? రష్యా-పాకిస్తానులు ఒకటైనాయి! వారిద్దరి మధ్యా సహకార సంబంధాలు పెంపొందాయి క్రిందటివారం— ఒక ఉక్కుమిల్లు కోసం, భారీ విద్యుత్ పరికరాలకోసం రష్యాతో పాకిస్తాన్ ఒక ఒప్పందం కుదుర్చుకున్నది ఆ తేడాదు, పెషావర్‌లో రహస్య సమాచార సేకరణకి స్వస్తి చెప్పమని పాకిస్తాన్ అమెరికాకి నోటీసు ఇచ్చింది! మరోవిధంగా చెప్పాలంటే, భారతదేశంకంటె పాకిస్తానుకు రష్యాతో ఎక్కువ దోస్తీ కుదిరింది వారిద్దరి మధ్యా ఇక తర్వాత ప్రస్తావన కాశ్మీర్ విషయమే అయివుంటుంది!

రష్యాను మంచి చేసుకోవా లనుకున్న శ్రీమతి గాంధీ, టి. యన్ కౌల్‌గార్ల ప్రయత్నం ఫలించలేదు ఇంతచేసినా, శ్రీమతి గాంధీ, దినేష్‌సింగ్- ఫక్రుద్దీన్ అండ్ కంపెనీ అన్ లిమిటెడ్‌వారి భావాలు మాత్రం మారలేదు వారు పశ్చిమదేశ వ్యవహారాన్ని విమర్శిస్తూనే వున్నారు

శ్రీమతి గాంధీ విదేశ వ్యవహారా లెలా వున్నయో ఒకసారి వెనక్కు తిరిగిచూస్తే అర్థమైపోతుంది ఇస్రయేల్ విషయం ఇందుకొక దర్పణం పూజ్యులైన తండ్రి గారి త్రోవనే అనుసరించి — 1967 జూన్‌లో ఎలావున్నదో అలానే ఇస్రయేల్‌ని సరిహద్దుల వెనక్కివెళ్ళ మన్నారు. ఈ విషయంలో ఒక్క భారతదేశంలోని పత్రికలు తప్పితే ఏ ఇతరదేశ పత్రికలూ అసలు పట్టించుకోలేదు! సంవత్సరంనించి సూయెజ్ కాలువ మూతబడి వుంది దాని నిప్పుడు తెరచినా కొద్దికాలంలో ఎందుకూ పనికిరానిదిగా తయారవుతుంది.—ఇవన్నీ శ్రీమతి ఇందిరాగాంధీ విదేశ వ్యవహార దక్షతకి ఉదాహరణలు!

ఆగ్నేయాసియానుంచి బ్రిటన్ వెళ్ళిపోతే, లిండన్ జాన్సన్ ప్రకటనతో శ్రీమతి గాంధీ-వారి అనుయాయులు కలిసి రాత్రింబవళ్ళు కృషిచేశారు మన విదేశవ్యవహారాల శాఖ పెద్దలు రోజూ డజన్లకొద్దీ విదేశ ప్రతినిధుల్ని కలుసుకుని మంత్రాంగం నెరపడాన్ని ఢిల్లీలోని పత్రికలన్నీ రాశాయి. భారతదేశం ముఖం ఎర్రబడేట్లు చేయించిందెవరు? భారతదేశం మిత్రుడు! ఢిల్లీలో శాంతి సమాలోచనలకి ఉత్తర వియత్నాం అసమ్మతి తెల్పింది పారిస్‌లో ఆ సమాలోచనలు జరుపుతున్నప్పుడు శ్రీమతి గాంధీ ప్రాణమిత్రులు భారతదేశాన్ని ఆహ్వానించడం మరచిపోయారు! కనీసం చూడ్డానికయినా మనకా అర్హత లేకపోయింది.

సింగపూర్ నుంచి ఒక న్యూస్ ఏజెన్సీ చరిత్రాత్మకమైన - ఒకవార్త మోసు.

కొచ్చింది! శ్రీమతి గాంధీగారు సింగపూర్ ప్రధాన మంత్రిగారు ఇండోనీషియా, మలేషియా, థాయ్‌లెండ్, ఫిలిప్పైయిన్స్, సింగపూర్‌లను ఒక (A EAN) కుటుంబంగా చేయడంలో చాలమేలు చేకూరుతుందని కనుగొన్నారు!

ఆగ్నేయాసియా రాజ్యాలు ASEANగా ఏర్పడి దౌత్య సంబంధాలతోపాటు వ్యాపార సంబంధాలు ఏర్పరచుకొన్నాయి క్రిందటి సంవత్సరం ఆగస్టునెలలో మలేసియా థాయ్‌లాండ్ ఫిలిప్పైయిన్స్ ఏర్పరచుకున్న సహకార సంఘాన్ని విడదీసి ఇది ఏర్పడింది

తూర్పున దూరంగావున్న పాకిస్తాను, ఆఫ్ఘనిస్తాను, జపాను మొదలైన రాజ్యాలన్నింటినీ కలిపి ఒక ఆసియా సంఘంగా ఏర్పరచమని భారతదేశం సూచించింది

'సాబా' గొడవతో మలేసియా, ఫిలిప్పైయిన్స్ మధ్య పొంతన కుదరడంలేదని, అది 'ఆసీన్' కుటుంబంలో చీలికలు ఏర్పరుస్తున్నదని సింగపూర్ ప్రధానమంత్రి అన్నారు. సొంతసమస్యలుగల ఇండోనీషియా వల్లకూడా ఇబ్బందిగానే వున్నదన్నారు.


ఇక్కడ కొంత వ్యాఖ్యానం అవసరం 'ఆసీన్' లో చీలికలు ఏర్పడుతున్నప్పుడు దానిని పటిష్ఠంచేసి తద్వారా ప్రయోజనం పొందటం ఎలా? పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, జపాన్‌ల తరఫున శ్రీమతిగాంధీ 'ఆసీన్'లో ప్రవేశంకోరారే అసలు ఆ దేశాలు ఇందులో చేరడానికి ఇష్టపడుతాయో లేదో? జపాన్‌వారితో ఈ ప్రాంతానికి ఎలాంటి ఈతిబాధలున్నాయో శ్రీమతి గాంధీగారికి తెలుసా? రెండవ ప్రపంచ సంగ్రామంలో నష్టపోయిన బర్మా, సింగపూర్, మలేషియా, ఇండోనీషియా, ఫిలిప్పైయిన్స్— జపానువారి దౌష్ట్యాన్ని మరచిపోయాయనుకున్నారా?

భారతదేశంప్రజల్లోనే సామరస్యం లేనప్పుడు ఆగ్నేయాసియా అంతటిలోనూ సహకార సంబంధాలు కూర్చుదామని ప్రయత్నించడం శ్రీమతి గాంధీగారి సాహసాన్ని ప్రస్ఫుటంచేస్తుంది. కేరళ, ఒరిస్సా ముఖ్యమంత్రులమధ్య రగడ దీనికి సమాధానం చెప్పగలుగుతుంది విదేశ పర్యటనల వల్ల దేశం స్వరూపాన్ని విడమర్చ కలుగుతున్నాననిగాని, ఇథియోపియా చక్రవర్తి వంటి విదేశీయుల పర్యటనలవల్ల భారత దేశ స్వరూపం మారుతుందనిగాని శ్రీమతి గాంధీ తలపోస్తూ వుండొచ్చు. దేశంలో శాంతి భద్రతల్నిబట్టి, అక్కడవున్న ఆర్థిక పరిస్థితినిబట్టి ఆదేశం ఘనతని విదేశాలు చెప్పకుంటాయి ప్రస్తుతం ఒక దేశం కీర్తి ప్రతిష్ఠలకి కావలసినవన్నీ మనకు లోపించాయి. నిజంగా చెప్పాలంటే అసలు ప్రజాస్వామ్యమే ఊగులాడుతూ వుంది. వాగ్వాదాల్లో మాత్రమే ప్రజాస్వామ్యం మాట వినబడుతున్నది మెజారిటీ మాటమీద — మాటనెగ్గని మైనారిటీ ఆందోళనలోనూ ప్రజాస్వామ్యం కనిపిస్తున్నది! వీధినపడి దెబ్బలాడకుండా దేశంలోని ఏ రాజకీయపార్టీకి భవిష్యత్తు వుండటం లేదు ఒకవిధంగా చెప్పాలంటే తీర్మానాలు ఓట్ల పద్ధతిలో కాకుండా లాఠీచార్జీల పైన ఆధారపడి వుంటున్నాయి!

ప్రజాస్వామ్యం రూపురేఖలు ఇలా వెలిగిపోతున్నాయి. మద్యనిషేధం మీద సత్యాగ్రహాలు చెయ్యమని ఉపప్రధాని ప్రజలకి బోధిస్తున్నారు గోరక్షణపై సత్యాగ్రహం లేస్తుందని పూరీ శంకరాచార్యుల వారు భయపెడుతున్నారు! భూమిలేని వాళ్లకి ఉన్న భూమిని పంచమని యస్. యస్ పి గొడవపెడుతున్నది! బ్యాంకుల జాతీయం చేయండని ఉద్యోగులు పట్టుపడుతున్నారు! కేంద్ర ప్రభుత్వోద్యోగులు యుద్ధరంగంలో వుండనే వున్నారు! ఇవన్నీ బయటికి రావలసిన విషయాలు. వీటిని నొక్కిపెట్టి, దేశం అభ్యుదయాన్ని చాటటానికి శ్రీమతిగాంధీ విదేశ పర్యటన గావిస్తున్నారు! ప్రభుత్వ యంత్రాంగం పట్టు వదలుతున్నదని అర్థమవటానికి ఇంతకంటె ఏం కావాలి? ●

మహీధరోక్తులు

మహీధర నళినీమోహనరావు



వరుల వంట వొదిగి పెరిగిన
మాత్రాన
స్వీయ జన్మ ధర్మ మెందు బోవు?
కోకిలమ్మ కాకి గూటిలో పెరుగదా?
హృదయవర్తి యీ మహీధరోక్తి

ఆవుదూడకొరకు దైవ మిచ్చినపాలు
పాదబంధముంచి బలిమి పితికి
గోవుపూజసేయ దేవుడు మెచ్చునా?
హృదయవర్తి యీ మహీధరోక్తి

కొలిమిలోన గాలి కొరవోని
లోహమ్ము
గాలి నీరు సోక గాసి జెందు
బలిమివల్ల కాని పని చెలిమిచే నౌను
హృదయవర్తి యీ మహీధరోక్తి

కొత్త దేదియైన కూర్చునా
యభివృద్ధి?
పాత దేదియైన రోతయగునె?
పాత కొత్త కాదు ఫలితంబు
చూడరా!
హృదయవర్తి యీ మహీధరోక్తి.

బొజ్జ విమురుకొమచు బుద్ధ
మినిష్టరు
వస్తువలని మేళ్లువద్యసించు
ఎద్దు పుండు కాకి కేటికి నొప్పిరా?
హృదయవర్తి యీ మహీధరోక్తి.



ముసురు మూర్ఖులు

పాండీబజారు మహాత్మ్యం

మహేష్

'మవదేశంలో కొంతమంది శాసనసభ్యులు పదవుల కోసం పార్టీలను మారుస్తున్నారు దీనివల్ల దేశంలో రాజకీయంగా అనిశ్చిత పరిస్థితి యేర్పడుతుంది. అసలు ప్రజాస్వామ్యమే దెబ్బతినే ప్రమాదం కూడా ఉంది' అన్నాడు చిదంబరం

'పార్టీలను మార్చడం అనేది మనదేశంలో రామాయణ కాలం నుంచీ ఉంది పార్టీలను మార్చే వారికందరికీ విభీషణుడు మూలపురుషుడు భారత యుద్ధ సమయంలో యుయుత్సుడు కూడా పార్టీని మార్చాడు ఇంతకూ యీ స్థల ప్రభావమే అటువంటిది' అని చిదంబరాన్ని సమర్థించాడు చూడామణి

'అవును నువ్వు చెప్పింది కూడా నిజంగానే కన్పిస్తుంది ఇక్కడ అడుగు పెట్టిన తరువాతనే గదా, స్వెట్లానా తన మనస్సును మార్చుకొని స్వదేశానికి తిరిగి వెళ్ళలేను మరొక రష్యన్ యువకుడు కూడా యిక్కడకు రాగానే తన పితృదేశాన్ని విడిచిపెట్టి విదేశాల ఆశ్రయం కోరాడు గదా!' అన్నాడు చంద్రరావు

'స్థల మాహాత్మ్యం అన్నింటికంటే బలమైంది దానికి దేవతలు కూడా తలవంచక తప్పదు రాముడంతటివాడు మనరాష్ట్రంలోని ఒక గ్రామానికి భయపడ్డాడని చెబుతుంటారు కదా!' అ చూడామణి అన్నాడు

'రాముల వారి కథ యేమిటి?' అని చిదంబరం ప్రశ్నించగా చూడామణి చెప్పడం ప్రారంభించాడు

'సీతారామలక్ష్మణులు వనవాసం చేస్తూ ఒకప్పుడు మనరాష్ట్రంలోని ఒకగ్రామం పొలిమేర దగ్గరకు వచ్చారు దారి చూపిస్తూ లక్ష్మణుడు ముందు నడుస్తున్నాడు, తరువాత సీతాదేవి రాముల వారు నడుస్తున్నారు ఇంతలో లక్ష్మణుడు ఆకస్మికంగా వెనుకకు తిరిగి శ్రీరాముల వారిని దూషించడం ప్రారంభించాడు

'ద్రోహి! నన్ను అడవికి యెందుకు తీసికొని వచ్చావు? నీతోపాటు వనవాసం నేనెందుకు చేయాలి? ఫలం యేమిటి? వెంటనే తేల్చి చెప్పకపోతే' అంటూ ధనుర్బాణాలను తీశాడు లక్ష్మణుడు

దానిని చూసి శ్రీరామచంద్రుడు ఆశ్చర్యపోయాడు భ్రాతృభక్తికి ఉపమానంగా చెప్పబడుతున్న లక్ష్మణుడు యెందుకు యిలాగ ఆకస్మికంగా మారిపోయాడో రాములవారికి కూడా వెంటనే తెలియలేదు అప్పుడు నాలుగువైపులా శ్రీరామచంద్రుడు చూసి, లక్ష్మణుడు ఫలానా ఊరి పొలిమేరలో అడుగుపెట్టాడని గ్రహించాడు మూర్తీభవించిన భ్రాతృభక్తి అయిన లక్ష్మణుడు కూడా ఆ ఊరి పొలిమేరలో అడుగు పెట్టగానే అన్నగారి మీద తిరగబడ్డాడు

ఆ పరిస్థితిలో లక్ష్మణునికి మంచిమాటలు చెప్పినా ప్రయోజనం లేదని శ్రీరాములవారు గ్రహించారు వెంటనే యేమీ మాట్లాడకుండా క్రిందను పడిపోయాడు శ్రీరామచంద్రుడు ఆకస్మి

[illegible] శ్రీరాముడు యెందుకు కిందకు [illegible] పోయాడో తెలుసుకొందామని లక్ష్మణుడు ఆ గ్రామ పొలిమేర యివతలకు వచ్చాడు

వెంటనే శ్రీరాములవారు లక్ష్మణుని రెండు చేతులూ పట్టుకొని వెనుకకు లాగుకొనిపోయారు పొలిమేర యివతలకు రాగానే లక్ష్మణుడు అంతకు ముందు తాను రాముల వారిని దూషించిన సంగతినే మరచిపోయాడు తరువాత సీతారామలక్ష్మణులు రెండు క్రోసుల దూరం వెనుకకు వెళ్ళి అక్కడ నుంచి మరొక మార్గం గుండా తమ ప్రయాణాన్ని సాగించారు

'నిజంగా స్థలమాహాత్మ్యం అటువంటిదే రామలక్ష్మణుల వంటి వారి మధ్యను కూడా కలహాన్ని సృష్టించే సామర్థ్యం గల గ్రామాలు కూడా కొన్ని మనదేశంలో ఉన్నాయి' అంటూ చూడామణి చెప్పిన కథను సమర్థించాడు చంద్రరావు

'విక్రమార్కుని, సింహాసనాన్ని గురించి కూడా యిటువంటి కథలే చెబుతుంటారు వీటి అన్నింటి కంటే చిత్రమైంది. మరొక స్థల మాహాత్మ్యం ఉంది' అన్నాడు చూడామణి.

'ఏమిటది?' అని చిదంబరం చంద్రరావు ఒకేసారి ప్రశ్నించగా చూడామణి తిరిగి చెప్పడం ప్రారంభించాడు.

నుదుటన్ వ్రాసిన వ్రాలు కన్నుగలదే మారెంద్ను చింతించినన్ అన్నారు పెద్దలు అంటే మనం యెంతగా ప్రయత్నించినా నుదుటి వ్రాతను తప్పించుకోలేమని అర్థం ప్రతివ్యక్తికీ అతడు అనుభవించవలసిన మంచిచెడ్డలను ముందుగానే బ్రహ్మదేవుడు ఆ వ్యక్తి నుదుట వ్రాసి ఉంచుతాడని మన పురాణాలన్నీ చెబుతున్నాయి

బ్రహ్మదేవుడు మాత్రం తన యిష్టం వచ్చినట్లుగా రాయడానికి అవకాశంలేదు కదా! ఇదివరకు ఆవ్యక్తి చేసిన పాపపుణ్యాలను బట్టి యీ జన్మలో ఆవ్యక్తి పొందవలసిన చదువు, వృత్తి, ధనం మొదలైన వాటిని గురించి బ్రహ్మదేవుడు రాస్తాడు.

ప్రతిజీవి చేసిన పాపపుణ్యాలను యమలోకంలో ఉన్న చిత్రగుప్తుడు తన చిటా ఆవర్జాల్లో రాస్తుంటాడు యమలోకంలో ఆ చిటా ఆవర్జాల పని అయిపోయిన తరువాత వాటిని బ్రహ్మలోకానికి పంపివేస్తారు బ్రహ్మదేవుడు వాటిని చూసి తన సృష్టిని కొనసాగిస్తుంటాడు

ఇదివరకు జనాభా తక్కువగా ఉండేది కాబట్టి బ్రహ్మదేవుడు ఒక్కడే చిటా ఆవర్జాలను చూసి తను రాయవలసింది రాస్తుండేవాడు కాని, యిప్పుడు జనాభా పెరిగిపోయింది అందుచేత బ్రహ్మదేవుడికి రాత పని కూడా పెరిగిపోయింది కాబట్టి బ్రహ్మదేవుడు తనకు సహాయం చేయవలసినదిగా సరస్వతీదేవిని కోరాడు ఆమె అందుకు అంగీకరించింది అప్పటి నుంచీ సరస్వతీదేవి ఆవర్జాలో, సృష్టించబడవలసిన ఆసామీ కాతాను తీసి చదువుతుండేది బ్రహ్మదేవుడు దాని ప్రకారం మానవుల నుదుట వారి అదృష్టాన్ని రాస్తుండేవాడు

[illegible] సరస్వతీదేవి [illegible] ఒక ఆసామీ కాతాను చదువుతూంది దాని ప్రకారమే బ్రహ్మదేవుడు ఆవ్యక్తి నుదుట 'చదువు రాదు ప్రపంచజ్ఞానం ఉండదు' అని రాశాడు ఇంతట్లోకే సరస్వతీదేవి యేదో పని మీద అక్కడ నుంచి వెళ్ళిపోయింది

సరస్వతీదేవి తిరిగివచ్చి చదివితే తప్ప తరువాత యేమి రాయాలో బ్రహ్మదేవునికి తెలియదు అప్పుడు బ్రహ్మదేవుడు ఉరుకోలేక 'నువ్వు యేం పని చేద్దామనుకొంటున్నావు?' అని తాను సృష్టిస్తున్న వ్యక్తిని అడిగాడు

'బ్రహ్మదేవా! నేను సినిమా డైరెక్టరును కావాలని అనుకొంటున్నాను' అని ఆవ్యక్తి బ్రహ్మదేవునికి సమాధానం యిచ్చాడు

దానితో బ్రహ్మదేవుడికి పెద్దచిక్కు యేర్పడింది అప్పుడు బ్రహ్మదేవుడు అతనితో యిలాగ అన్నాడు

'అబ్బాయీ! నీకు చదువురాదు ప్రపంచజ్ఞానం ఉండదు' అని నీ నుదుటను రాశాను నీవేమో సినిమా డైరెక్టరును కావాలంటున్నావు దానికి చదువు, జ్ఞానం అవసరం ఇప్పుడు నీకు చదువు వచ్చే లాగున చేయడం నాతరం కాదు అందుచేత చదువుతో కాని జ్ఞానంతో కాని అవసరంలేని వరాన్ని యేదైనా కోరుకో, యిస్తాను'

దానికి ఆవ్యక్తి యెంతమాత్రం అంగీకరించలేదు.

'నీకు డబ్బు కావాలా? అందం కావాలా? అందమైన భార్య కావాలా? మంత్రి పదవి కావాలా? బిరుదులు కావాలా? అంటూ బ్రహ్మదేవుడు అతనికి యెన్నో ఆశలు చూపించాడు కాని బ్రహ్మదేవుని ప్రయత్నం యేమీ ఫలించలేదు


అప్పుడు యేం చేయాలో బ్రహ్మదేవుడికి తోచలేదు. ఆమె చూస్తే [illegible] సృష్టికర్త త్రిమూర్తుల్లో ఒకడు తనంతటి వాడు ఒక వ్యక్తిని స్వయంగా ఏకేం కావాలి అని అడిగి ఆవరాన్ని యివ్వకపోతే అపఖ్యాతి కదా! అని అనుకుంటూ బ్రహ్మదేవుడు ఆలోచిస్తున్నాడు

ఇంతట్లోకే సరస్వతీదేవి అక్కడకు తిరిగి వచ్చింది బ్రహ్మదేవుడు అప్పుడు సరస్వతీదేవిని యిలాగ మందలించాడు

'చూశావా దేవీ! నువ్వు యీ ఆసామీ కాతాను సగం చదివి వెళ్ళిపోయావు నేను ఊరుకోలేక నువ్వు యేం పని చేయదల్చుకొన్నావు? అని అడిగాను అందుకు యీవ్యక్తి తాను సినిమా డైరెకరును కావాలని పట్టుబడుతున్నాడు ఇతనికి చదువురాదు ప్రపంచజ్ఞానం ఉండదు అని యింతకుముందే నేను రాశాను నువ్వు యితని కాతాను పూర్తిగా చదివి వెళ్ళినట్లయితే యీ సమస్య, ఉండకపోవును ఇప్పుడు యేం చెయ్యమంటావు?'

'నాథా! దీనికింతగా ఆలోచించడం యెందుకు? మద్రాసులోని పాండీబజారు సంగతి మర్చిపోయారా? అక్కడ తిరిగే మనుష్యులకే కాదు, పశుపక్ష్యాదులకు కూడా సినిమా టెక్నిక్ అంతా తెలిసి ఉంటుంది అందుచేత వీణ్ణి కూడా అక్కడకు పంపివేయండి చదువు, ప్రపంచజ్ఞానం యేమీ లేకపోయినా సరే పాండీబజారులో నెల్లాళ్ళు తిరిగే సరికి వీడికి సినిమా టెక్నిక్ అంతా తెలిసిపోతుంది సినిమాను డైరెక్టు చేయగల సామర్థ్యం లభిస్తుంది' అని సరస్వతీదేవి బ్రహ్మదేవునకు సలహా యిచ్చింది

'ఇప్పటికే చాలా ఆలస్యం అయిందంటూ చిదంబరం లేవగానే మిగిలిన యిద్దరూ అతన్ని అనుసరించారు ●



ఇహలోకంలో సాధ్యంకాని ప్రేమకోసం పరలోకగతులైన అమర ప్రేమికులు

పెళ్ళయి, కాపరం చేసుకుంటున్న లింగప్ప గౌండర్ అనే అతను, పెళ్ళయి కాపరం చేసుకుంటున్న చిన్నామణి అనే అమ్మాయి ఒకర్నొకరు ప్రేమించుకుని ఇహలోకంలో వారి ప్రేమను ఎవరూ అంగీకరించనందువల్ల ప్రేమను వదలడం కన్నా చచ్చిపోడమే మేలని నిర్ధారణ చేసుకుని విషం తెచ్చుకుని, చెరిసగం పంచుకుతిని, చనిపోయారట ఈ అమర ప్రేమికుల శవాలు లింగప్ప గౌండర్ తోటలో దొరికాయట ఇది పాండియంపాళాయం అనే చోట జరిగింది.

తమ్ముడి ముక్కు కొరికిన అన్న

తన తోటలో గడ్డి కోసుకున్నందుకు తమ్ముడి మీద కోపపడి, అతని ముక్కును పుటుక్కున కొరికి



పారేసి అన్నగారు పరారై పోయాడట (18 న) ఇది అరకోర్ సమీపంలో పుదురెడ్డియూరులో జరిగింది

ఊరు చూసి ఉరి

తంజావూరునుంచి కృష్ణన్ అనే అతను మద్రాసు నగరం చూడడానికి వచ్చి, పూందమల్లిలో ఒక హోటలులో బసచేశాడట ఒక రోజు వెళ్లి వూరు చూసి, రూముకువచ్చి, వురిపోసుకుని చనిపోయాడట (18న) చనిపోడానికి గల అసలు కారణం యింకా తెలెదు

* * *

ఢిల్లీలో భగతార్ సింగ్ అనే అతను ఆషారాణి అనే తన భార్యను కాల్చిచంపి, అదే తుపాకీతో తనూ ఆత్మహత్య చేసుకున్నాడట ఇదీ కుటుంబానికి సంబంధించిన గొడవట!

* * *

తమిళనాడులో ఆలంపూడి అనేచోట భూమి తగాదాల్లో వచ్చిన ఆగ్రహంతో తన చేతిలోవున్న గునపంతో సామికణ్ణు అనే అతనిని కొటి చంపినందుకు చిన్నప్పన్ అనే అతనిని అరెస్టు చేశారు

* * *


కడపవద్ద లావనూరులో వచ్చిన తగాదాలు కాల్పుల వరకూ (మే 18 న) వెళ్ళాయట. పెళ్ళి శుభ లేఖలను పంచుతున్న అయ్యన్న అనే అతన్ని వో ఎనమండుగురు కాల్చి చంపేశారట

బీచ్‌ని ట్రాక్టర్లతో దున్నిన కస్టమ్స్ శాఖ

సూరత్ దగ్గర సముద్రపు ఒడ్డున కస్టమ్స్ శాఖవారు ట్రాకర్లతో (మే 17 న) దున్నడం ప్రారంభించారట మొదట వారిచర్య ఆశ్చర్యాన్ని కలుగజేసినా, ఆనక ఒడ్డునున్న యిసకలోంచి బయల్పడిన రిస్టు వాచీలూ, ట్రాన్సిస్టర్లూ మరింత ఆశ్చర్యాన్ని కలగజేశాయట ఇసకలోంచి ఒక జపాను తయారీ మోటారు సైకిలు కూడా దొరికిందట



మునిసిపల్ పన్ను - రైల్వే స్టేషన్ వేలం



మునిసిపల్ కార్పొరేషను పన్ను కట్టలేదని ఆ శాఖవారు పాట్నా రైల్వేస్టేషను మీద దాడిచేసి స్టేషనులో గల సామానులను వేలం వేశారట.

* * *

అరూర్‌కి సమీపంలో వున్న వుత్తంకర్రై అనే వూళ్లో చీరకు నిప్పంటుకుని, సావిత్రి అనే అమ్మాయి దారుణంగా చనిపోయిందట రాత్రి చిన్నదీపం వెలిగించి పెడితే, మధ్య రాత్రిలో ఆ దీపం యీమె మీదపడి చీరకు నిప్పంటుకుని, తగులబడి పోయిందట (18 న)

* * *

మే 18 న (శ్రీనగర్) దృగ్ముల్లా ప్రాంతంలో వో ప్రయాణికుల బస్సు ప్రేలిపోయి 21 మందికి తీవ్రంగా గాయాలు తగిలాయట. ఆ బస్సులో ఎవరో ఒక ప్రయాణికుడు తుపాకి మందు తీసుకు వెడుతున్నాడనీ, ప్రమాదవశాత్తు అది ప్రేలి యీ విపత్తు సంభవించిందనీ వార్త!

—ఫాలాక్షుడు ●



యౌగంధరాయణుని మంత్రాంగం

క్షేమేంద్రుని బృహత్కథామంజరి కథలు

అనువాదం: తిరుమలరామచంద్ర

[illegible] ప్రజలను విస్మరించాడు ప్రియతమ అయిన వాసవదత్త కేళీ విలాసాలలోనే తత్పరుడై ప్రజల కార్యాల ఎడల పెడముఖం పెట్టేవాడు

మహామంత్రి యౌగంధరాయణుడు ఉదయనుని తీరు పరికించాడు ఒక రాత్రి సేనాపతి అయిన రుమణ్వంతుణ్ణి తన భవనానికి పిలిపించుకొని ప్రభువు ఎలా చెబితే వింటాడు? ఎలా అతనికి మేలు కలుగుతుంది అని ఆలోచన జరిపాడు రాజుల సంపదలకు మొదళ్లు మంత్రులే కదూ మరి! యౌగంధరాయణుడు సేనాపతితో ఇలా అన్నాడు —

"మన నరపతిని మన్మథుడు వలలో వేసుకొన్నాడు రాజ్యలక్ష్మి, తను కూలిపోతానేమోననే భయంతో దుఃఖపడుతూ వుండడం రాజు చూడడం లేదు విలాసంతో సోమరులుగా కనిపిస్తూ, మదంతో ఎవరినీ లెక్క చెయ్యక నెమ్మదిగా సంచరించే రాజులు సోమరిపోతులై, మదంతో అటూ ఇటూ అలసతతో తిరిగే ఏనుగులలాగ కాము పశువులవుతారు కీర్తులు చెడు పనులతో కూలిపోతాయి దుర్వ్యసనాలవల్ల బుద్ధి ధ్వంసమవుతుంది దుష్ట నీతితో రాజుల సంపదలు వెంటనే పాడయిపోతాయి దీని కొక కథను తార్కాణంగా చెబుతాను విను.

"పూర్వం మహాసేనుడనే ఒక రాజు ఉండేవాడు అతడు దురదృష్టవశాత్తు పరాజితుడై శత్రువులకు చిక్కిపోయాడు తను శత్రువులకు వశుడైపోయాను గదా అనే శోకం నిప్పువలె వుండగా, అతనికి గుల్మ వ్యాధి పుట్టింది ఆ వ్యాధివల్ల అతని కడుపులో మలం పేరుకొన్నది అతని శరీరపు రంగు మారిపోయింది

"మహాసేనుని ఆస్థాన వైద్యుడు పరహితుడనేవాడు అతడు రాజుకు ఎన్నెన్నో చికిత్సలు చేశాడు ఎప్పుడూ కుంఠితం కాని ఆయన ప్రక్రియలన్నీ వ్యర్థమయి పోయాయి ఏమీ తోచక ఏమి చేద్దామా అనే సందేహంతో అతని మనస్సు చికాకు పడిపోయింది ఏవిధంగానైనా కడుపులోని గుల్మం పగిలితే, రాజు బ్రదుకుతాడు దానికి ఉపాయం ఒక్కటే ఏదో భయంకరమైన హృదయాఘాతం తగులాలి అప్పుడుగాని లోపలి వ్రణం పగులదు అందుకు ఒక ఉపాయం ఆలోచించాడు రాజు సన్నిధికివచ్చి, 'మహారాజా, మీ ప్రియతమ కాలధర్మం చెందింది' అని విన్నవించాడు

"ఆ మాట వినగానే భూపాలుడు నిలువునా భూమిపై కూలిపోయాడు పతన వేగానికి రాజు కడుపులోని గుల్మవ్రణం పగిలింది రాజు ఆరోగ్యవంతుడయాడు

"ఈవిధంగా ఎన్నో ఉపాయాలున్నాయి ఉదయన మహారాజుకు కలిగిన ఈ దుర్వ్యసన వ్యాధిని యుక్తితో పోగొట్టాలి మదమెక్కిన మహారాజును రక్షించేవారు మంత్రులే మగధాధిపతి అయిన ప్రద్యోతుని కుమార్తె పద్మావతిని మనం ప్రయత్నించి ఉదయన మహారాజుకు ఇప్పించామా, మన పనుల కెంతో సాహాయ్యం చేకూరుతుంది"

రుమణ్వంతుడు మహామంత్రి మాటలు [illegible]. ఈవిధంగాఅన్నాడు — "పద్మావతిని [illegible] ఉన్నవాడు చక్రవర్తి అవుతాడని నేనూ విన్నాను [illegible] మహారా

అందువల్ల మగధాధీశుడు తన ప్రియకుమారుని అడిగినప్పటికీ మన మహారాజుకు ఇవ్వడంలేదు ''

''అయితే మనం ఒక యుక్తి చేద్దాం. హఠాత్తుగా అంత పురానికి నిప్పంటుకొంది మంటలలో వాసవదత్త కాలిపోయింది — అనే కృత్రిమమైన వదంతి వ్యాపింపజేద్దాము ఈ ప్రయోజనమువలన అప్పుడు మగధరాజు తన కుమార్తెను తప్పక వత్స రాజుకు ఇచ్చి వివాహం చేస్తాడు '' అని యౌగంధ రాయణుడు సూచించాడు

అంతటి సాహసం చేయడం ఉచితమా, కాదా అని సేనాపతి రుమణ్వంతునికి శంక కలిగింది ఇలా అన్నాడు : 'మంత్రివర్యా, వాసవదత్తాదేవి నిప్పు మంటలలో కాలిపోయిందనే దుర్వార్తను విని మన ప్రభువు సహించగలడా? మహారాజు ఆమె వియోగం పొందుతాడనేదే మన శాంతిని పోగొట్టేటటువంటిది పరస్పరం బద్ధానురాగులైన యువతీ యువకులకు వియోగం కలిగితే, వారి జీవితం సంశయాస్పదమే పూర్వం జరిగిన ఒక సంగతి చెబుతాను

''పూర్వం మధురానగరంలో విశాఖిలుడనే వర్తకుడు ఉండేవాడు అతడు తనకు సరివున్నైన బహిల్లకుడనే వానిని రత్న వ్యాపారంకోసం విదేశాలకు పంపాడు బహిల్లకుడు వ్యాపారంలో నిపుణుడు. కాని అతని భార్య యువతి ఆమెను వదలిపోవడం అతనికి ఇష్టంలేదు యజమాని ఆదేశం అందువల్ల విరహబాధను అణచుకొని, ఆమెవద్ద అనుమతి తీసుకొని వ్యాపారానికి బయలు దేరాడు అతని భార్య విరహాన్ని తట్టు కోలేకపోయింది అతని రాకను నిరీక్షిస్తూ వీధివాకిలి తలుపు పట్టుకొనే నిలబడి అతని దారి చూస్తూ, చూస్తూ అక్కడే కూలబడి పోయింది ప్రాణాలు ఎప్పుడు లేచిపోయాయో ఎవరికీ తెలియదు వ్యాపారం ముగించుకొని బహిల్లకుడు ఇంటికి తిరిగి వచ్చాడు గత జీవితుర్మైపడి ఉన్న ప్రియురాలిని చూచాడు శోకం పట్టలేకపోయాడు వెంటనే మరణించాడు

''విరహానలం దుస్సహం మీరు చెప్పే యుక్తి నిజమే రాజుకు మేలు కలిగించేదే కాని, నాకు నచ్చడం లేదు మానవుడు ఒకటి చేస్తే, విధి అన్యథా చేస్తుంది మదనాగ్ని భయంకరమైంది

పూర్వం అవంతిని దేవసేనుడనే రాజు పాలించే వాడు ఒకనాడు ఆ పూరి శ్రేష్ఠి ఒకరువచ్చి, 'దేవా, నా కొక కుమార్తె ఉంది ఆమె రూపవంతురాలు యౌవనవతి మన్మథుణ్ణి జీవింపజేసే సుధా స్రవంతిలాగ కాంతిమతి పేరు ఉన్మాదిని తన రూపంతో ఇతరుల ఉన్మత్తులను చేస్తూంది గనుక సార్థకమైన పేరు గలది మీరు తప్ప మరొకరు ఏలలేరని మరెవ్వరికీ దానిని ఇవ్వలేదు'' అని విన్నవించాడు

''ఆ మాటలు విని రాజు ఆ కన్యను చూచి రమ్మని బ్రాహ్మణులను వైశ్యుని యింటికి పంపాడు విప్రులు వెళ్ళి ఉన్మాదినిని చూచారు ఆమె మద పిచ్చితో ఉందని గ్రహించారు ఇలాటిదాని సాంగత్యంవల్ల రాజు దీని అమరాగానికి, ఉక్కిరి బిక్కిరి అయి మరణించడం తప్పదు అని అనుకున్నారు తిరిగివచ్చి రాజుతో ఆ కన్య దుర్లక్షణ, దుర్లక్షణ అని మనవి చేశారు ఆ మాటలవల్ల రాజుకు ఆ కన్యపై వైముఖ్యం ఏర్పడింది తర్వాత ఆమెను సేనాపతి వివాహం చేసుకున్నాడు

''కొంతకాలం గడిచింది రాజా దేవసేనుడు ఒకమారు విహారంకోసం పైకి వెళ్ళుతున్నాడు. సేనాపతి భవనం మేడమీద విహరిస్తున్న ఉన్మాదినిని చూచాడు కాంతి వెల్లువలాగావుంది ఆ కలువ కంటి ఆమెను చూడగానే రాజు కళ్ళు అమృతం తాకినటు చల్లబడ్డాయి మనస్సనే కలువపైన వెన్నెల కప్పినట్లు యింది అలాటి దానిని చూచి రాజుకు మనసు, ఒళ్ళు వేడెక్కాయి మన్మథుని గతి విపరీతమనడం నిజమే కదా!

''ఆమె విరహంతో క్షమాపతి పడవడయిన మన్మథావస్థను— మరణాన్ని—సమీపించడం సేనాపతి చూచాడు సేనాపతికి ఆయన కృశించిపోయే కారణం తెలిసింది రహస్యంగా అతడు మహారాజుతో ఇలా మనవి చేశాడు — 'దేవా, నా ధనము, దారలు, ప్రాణాలు సర్వమూ మీవే. మీ వశంలో వున్నట్టివి ఉన్మాదినిని స్వీకరించండి' అని

''రాజు ఆ మాటలు విన్నాడు కాని, పరస్త్రీ అని ఉన్మాదినిని స్వీకరించలేదు రాజులు ధర్మసేతు వులు లోకస్థితికి వారే కదా ప్రమాణభూతులు 'ఉన్మాదినిని దేవాలయంలో నర్తకిగా వదలిపెడతాను అప్పుడు పరదారా స్వీకరణ దోషం ఉండదు గ్రహించండి' అని సేనాపతి మరొక మారు విజ్ఞప్తి చేశాడు

''రాజు కోపోద్రిక్తులు దయ్యాడు తప్పులేని భార్యను వదలిపెట్టడం న్యాయం కాదు'' అని కన్నెర్రచేశాడు అతన్ని చీవాట్లు పెట్టి పంపివేశాడు ఆరాజు మనస్సు చలించలేదు సేనాపతి వెళ్ళిపోయిన తర్వాత రాజు మూర్ఛపడి, ప్రాణాలు వదిలాడు అందువల్లనే అన్నాను మన్మథుడు ప్రాణాలను మథించే వాడని కృత్రిమ ప్రయోగం వల్లకలిగే అనాహుతానికి మరొక ఉదాహరణ చెబుతాను

''పూర్వం ఒక సన్యాసి ఉండేవాడు అతడు మౌన వ్రతం పాటించేవాడు ఒకనాడు భిక్షకోసం ఒక వైశ్యుని ఇంటికి వెళ్ళడం తటస్థించింది ఆ వర్తకుని కుమార్తె భిక్ష వేయడానికి చేయిచాచింది ఆచేతిని చూచి, కొంచెం కన్నులువిప్పి తలపైకెత్తి చూశాడు సన్యాసి ఆవైశ్యకన్య మనస్సనే జింకను పట్టడానికి మన్మథుడు ఒడ్డిన వలలాగ ఉంది ''

''ఆమెను చూడగానే సన్యాసి మన్మథావిష్టుడై, ఆకన్యపైనే మనస్సుతో, మౌన వ్రతంకూడా మరచిపోయాడు ''హా! కష్టం! కష్టం!''అని కేక వేశాడు ఆ కేకలకు వర్తకుడు ఇంట్లోనుంచి కుతూహలం కలిగింది ''భగవాన్, ఎందుకు ఆకస్మికంగా మౌనం మానివేశారు?' అని ప్రశ్నించాడు. సన్యాసి దుర్బుద్ధితో ఎత్తువేశాడు ' ఆమెను ఇల్లు వెడలేట్లు చేస్తే తను సొంతం చేసుకోవచ్చునని

''వణిక్ శ్రేష్ఠుడా ఏమనిచెప్పను? నీ కుమార్తె దుర్భాగ్యురాలు దుర్లక్షణాలు కలది ఇది నీఇంట్లో ఉంటే, నీ ప్రాణాలను, ధనాలను హరిస్తుంది. ఈమెను వగలిపెట్టు ఒక పెట్టెలో పెట్టి బాగా మూతవేసి, దానిమీద ఒకదీపంపెట్టి రాత్రిపూట గంగలో వదులు నీకు ఉన్న పీడలు తొలగుతాయి!' అని చెప్పి పరివ్రాజకుడు తన ఆశ్రమానికి వెళ్ళాడు.

''వర్తకుడు సన్యాసి మాటలకు మోసపోయి, భయంతో అతడు చెప్పినట్లే తన కుమార్తెను ఒక మందసంలో పెట్టి మూతమూసి, దానిమీద దీపం పెట్టి గంగలో వదిలాడు.

''అది గంగలో కొట్టుకొని పోతూవుంది దానిని గట్టున ఉన్న ఒక రాజకుమారుడు చూచాడు దానిని తన సేవకులతో తెప్పించి మూతతెరచి చూచాడు. లోపలసుందరి ఆమెను దానినుంచి వెలుపలికి తీసి, చికిత్సలు చేసి స్వస్థతపడేటు గా చేయించాడు పిదప ఆమెను వివాహం చేసుకున్నాడు

''రాజకుమారునికి ఒక తమాషా చేద్దామనిబుద్ధి పుట్టింది ఎప్పుడూ అల్లరిచేసే, కోపంతో తిరిగిరాడే చిందులుతొక్కే ఒకకోతిని ఆపెట్టెలో పెట్టి మూతవేసి, ఎప్పటిలాగే గంగలో వదిలాడు.

''అక్కడ, ఆశ్రమంలో సన్యాసి తన శిష్యులను సందరినీ పిలిచాడు 'దీపం వెలుగుతున్న మందసం ఒకటి గంగానదిలో తేలాడుతూ, వస్తుంది. దానిని వెదికి తీసుకొనిరండి!' అని శిష్యులకు ఆనతియిచ్చాడు. గురువిధేయులయిన ఆ శిష్యులు అలాగే తిరమంతా వెదికి మందసం తెచ్చారు ''

''కామమోహితుడైన సన్యాసికి మహాసంతోషం కలిగింది ఆ మధువును మరొక వ్యక్తికంట కంట పడకుండా తాగుదామని ఉత్కంఠ పడ్డాడు 'నేను కేకలు వేసినా సరే, ఎవ్వరూ నా గదిలోకి రాకండి. వెంటనే ఇక్కడనుంచి వెళ్ళిపోయి, వెలుపల జాగ్రత్తగా ఉండండి''అని ఆదేశించాడు


''తన కుటీరం గదిలో ప్రవేశించాడు తలుపు మూసి గడియవేశాడు మదనాతురుడు గనుకపెట్టె ను మహాసక్తితో తెరిచాడు తలుపు తెరిచి తెరవగానే మహాకోపంతో వున్న కోతి రివ్వుమని అతనిపై బడింది అతడు కెవ్వుమని కేకవేశాడు ఆ కోతి అతిని ముక్కు, చెవులు కొరికి వేసింది

''కుటీరం గదిలోంచి సన్యాసి హాహాకారాలు, కోతి కిచకిచలు, చీత్కారాలు వినిపించాయి గురువు గారి ఆజ్ఞను వుల్లంఘిస్తే ఏమి మూడుతుందోనని భయంతో శిష్యులెవరూ లోపల ప్రవేశించడానికి సాహసించలేదు సన్యాసే తలుపు తెరచుకొని ఎలాగో బయటపడ్డాడు కోతి ఎగిరి పోయింది

''ఉదయం కాగానే జనానికి సన్యాసి సంగతి తెలిసింది జనం విరగబడినవ్వారు దైవగతి చిత్రమైనది దానిని దాటడం మానవునికి సాధ్యంకాదు. మనం కృత్రిమోపాయాలవల్ల ఆ సన్యాసిలాగ నగుబాట్లు పొందకుండా చూసుకోవాలి ''

యౌగంధరాయణుడు ఇలా అన్నాడు — ''సేనా

(64వ పేజీ చూడండి)



ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

డి. కె. ఆర్, శ్రీకాకుళం

నాకు అన్ని అర్హతలు ఉన్నాయికదా అన్న ధైర్యంతో పై అధికారిని వెళ్లి అడిగాను ఫలితంగా ఊస్టింగు! ఈ అన్యాయాన్ని ఏమనాలి?

దిన్నే పోయిన కంటికి మందువేస్తే ఉన్న కన్నూ పోవడం అంటారు వెళ్లి అడగడం కంటె 'ప్రొపర్ చానెల్'గుండా ధరకాస్తు పడేస్తేపోయేది

బి. హెచ్. ఆర్. ఆర్, రాజమండ్రి

కట్నం ఇస్తే పిల్ల నచ్చిందని ఒప్పుకున్నాడు...దీన్నేమనాలి?

'నాక్కూ సిగ్గులేదు రేపు వచ్చే అమావాస్యకూ సిగ్గులేద'నే కుర్రధోరణి అనాలి

పి. డి. ఎస్., అమలాపురం

ఎన్ని సలహాలిచ్చినా పట్టించుకోదు నాశనం అయిపోతూంటే చూస్తూ ఊరుకోలేకుండా ఉన్నాను

సలహాల నెవరూ ఆత్రంగా ఆహ్వానించరు అందులోనూ— అవి అవసరం అయినవారు— అసహ్యించుకుంటారు కూడా అందుకనే అడగనిదే సలహా యివ్వకూడ దంటారు

వై. ఎస్. ఆర్. అనంతపురం

మనిషి చచ్చేదాకా వెన్నం టేది?

నీడ!

ఎస్. బి. ఎ. హల్వారా (పంజాబ్)

ఆమెకు ఎప్పుడు డబ్బు అవసరమో అప్పుడు ప్రేమతో ఉత్తరాలు రాస్తుంది. ఆమె నా డబ్బుకి విలువ ఇస్తూందా? నాకు విలువనిస్తూందా?

ప్రేమించిన స్త్రీకి పెళ్లి కాకుండా డబ్బెందుకు పంపడం? ఏదైనా బహుమతి తప్పించి మీ దగ్గర నుంచి ఇతరమేదీ అందుకొనే అర్హత ఆ ప్రేమికురాలికి లేదు మీ రనవసరంగా ప్రలోభపడకండి.

జి కె. మెడ్చల్

శాశ్వతంలో అశాశ్వతమైనది ఏది?

శాశ్వతంగా తోస్తూ అశాశ్వతమైనది— ఈ జీవితం

వై. వి. ఆర్. నేలకొండపల్లి

భార్యలేనిది జీవితం లేదన్నారుకదా? మరి బ్రహ్మచారిగా ఉండడానికి కారణం?

ఎనిమిదో తరగతిలోనే ఉన్న నీకింతటి "వేదన" అప్పుడే ఎందుకు చిటితమ్ముడూ?

కె. ఆర్. ఆర్. పరకాల

మీ జీవితంలో మహత్తర ఘట్టమొకటి చెప్పండి.

దినమొక మహత్తర ఘటంగా గడుస్తూంది.

ఎస్. ఎస్ కె. పి. ఆర్. చిడ్యేరి

అక్కగారూ, వివాహం అంటే స్వేచ్ఛగా జీవిస్తూన్న ఒక స్త్రీని బానిసగా తీసుకోవడమే కదా?

ఆ బానిసకు నువ్వూ బానిసవయిపోవడం మరిచిపోతున్నావు తమ్ముడూ

టి ఎస్ వి. ఆర్. వైజాగ్

ఎంతమంచిగా ప్రవర్తించినా కొందరు లోకం దృష్టిలో చెడ్డవాళ్లనే భావం ఉంటుంది ఇక వారు తమ మంచితనాన్ని ఎలా లోకంలో రుజువుచేయిడం?

అంత కష్టపడి రుజువు చేయడం అవసరమా అని

బి ఎమ్. పి, విదపనగల్లు

అభిమానం ఉన్నచోట ప్రేమకు స్థానం ఇవ్వాలా? లేక మనిషికి స్థానం యివ్వాలా?

ఏం రెండిటికీ స్థానం యివ్వడం పడదా?!

పి. వి. మచిలీపట్నం

మీ భర్తగారి ఇంటిపేరు భాగవతుల కదా? మీరు 'కె' అని పెట్టుకుంటారేం?

మా పుట్టినింటి పేరు కూడా కనుక

వి. పి కారుమూరు

నాకు పదహారో సంవత్సరం. నాన్నగారు పెళ్లిచేస్తానంటారు. అమ్మగారు ఇప్పుడే ఎందుకు అంటారు నాకు చదువుకోవాలని ఉంది.

మీ అందరి కోరికా తీరుతుంది—ఈరోజుల్లో నాన్నగారు సంబంధాలు చూసి నిర్ణయాలు చేసేసరికి మీ చదువూ పూర్తి అవుతుంది మీ అమ్మగారు పెళ్లికి తొందర పక్షం ప్రారంభం అవుతుంది నిశ్చింతగా ఉండండి!

ఎస్. కె జగిత్యాల

కొందరు నవ్వేవారిని నవ్వించి ఆనందిస్తారు కొందరు ఏడిచేవాళ్లని ఏడిపించి ఆనందిస్తారు. వాళ్లకేంలాభం అక్కయ్యా?

నవ్వేవారిని నవ్వించే సరదా— ఐట తలవాడికి తలంటు సరదా లాగ!

ఎన్. పి. జగిత్యాల

వరకట్నం గురించిన చట్టము అమలులోకి పెడితే స్త్రీ వివాహసమస్య పూర్తిగా తీరిపోతుందా?

ఎందుకు తీరిపోతుంది? చట్టాలు ధిక్కరించడానికి గాని అనుసరించడానికా ఏం?!

పిల్లలలో క్రమశిక్షణ లోపిస్తే దానికి బాధ్యులు ఎవరు?

ఇంటి దగ్గిర తల్లి—తండ్రి బయట స్కూలు వాతావరణం ఇతరత్రా అతగాని స్నేహబృందం

ఎమ్. ఎమ్ ఎన్ పరాన్‌కోట

ఒంటరిగా ఉంటే ఆలోచనలు ఎక్కువ అవుతాయి ఎందుకంటారు?

బహుశా ఎదురుగా ఎవరైనా ఉంటే వారిని గురించే ఆలోచిస్తూ కూర్చుంటారేమో మీరు!

ఎస్ ఎమ్. ఎన్ పిఠాపురం

అందమైన ఆడది కనిపించే నంతనే ప్రేమ ప్రేమ అంటూ వెంటబడే నేటి యువకుల ప్రేమపై నాకు నమ్మకంలేదు మీ అభిప్రాయం?

దేని మీద? కుర్రవాళ్ల ప్రేమ మీదా?, మీ నమ్మకం లేకపోడం మీదా?!

టి ఎమ్. ఆర్. హైదరాబాదు

ముల్లులేని గులాబి లేదంటారు. ముల్లును తీసివేసి గులాబిని ఉపయోగించవచ్చా?

నిరభ్యంతరంగా (గుల్‌కండ్, మొదలైనవి ఆలాగేగా చేస్తాం!

ఎస్ ఎ ఎన్ బలాఘాట్ (మధ్యప్రదేశ్)

మృత్యువు ఎవరికైనా ఎప్పుడేనా రావచ్చునుకదా? మరి ఎవరైనా హఠాత్తుగా పోయారనేసరికి మానవలోకం వాపోవడానికి కారణం?

హఠాత్తుగా పోయాడని

ఎస్ బి ఎస్. కె అనంతపురం

ఒకరే కవీ రచయిత అయినప్పుడు అతనిలోని భావాలెలా ఉంటాయి?

'కవి' ఆకలి కవిత్వమో కడుపు నింపని ప్రేమ కవిత్వమో అల్లాలని తాపత్రయపడుతూంటే, 'రచయిత' డబ్బెలా చెయ్యడమా అని ఘర్షణ పడుతూ ఉంటాడేమో.

ప్రాణం తీసిన నాణెం



వి.యస్. సుక్తాంకర్

బుద్ధి తక్కువవాడ' అనిపించాడు లాల్జీ. వున్నట్టుండి అతనికో ముప్పయ్యేళ్ళుంటాయి. బుద్ధి తక్కువవాడ అనిపించుకున్న అబ్దుల్ కి ఓ అయిదేళ్ళు తక్కువవుంటాయంతే. ఆ పాకలో అరిచిన లాల్జీ, తలవంచుకుని కూర్చున్న అబ్దుల్ యిద్దరే వున్నారు

'అంటే నేను చూసిన ఆ బంగారంలాటి అమ్మాయికన్నా యీ బంగారం కాసే గొప్పని పట్టుకు కూర్చుంటావన్న మాట' అన్నాడు లాల్జీ కోపంతో వచ్చిన ఆయాసాన్ని ఆపుకుంటూ

అబ్దుల్ తన చేతిలోవున్న బంగారు నాణెం కేసి చూసుకున్నాడు. మామూలు కాసుకన్నా అది కొంచెం పెద్దది. ఆ నాణాన్ని తన గుండెకు హత్తుకుని ధైర్యం తెచ్చుకుని, 'అనవసరంగా కోపం తెచ్చుకోకు అప్పయ్యా. ఇది మామూలు కాసుకాదని ఆనేకసార్లు చెప్పాను ఇది—బాద్‌షాహి మొహరు. ఢిల్లీ ఆఖరి పాదుషా మాకు యిచ్చిన మొహరు వందేళ్ళ క్రితం ఆయన మా పూర్వీకులకు యిచ్చాడట. దీనిని మేము అన్నాళ్ళనుంచీ కాపాడుకుంటూ వస్తున్నాము. అన్నానికిలేక మావాళ్ళు మాడినా సరే దీనిని ఎన్నడూ అమ్మాలి అన్న వూహే వాళ్ళకు రాలేదు. ఈ వాడు నువ్వు చెపుతున్న సలహాలాటిది వందేళ్ళనుంచి ఎవ్వరూ చెప్పనేలేదు. మా అమ్మ చచ్చిపోతూ..

'ఈ మొహరు వాడిచ్చి, నాయనాదీనిని ఎన్నడూ అమ్మడంవంటి పనులు చెయ్యకు. పెళ్ళయి, నీ పెళ్ళాం కాపరానికి వచ్చాక ఆ పిల్ల మెడలో ఆభరణంగా వెయ్. ఇది మన కుటుంబానికి, వంశానికీ గౌరవ చిహ్నం అంది' అంటూ ఆగాడు

ఓ నిముషం నిశబ్దమయ్యింది.

లాల్జీకి యిదేదో సమస్య అనిపించింది.

'ఛీ వాడే బుద్ధితక్కువ. మీ అమ్మాయిని మా వాడికిచ్చి పెళ్లిచేస్తారా అని ఎవడైనా ఆడపిల్ల తండ్రిని అడగడం నువ్వెరుగుదువా! ఇంతా చేస్తే ఆ కుర్రాడికి వున్న ఆస్తిఅంతా పోగుచేస్తే నలభై రూపాయలేగా! అసలీ విషయంలో బుర్ర పెట్టడం నాదేతప్పు. కానీ, నువ్వంటే వుండే ఆపేక్షవల్ల యింతదూరం నెత్తి బాదుకుని చెప్పవలసి వస్తోంది. పోనీ ఒక్క పని చెయ్. ఈ బంగారునాణెం ఒకటి నీకు ఆస్తిగా వుందనీ, అది పిల్లకూతురుకు నగగా పెడ్తామనీ పిల్లతండ్రికి తెలియజెయ్. ఏమంటావు?' అన్నాడు

అబ్దుల్ తల ఆడించాడు. పూర్తిగా సమ్మతిలేక పోయినాసరే లాల్జీ నిట్టూర్చి పాకలోంచి బయటికివచ్చి— తన యింటికేసి వెళ్ళిపోయాడు.

* * *

అబ్దుల్ అనాథ పదేళ్లప్పుడే తల్లిని కూడా పోగొట్టుకుని, దిరాజ్‌పూర్ జిల్లాలోవున్న నాషిపూర్‌కివచ్చి గడ్డి కోస్తూ (దానిమీద వచ్చే ఆదాయంతో) జీవిస్తున్నాడు ఆతోట యజమాని దగ్గరే లాల్జీ కూడా పనిలో వుండడంవల్ల యిద్దరికి స్నేహం కుదిరింది.

మరునాడు—ఆరోజు నవంబరు తొమ్మిది 1926 వ సంవత్సరం—అబ్దుల్, లాల్జీ, లాల్జీ భార్య కాంచన—ముగ్గురూ కలసి మధాపూర్‌కి బయలుదేరారు మిట్ట మధ్యాహ్నం ఆవూరుజేరి, లాల్జీ మావగారింట్లో బసచేశారు ఆ సాయంత్రం లాల్జీ, అబ్దుల్ యిద్దరూ వూరికోరెండు మైళ్ల దూరంలోవున్న నదిలో చేపలు పట్టడానికి వెళ్లారు

రాత్రి ఎనిమిదిగంటల ప్రాంతానికి ఆదారినపోతున్న కొందరు హో భయంకరమైన ఆర్తనాదం విన్నారు వెంటనే వారు ఆ అరుపువచ్చినవైపు పరిగెత్తేసరికి పొదల చాటున అంతర్థానమైన ఓమానవాకారాన్ని చూశారు ఆ నది ప్రాంతంలో రక్తపు మడుగులో చావు బ్రతుకుల మధ్య అబ్దుల్ పడివున్నాడు ఆరాత్రి తొమ్మిది గంటల ప్రాంతంలో అబ్దుల్ చనిపోయాడు అతన్ని సాయంపట్టి తీసుకొస్తున్న ఆమ్మగారా అతన్ని సజీవంగానే ఆవూరు తెగలిగారు అతనిని మిస్సెర్ అనే అతని యింట్లో పడుకోపెట్టారు పంచాయితీ ప్రెసిడెంటు అతనింటికి వచ్చాడు అబ్దుల్ మరణ వాఙ్మూలంలో తనని చంపినది లాల్జీయే అని చెప్పి దానికి కారణం చెప్పి, ఆమొహరు సామాన్యమయినది కాదు—ఢిల్లీ పాదుషా యిచ్చింది' అంటూ ప్రాణాలు వదిలాడు

అబ్దుల్ వాఙ్మూలం పంచాయితీ ప్రెసిడెంటు రికార్డు చేసుకున్నాడు.

పోలీసు కాన్స్టేబుల్సు ఆనది వొడ్డుకువెళ్లి లాల్జీవల, ఇతర సామానులూ పట్టుకున్నారు మరునాడు ఇన్‌స్పెక్టరు లాల్జీ యింటికివెళ్లి అతన్ని అరెస్టుచేశాడు లాల్జీని, అతనిభార్యను పక్కకి పిలిచి ఏదో చెప్పాడు వెంటనే లాల్జీభార్య లోపలకు వెళ్లి ముప్ఫయితొమ్మిది రూపాయలు, బంగారు మొహరూ తెచ్చి ఇన్‌స్పెక్టరు చేతిలో పెట్టింది.

లాల్జీకేసు దిరాజ్‌పూరు సెషన్సు కోర్టులో జరిగినది సెషన్సుజడ్జి లాల్జీకి మరణశిక్ష విధించారు లాల్జీ పాట్నా హైకోర్టుకు అప్పీలు చేసుకున్నాడు. హైకోర్టుజడ్జి మల్లిక్ కేసును పరిష్కరించి 'సెషన్సుజడ్జి చెప్పిన తీర్పు చాలా సమంజసంగా వుంది ఆప్రకారంగా అతనికి మరణదండనే మేమూ ఖాయ పరచాము' అన్నారు.

కేసు గెలిస్తే ఏంలాభం!

పాపం బంగారు మొహరు అబ్దుల్ ప్రాణానికి యమపాశం అయ్యింది తన ప్రాణం పోయే అంతవరకూ కూడా అతను ఆమొహరు పవిత్రతను కాపాడాడు

అయిదవ జార్జిగారి ముద్రవున్న ఆబంగారు మొహరు ప్రభుత్వం లోబరుచుకుంది. ●



పెద్దకథ

విడిన మబ్బుతెరలు

తాళ్లూరి భాగ్యలక్ష్మి

(గత సంచిక తరువాయి)

"అమ్మా! మీ అన్నయ్య వచ్చి మన ఆటపాడు చేస్తానని చెప్పాడే ఇందాక' అంది జానకి వంట పాత్రలన్నీ మామిడి చెట్టు కింద పరుస్తూ.

"ఏడిశాడు, వాడేమన్నా చేస్తే ఈరోజు నాన్నకు చెప్పేదీ ఖాయం! నాన్న తాట ఒలిచేదీ ఖాయం" ఖరాసీ గింజల తొక్క ఒలుస్తూ గర్వంగా సమాధానం చెప్పింది అన్నపూర్ణ

'ఒరేరంగా! రెండు మామిడి కాయలు కోసియ్యరా' చెట్లకు కుదుళ్ళు తవ్వి నీరుపడుతున్న రంగడిని అడిగింది అన్నపూర్ణ

"చిన్నమ్మాయి గోరు నాకు బోయినం పెడతానంటే రెండేంటి నాలుగిస్తా' ఠంపాగా దులిపి నడుముకి చుట్టుకుంటూ అన్నాడు రంగడు

'అంతేలేరా! మిగిలిందీ, నగిలిందీ అంతా నీకేలే! దేవుళ్ళకు కాక పోతే ఇంకెవరికి పెడతాంరా'

'చే రేమో ఇంత తింటారేమో! కదే జానీ'అమ్మ రోజు పనిమనిషిదగ్గర ఒప్పగించే పాఠం అంతా అన్నపూర్ణకు కంఠతా ఒచ్చు అందుకే తడుముకోకుండా అనేసింగి నాపసానిలాగ

'అవునవును' అంటూ తలూపింది జానకి రంగడు నవ్వుకుంటూ వెళ్ళిపోయాడు

అన్నాలాటలో వంటంతా పూర్తయి పోయింది బుల్లి బుల్లి బొమ్మల సామానంతా క్రిందపరచి వాటిల్లో భోజనాలు సిద్ధం చేశారిద్దరూ తమాషిగా అమ్మా నాన్నలాడుకునే మాటలన్నీ ఒకరికొకరు చెప్పుకుంటూ బొమ్మలకు చీరలు కడుతున్నారు

'మగ పెళ్ళివారెవరో ఇంతకీ' అన్నమాటలు విని ఇద్దరూ ఉలిక పడ్డారు

చెట్టు మీడుగా క్రిందకు వాలిన పెద్దకొమ్మ మీద కూర్చుని రెండు కాళ్ళూ క్రిందకుజారేసి దర్జాగా చూస్తున్నాడు రామం అతన్ని చూడగానే భయంతో ఒణికి పోయింది జానకి

అప్పటిదాకా అన్నగారువచ్చి ఆటపాడుచేస్తే తండ్రితో చెబుతానని బెదిరించిన అన్నపూర్ణ ఆ దాబుమాటలన్నీ వాడు విన్నాడేమో... ఏం చేస్తాడో అని భయం భయంగా అతనివంక చూడసాగింది

"ఏమే! నాన్నతో చెబుతావా? చెప్పు నాకేం భయమనుకున్నావా? నేనూ చెబుతాను! మీరు ఎండలో తోటలో కెళ్ళి ఆడతూన్నారని" గర్వంగా జానకి ముఖంలోకి చూస్తూ అన్నాడు రామం

"ఒరే అన్నాయ్! నేను చెప్పనుగా! రా! అన్నం పెడతాం మాఆట పాడు చేయకురా, కావాలంటే నువ్వూ ఆడు" దీనంగా అన్నవంక చూస్తూ అడిగింది అన్నపూర్ణ

"అయితే ఆగు వేణూని కూడా పిలుచుకువస్తా" రివ్వున తూనీగలాగా పరుగెత్తాడు రామం

"వెళ్ళినంత త్వరగానూ పరుగెత్తుకొచ్చాడు వేణూ చేయిపుచ్చుకుని రామం వేణూని చూచి సంతోషంగా లేచినుంచున్నారు స్నేహితురాళ్ళిద్దరూ 'రా వేణూబావా రా! నిన్ను పిలువలేదని కోపమొచ్చిందా? చెప్పు' అతని చేయిపట్టుకుని చెట్టు దగ్గరకు తీసుకువస్తూ అడిగింది అన్నపూర్ణ

"లేదు! నాకసలు మీరాడుతున్నట్లే తెలియదు లేకపోతే నేనే వచ్చే వాడిని" అంటూ చెట్టు మొదట్లో చతికిల పడ్డాడు వేణు

అన్నపూర్ణ వేణు కెదురు వెళ్ళి తీసుకొచ్చినట్లుగా జానకికూడా తనను తీసుకెడుతూందేమో అని ఆశగా నిల్చున్నాడు రామం ఎంతసేపటికీ ఎదురు రావటం లేదు సరికదా, కనీసం రమ్మన్నా పిలువలేదు జానకి అతని పేరు వింటేనే సింహస్వప్నం అతను ఎదురుగా ఉంటే ఆమె వేటగానివలలో చిక్కిన లేడి పిల్లలా బెదిరిపోతుంది "ఎందుకు జానీ? మావాడంటే అంతభయం రేపు పెళ్ళయితే కాపురమెట్లా చేస్తావుమరి!" అని రావమ్మ అంటే భయం భయంగా అత్త ముఖంలోకి చూచేది జానకి

"జానీ! నువ్వూ, అన్నయ్యా ఒకటి నేనూ బావా ఒకటి. ఏం? సరేనా" అంది అన్నపూర్ణ.

"బెదురుతూ రామం కళ్ళకేసి చూసింది జానకి. నిశితంగా తన్నే పరిశీలిస్తున్న అతన్ని చూచి ఉలిక్కిపడి తల త్రిప్పేసుకుంది అప్పటిదాకా బొమ్మల పెళ్ళి చేయాలన్న ఉత్సాహమంతా అడుగంటిపోయింది. 'అసలు ఆడాలని లేదు ఆడకపోతే రామం ఏం చేస్తాడో' అని భయంతో నిలుచుండి పోయింది

"ఏం జానీ చెప్పు త్వరగా!' అంటూన్న అన్నపూర్ణకేసి తిరిగి సరేనన్నట్లుగా తలూపింది జానకి. ఆదర్శ వంతమైన ఆలూమగలుగా అన్నపూర్ణా, వేణూలు అమరిపోయారు

అడుగడుగునా ఆటంకాలతో అసహనంతో కాపురం సాగించే దంపతులకు ఉదాహరణ, జానకీ రామంలు

* * *

పెళ్లి పందిరి పచ్చని ఆకులతో, మెర్క్యురీ బల్బుల కాంతితో ధగధగలాడిపోతోంది పట్టు చీరల గరగరలూ, సెంటూ, అత్తరుల ఘుమ, ఘుమలతో పందిరంతా మహా సందడిగా ఉంది ఎవరికి వారే ఏదో పెద్ద బరువు మోస్తున్నట్లుగా ఫీలవుతున్నారు జానకి తల్లీ, అన్నపూర్ణ తల్లీ, హడావిడిగా తిరుగుతున్నారు రావమ్మగారు ఓసారి పెళ్ళికూతురున్న గదిలోకి తొంగి చూచింది జానకీ, అన్నపూర్ణ లిద్దరూ, చాప మీద కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్నారు పచ్చగా ఉన్న అన్నపూర్ణ ముఖానికి ఆ బుగ్గన చుక్క మరింత అందంతెచ్చి పెట్టింది కాటుక కళ్ళు తమాషాగా అటూ, ఇటూ త్రిప్పుతూ ఉత్సాహంగా కబుర్లు చెబుతోంది. ఆమెచెప్పేదేమీ జానకికి వినిపించటంలేదు ఏదో ఆలోచిస్తూ అన్నపూర్ణ చెప్పే మాటలకు ఊఁ కొడుతోంది అపుడపుడు అటూ ఇటూ చూస్తుంది. ఉత్సాహంగా కబుర్లు చెప్పే అన్నపూర్ణ ఇవేమీ గమనించే స్థితిలో లేదు

"అబ్బ అమ్మా! నిద్రవస్తోంది" బద్ధకంగా ఒళ్ళు విరుస్తూ అంది జానకి

"అవునమ్మా, తెల్లవారు జామునే లేవాలి మళ్ళీ. పడుకోండి తర్వాత నిద్రే ఉండదు" నవ్వుతూ చెప్పి బయట కెళ్ళిపోయింది రావమ్మ

ఒకళ్ళ ముఖమొకరు చూచుకుని నవ్వుకున్నారు. కృత్రిమంగా తెచ్చి పెట్టుకున్నట్లుగా ఉంది జానకి నవ్వు అదేమీ గమనించేట్లు లేదు అన్నపూర్ణ. ఆమెమనస్సంతా వేణు చుట్టూ పరిభ్రమిస్తోంది భ్రమరంలా నెమ్మదిగా ఆచాపమీదే ఒరిగారిద్దరూ.

* *

"ప్రియమైన అమ్మా!

నిన్ను ఒదిలి వెళ్ళిపోతున్నాను నిన్నేమిటి ఎల్లారు ముద్దుగా పెంచిన అమ్మానాన్నలనూ, అపురూపంగా చూచుకునే అత్తయ్యనూ, ప్రాణ సమానంగా చూచుకునే నిన్నూకూడ వదలి వెళ్ళిపోతున్నాను ఆడపిల్లను—సాహసం చేస్తున్నాను. నిజమే! ఏం చేయనూ! నాకీ పెళ్ళి ఇష్టంలేదు అమ్మా నీకు కోపమొస్తుందేమో నిజంగానే నాకు మీఅన్నయ్యంటే ఇష్టంలేదు!! అతనిపేరు తలచుకుంటేనే నాకు భయమేస్తుంది అతన్ని చూస్తే నాకేభావం కలుగదు మొదటినుంచి మా ఇద్దరివీ వ్యతిరేక స్వభావాలే! మాకు పొత్తుకుదురదు. అమ్మకి ఎన్నో విధాల నచ్చ చెప్పాను వినలేదు. సిగ్గువిడిచి నాన్నకు చెప్పాను చిన్నపిల్లనని నామాట తోసేశారు ఆఖరుకి అమ్మా మీ అన్నయ్యకు కూడా చెప్పాను..తనంటే.. నాకిష్టం లేదని అయితే నాకు

చెప్పటమెందుకూ, మీ అమ్మా, నాన్నలకు చెప్పకో! అయినా నీకిష్టం లేకపోయినా నువ్వంటే నాకిష్టమే! మరి నేవస్తా'' అని వెళ్ళిపోయాడు మీ అన్నయ్య

ఇంక నాకేం తోచలేదు ఇదొక్కటేమార్గం చావాలనే ఉద్దేశం లేదు ధైర్యంగా బ్రతుకగలను నీతిగా బ్రతుకగలిగినన్నాళ్ళూ బ్రతుకుతాను ఆతర్వాత సరే సరి ప్రస్తుతం నానగలే నాకాధారం ఈ ఉత్తరం ముందర ఎవరికీ చూపించకు మీ జీవితం నాశనం చేసిన దాన్నవుతాను మీపెళ్ళి అయ్యాక చూపించు ఇపుడు నీకేమీ తెలియనట్లే నటించు! ఎవరెంత వీచంగా ఆలోచించినా అన్నయ్యమటుకు నాగురించి చెడ్డగా ఆలోచించడు, ఆలోచించలేడు నీ జానీ మనసు నీకు తెలియదూ నువ్వూ అన్నయ్యా సుఖసంతోషాలతో వెయ్యేళ్ళు వర్ధిల్లండి

అనూ నన్ను మర్చిపోకు తోబుట్టువులులేని మనం, తోబుట్టువులలానే మసిలాము ఒకర్నివిడిచి ఒకరం క్షణమయినా ఉండలేదు నేను దూరంగా ఉన్నా నామనసెపుడూ నీదగ్గరే ఉంటుంది మర్చి పోకు

అనూ! నీ ఉంగరం నేను తీసుకుని నా ఉంగరం నీకుపెట్టాను అవే మన జ్ఞాపక చిహ్నాలు ఉంటా! తప్పులుంటే మన్నించు అన్నయ్య బాధపడ్తాడేమో, తర్వాత చెప్పు అర్ధం చేసుకోగలడు అవకాశం ఉంటే నాకు సరిపడే జోడుని. నేనే వెతుక్కుంటాను లేకపోయినా ఫర్వాలేదు ఒంటిగానే బ్రతుకుతాను .

నీ జాని '

* * *

“పెళ్ళికూతురు లేదర్రా! పెళ్ళికూతురులేదు'' ఎక్కడ విన్నా ఇవే మాటలు పందిరంతా మారుమ్రోగుతోంది 'ఒకే మారు రెండుపెళ్ళిళ్ళు చేయాలనుకుంటే ఇదేమిటి? ఇంతకీ ఏపెళ్ళికూతురు?''

“అదే, రావమ్మ కాబోయే కోడలు జానకి'' అమ్మలక్కల మాటలతో పందిరంతా మారుమ్రోగుతోంది

జానకి తల్లి హృదయ విదారకంగా ఏడుస్తోంది అటిదరూ తలోకరకంగా మాట్లాడుతున్నారు కొందరు యువకులు సైకిళ్ల మీద నలుదైపులకు పరుగెత్తారు

“ఎవరితోనో లేచిపోయి ఉంటుంది అయినా ఈకాలపు పిల్లలు మరీ బరితెగించి పోయారు మాకాలంలో గడప దాటేవాళ్లంకాదు మావాళ్ళు అయిదేళ్ళకే పెళ్ళిళ్ళు చేసేవారు కుంటివాడయినా, గుడ్డివాడయినా నోరు మెదిపే వారం కాదు పెద్దవాళ్లెంత చెబితే అంత అంతేకానీ, ఇలాంటివి మేమెరగం తల్లి! అయినా ఆపిల్లాడికేం తక్కువ? ముక్కొంకరా? మూతొంకరా? నిక్షేపంలా ఉంటేనూ! పోనీ ఆఏడుపేదో మొదటే ఏడవకూడదూ, అందరూ మొదటినుంచీ అనుకున్న సంబంధమేగా! ఏమోనమ్మా, ఎవరన్నా చెప్పే రోజులా ఏమన్నానా? మాదుల్లాటి మాటలు విసురుతూ మధ్య మధ్య మోటుగా సరసాలాడుకుంటున్నారు అమ్మలక్కలు

“కూతురు పోయిన బాధకంటే ఈబాధ అధికమైంది జానకి తల్లికి. చెవులు రెండూ మూసుకుని, మారుమూల గదిలోకూర్చుని కుళ్ళికుళ్ళి ఏడుపసాగిందామె

జానకి తండ్రి కూతురిమీద కారాలు మిరియాలు నూర సాగారు నిజంగా అవుడు జానకే ఎదురుగా ఉండి ఉంటే కత్తికో కండగా నరికేవారు

అన్నపూర్ణ తనగదిలో కూర్చుని జానకివ్రాసిన ఉత్తరం గూర్చి చెప్పటమా? మానటమా? అని సందిగ్ధంలో పడిపోయింది ఆమెకేం తోచటంలేదు నిజం చెబితే అపురూపంగా నిర్మించుకున్న తన గాలి మేడలన్నీ ఒక్కసారిగా కూలిపోగలవు ఏం చేయాలో తోచక అలానే ఉండిపోయిందామె

తలుపు మూశారు వారి ముఖాలు చూచే సరికి అన్నపూర్ణ ప్రైప్రాణాలు పైనే పోయాయి ఆమె గజగజా వణికి పోసాగింది

'అన్నపూర్ణా' తండ్రికేకతో ఆగది దద్దరిల్లి పోయింది భయంతో తల్లి చాటుగా లేచి నుల్చుంది

“ఎందుకలా గొంతు చించుకుంటారు? అదేం చేసింది మధ్య— కాస్త నెమ్మదిగా మాట్లాడండి. అనవసరంగా ఉద్రేకం తెచ్చుకోకండి ఇప్పటికే నలుగురిలో నవ్వులపాలయ్యాము అదిచాలు ఈపెళ్ళి అన్నా చేస్తే కాస్త తలెత్తుకోవచ్చు అను ~~గా కర్తవ్యం బోధించింది, రావమ్మభర్తకు.



“ఎంతపని చేసింది జాని? కనీసం తనతో మాట మాత్రంగా అన్నా అన్నయ్య మనసు మార్చేది అన్నయ్యమటుకూ ఇష్టం లేని మనువు చేసుకుని ఏం సుఖపడ్తాడు? అంత ఆలోచనారహితుడై పోయాడేం మరీను– వివాహం అంటే బొమ్మలాటకాదు? వేయేళ్ళపంట ఆలోచిస్తూ కూర్చున్న ఆమె తలుపు దభాలున తోసిన చప్పుడుకి, ఉలిక్కిపడి గుమ్మంకేసి చూసింది

“తల్లి రావమ్మా, కాబోయే అత్తగారూ, జానకి తల్లి అయిన సుందరమ్మా లోపలకొచ్చారు వారి వెనుకే కాబోయే వియ్యంకులిద్దరూ లోపలకొచ్చి

మనస్సులోని బాధను సాధ్యమయినంతవరకు కప్పిపుచ్చుకుంటూ స్వరాన్ని మృదువుగా మార్చ యత్నిస్తూ “చెప్పు! తల్లీ! నీకు వేణూ అంటే ఇష్టమేనా? మీ ఇష్టాఇష్టాలు కనుక్కోకుండా ఈ పెళ్ళి నిర్ణయించినందులకు మాకు బాగా బుద్ధి చెప్పింది జానకి ఏదో, వెర్రి వెర్రి ఆలోచనలతో అస్తమానం కలిసి మెలిసి తిరిగే మిమ్మల్ని చూచి ఈడూ, జోడూ చక్కగా కుదిరిందని, పిల్లలు కళ్ళముందర తిరుగాడుతారని ఉద్దేశంతో ఈ ముహూర్తం నిర్ణయించాము చాలా తప్పుపని చేశాము. అభం శుభం తెలియని పిల్లలుగా మిమ్మల్నూహించు

కుని చాలా పొరపాటు చేశాము అంతేకాని అన్నీ తెలిసీ మీ బాగోగులు మీరే చూచుకునే శక్తి వచ్చిందని గ్రహించలేక పోయాము దయచేసి నువ్వన్నా నిజం చెప్పు ఇప్పటికే మా తలలు భూమిలోకి క్రుంగి పోతున్నాయి అందరి పరువు ప్రతిష్టలనూ బజార్లోపెట్టి తనదారి తను చూచుకుంది జానకి జానకి అంతపని చేస్తుందని కలలో కూడా అనుకోలేదు'' బాధగా జుట్టు పీక్కుంటూ కూతురి ముఖం చూస్తూ అడిగాడు అన్నపూర్ణ తండ్రి

అన్నపూర్ణ అందరి ముఖాల్లోకి పరీక్షగా చూసింది జానకి తల్లిదండ్రులు తప్పుచేసినట్లుగా తలలు వంచుకున్నారు వారు పడే బాధచూచి నిజం చెప్పేద్దామా? అనిపించింది కానీ వెంటనే జానకి ఉత్తరంలో మాటలే పదేపదే జ్ఞప్తికి వస్తున్నాయి ఏం చేయలేని నిస్సహాయతతో తల్లి ముఖం లోకి చూస్తూ అలానే ఉండిపోయింది అన్నపూర్ణ

''ఫర్వాలేదు చెప్పమ్మా! నీకిష్టం లేదూ! మా వేణూ అంటే'' ఆత్రంగా అడుగుతున్న అత్త ముఖం లోకి చూసింది అన్నపూర్ణ ఆమె మనస్సు బాధగా మూలిగింది

''నాకిష్టమే అత్తా! బావ అంటే!'' అంది తల వంచుకుని అందరి కళ్ళూ సంతోషంగా మెరిసి మరుక్షణంలోనే మామూలుగా అయిపోయాయి

''అయితే త్వరగా తెమలండి! ముహూర్తం మించిపోతోంది'' హడావిడిగా మొగవాళ్ళిద్దరూ బయట కెళ్ళి పోయారు

హాలాహలాన్ని కడుపులో దాచుకుని అమృతాన్ని పెదవులపై పూసుకుని పెళ్ళికూతుర్ని ముస్తాబు చేయటం లో మునిగి పోయారా తల్లులిద్దరూ

* * *

విసుగూ విరామమూ లేకుండా భోరున, మ్రోగుతున్న కాలింగ్ బెల్ మోతవిని ఉలిక్కిపడి లేచి, టేబులు మీద గడియారం కేసి చూసింది అన్నపూర్ణ

విడిన మబ్బు తెరలు

''నాలుగు దాటుతోంది అబ్బా! అనుకుని నెమ్మదిగా బద్ధకంగా ఒళ్ళువిరుచుకుంది అన్నపూర్ణ

''అనూ! అనూ! వో అనూ! అనుక్షణం చెవుల్లో గింగుర్లెత్తే ఆ సుపరిచిత కంఠధ్వని విని ఉలిక్కిపడి మంచంమీద నుంచి క్రిందకురికింది అన్నపూర్ణ

తలుపుతెరచి.. ఎదురుగా నులుచున్న వ్యక్తులిద్దర్నీ చూచి మరింత తెల్లబోయింది అన్నపూర్ణ ''నేను జానీని అనూ! మరచిపోయావా?' పకపకా నవ్వుతూ అన్నపూర్ణను తీసుకొని లోపల కొచ్చింది జానకి ఆమె వెనుకే లోపలకొచ్చాడు ఆ అపరిచితవ్యక్తి

''ఇతను రఘునాథ్ అనీ మేమిద్దరం ఒకే చోట పనిచేసేవారం ఆయన బి ఏ పాసయ్యారు ప్రస్తుతం మేమిద్దరం దంపతులం, మీ అతిధులం తెలిసిందా?'' గలగలా నవ్వుతూ అతన్ని పరిచయం చేసింది జానకి ఆమె ధోరణికి అతను సిగ్గుపడి పోయాడు

''అతెప్పుడూ అంతేలెండి! రండి! ఇలా కూర్చోండి'' గౌరవంగా కుర్చీ చూపింది అన్నపూర్ణ అతను మవునంగా కూర్చున్నాడు

''జానీ ఇపుడే వస్తా!'' అని వంటింట్లోకి వెళ్ళింది కాఫీ నీళ్ళు పడేసేందుకు

ఆమె వెనుకే వంటి ఇంటి గుమ్మందాకా వెళ్ళి టక్కుమని ఆగిపోయింది జానకి

''ఏం జానీ ఆగిపోయావేం? లోపలకురా'' అంది అన్నపూర్ణ జానకి ధోరణికి వింతగా చూస్తూ

''అబ్బె ఎందుకులే అనూ! ప్రస్తుతం మేము మనకులం కాదు!'' నదురూ బెదురూ లేక జవాబు చెప్పింది జానకి

ఉలిక్కిపడింది అన్నపూర్ణ ''ఏం అనూ! ఆశ్చర్యంగా ఉందా? ఈ జానకి మరీ ఇంత బరితెగించి పోయిందేమిటి?'' అని, ఇంకా నవ్వుతూనే అడిగింది జానకి ఆమెకు ఏం జవాబు చెప్పాలో అర్థం కాలేదు జానకి వంక గుడ్లప్పగించి చూస్తూండి పోయింది, అలాగే


''నిజం అనూ! ఆయన బ్రాహ్మలుకారు రాజులు ఒంటరిగానే బ్రతుకుదామను కున్నాను కానీ ఈ సంఘం నన్ను బ్రతకనిచ్చేట్లు లేదు అనుక్షణం ఎవరో ఒకరు వెంటపడేవారు ఆఫీసులో సరేసరి అందరూ నావంక చూస్తూ చూపిస్తూ గుసగుసలాడేవారు ఎటొచ్చీ ఎవరి విషయమూ పట్టించుకోకుండా, తనపని తాను చేసుకునే వారొక్కరే ఆయనే రఘు! ఆఫీసులో నేను పడేబాధ చూచి ఒకరోజు ఆయనే పలుకరించారు 'ఎవరేమన్నా బాధపడవద్దు' అని ''


''సహృదయతతో, పలకరించే ఆయన్ను చూచి నా మనస్సు పొంగిపోయింది ఎక్కడకు వెళ్లినా ఇద్దరం కలిసే వెళ్ళేవారం. ఇంకేం? మా గురించి కావలసినంత కాలక్షేపం ఆఫీసులో

''ఒకరోజు బాస్ మా ఇద్దర్నీ పిలిచి ఆ కథల గురించి ఇంతదాకా వచ్చాక ఇంకేం ఫర్వాలేదని అదంతా నిజమేననీ, మేమిద్దరం త్వరలో వివాహం చేసుకోబోతున్నామని చెప్పేశాం ఆరోజే రిజిష్టర్ మారేజి చేసుకున్నాం నేను మిసెస్ రఘునాథయ్యాను. ఇది జరిగి రెండేళ్ళయింది అప్పటినుంచీ నిన్ను చూడాలనీ ఇంటికి రావాలనీ ఎన్నోసార్లు అనుకున్నాను కానీ అక్కడికొచ్చాక నాకు జరిగే సన్మానం ఏమిటో బాగా తెలుసు అందుకే ఎంతగా నిన్ను చూడాలని మనసు పీకుతున్నా నిగ్రహించుకుని కాలం వెళ్ళబుచ్చాను నేనుపడే బాధచూచి. ఆయనకూడ ఎంతో బాధపడేవారు నేను తన మూలానే అందరికీ దూరం అయ్యానని నిన్ను చూడలేదనే బాధతప్ప నాకింకేకొరతా లేదు మూడుపూవులూ ఆరుకాయలుగా సాగుతున్నది మా సంసారం మీరీ వూరువచ్చారని తెలిసి నీ అడ్రస్‌కోసం పరితపించి పోయాను చివరకు ఆయనే ఎలానో మీఅడ్రస్ తెలుసుకున్నారు ఇద్దరం వచ్చేశాం ఎవరేమన్నా అనురాగంతో ఆదరించే నీ వున్నావని నాకెంతో ధైర్యం చేసిందానికి నేనెపుడూ పశ్చాత్తాపపడను పడేరోజు వస్తే నీకంట అపకే పడను'' జానీ, అన్న పిలుపుతో తను చెప్పేదంతా ఆపి హాల్లోకి వెళ్లింది జానకి


అన్నపూర్ణ తల తిరిగిపోతూంది ఏమిటిది? జానకి ఎంతపనిచేసింది కులం గోత్రం సరిపడని ఒక అన్యకులస్తుని పెళ్ళాడింది కొత్త మోజులో బాగానే ఉండవచ్చు కాని కానీ జీవితాంతం. అతను మాటనిలబెట్టుకుంటాడా? ఎందుకంత ఆలోచన లేకుండా చేసింది? ఎంతో తెలివికలదని అనుకునే జానకి అనుకోకుండా ఒక మాయాజాలంలో చిక్కుకుపోయింది భగవాన్! నా జానీని రక్షించు ! రెండుచేతులెత్తి మందిరంలోని విగ్రహాలకు . నమస్కరించింది అన్నపూర్ణ

కాఫీచేసి హాల్లోకి వచ్చింది రఘునాక్, జానికీ, చెరోకప్పు ఇచ్చి తనుకూడా ఒకకప్పు తెచ్చుకుని అక్కడే వో కుర్చీలో చతికిలబడి రఘునాకేసి పరీక్షగా చూడసాగింది





మీ చర్మాన్ని పుష్పదళం లాగ మెత్తగా, మృదువుగా యౌవనంగా వుంచుకోండి...



ఇందుకు మీ చర్మమందలి స్వాభావిక తేమను మీరు నిలబెట్టుకోవాలి. పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్‌లోగల ఒక ప్రత్యేకమైన పదార్థము 'హ్యూమెక్టెంట్' చర్మపు తేమను నిలబెట్టి మీ చర్మాన్ని దుమ్ము, వాతావరణమునుండి రక్షిస్తుంది. తేలికైన, మంచువంటి పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్ మిమ్మలిని సొగసుగా కనబడేటట్టు వుంచి మీ చర్మాన్ని ఎల్లప్పుడు అందంగా, మృదువుగా, యౌవనంగా వుంచుతుంది. పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్ మాత్రమే రాసుకొంటే మీ ముఖము సహజ మనోహరత్వముతో వుంటుంది. లేకపోతే అది రాసుకొన్న తరువాత పౌడర్ అద్దుకోవచ్చును. అప్పుడు పౌడర్ గంటల కొలది ఏక రీతిగా అంటుకొని వుంటుంది. పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్: ప్రపంచమంతటా అందకత్తెలు వాడే క్రీమ్!

పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్ పౌడర్ అద్దుకొనుటకు ఉత్తమమైనది

చీస్‌బ్రో-పాండ్స్ ఇన్‌కార్పొరేటెడ్ (పరిమితమైన బాధ్యలతో యు.ఎస్.ఎ.లో స్థాపించబడినది)

పెళ్ళిచేసుకున్నట్లతో ... బితడు నిగ్రహించలేక ... చూడటానికి చాలా అందంగా ఉన్నాడతను. నొక్కుల నొక్కులుగా ఉన్నజుట్టు రింగులు తిరిగి అతని ముఖం మీదపడి అతనికో వింత అందాన్నిస్తోంది పాపపుణ్యాలెరుగని పసిపాప ముఖంలా అమాయకంగా పాలుగారుతూ ఉంటుందతని ముఖం ఏపాపమూ చేయనట్లుగా నిండుగా నవ్వుతున్నాయతని కళ్ళు

అతనివంకే పరీక్షగా చూస్తూ ఫర్వాలేదు జానీ మంచివరుడనే ఎన్నుకుంది అతను నిజంగా జానీని ఈ జన్మలో మోసం చేయలేడు కులం తక్కువైనా, గుణం తక్కువైనట్లు లేదతని రూపం పోనీలే! జానీ, పదికాలాలపాటు చల్లగా ఉండాలి అదే తను కోరుకునేది

"అన్నయ్య ఇంకా ఇంటికి రాలేదేం?" అన్న జానకి మాటలతో ఈలోకంలోకి వచ్చింది అన్నపూర్ణ

"లేదు జానీ! ఈ మధ్య సొంతంగా ప్రాక్టీసు పెట్టారు అందుకే అసౌకర్యంగా ఉంటుందని ఈ వూళ్ళో డిస్పెన్సరీ తెరచారు ప్రస్తుతం బాగానేఉంది రాత్రి ఎనిమిది, తొమ్మిది గంటల మధ్య వస్తారు పగలంతా హాస్పిటల్లోనే సరిపోతుంది" అంది అన్నపూర్ణ

"అయితే, మరి అన్నయ్య వచ్చాక నేను వచ్చి, వెళ్ళినట్లు చెప్పు బహుశః అన్నయ్యకు నామీద కోపముండి ఉంటుంది క్షమించమన్నానని చెప్పు" అంది జానకి

"ఇదేమిటే అతను వచ్చేదాకా ఉండరాదూ! అప్పుడే వెళ్ళిపోతావా?" ఆత్రంగా అడిగింది అన్నపూర్ణ

"లేదండీ! ... ... దర్శనం చేసుకుంటాము ... ఉన్నాం ... వెళ్ళొస్తామండి!" అంటూ లేచి నుంచున్నాడు రఘు

విడిన మబ్బు తెరలు

ఇంకేమీ అనలేక మౌనంగా గుమ్మంలో నిల్చుంది అన్నపూర్ణ మరి వస్తామూ, అంటూ రఘుతో సాగిపోయింది జానకి

బరువుగా నిట్టూర్చింది అన్నపూర్ణ

*　　　*　　　*

"తలుపు తట బోయిన రఘూ లోపల మాటలు విని గుమ్మంలోనే నిలిచిపోయాడు ఏమన్నట్లుగా భర్తవంక చూసింది జానకి నువ్వే విను, అని నెమ్మదిగా ప్రక్కకు జరిగాడతను ముందరకొచ్చిన జానకి అలానే నిలుచుండిపోయింది ఆమె ముఖాన కత్తి వాటుకి నెత్తురుబొట్టు లేదు నిర్ఘాంతపడి అలానే నిర్జీవంగా నిలుచుండి పోయింది

"అదిగో దండీ పాపం! జాని ఎంతో ఆశతో మనింటికి వచ్చింది ఆమెను అవమానించలేక పోయాను అయినా ఆమె చేసిందేమీ తప్పుకాదు ఆమె అంతట ఆమె చెప్పినా అర్థం చేసుకోలేక ఆమెను రెచ్చగొట్టారు అందులో జానకి తప్పేముంది ఇష్టంలేని పెళ్ళి చేసుకునేకన్నా ఇదే నయం అయినా మనసిచ్చి పుచ్చుకుని హాయిగా పెళ్ళి చేసుకున్నారు అన్యోన్యంగా ఉంటున్నారు అతను కూడా విరాహాహిస్తున్నంత దుర్మార్గుడుకాడు అందరిలాగే మనం కూడా వాళ్ళను హీనంగా చూస్తామా? చెప్పండి!"

"నోర్మూయ్! నీపాటి ఆలోచనా జ్ఞానం నాకు లేకపోలేదు కనిపెంచిన తల్లితండ్రుల పరువు ప్రతిష్ఠలతో సంబంధం లేకుండా తన స్వార్థం కోసం ఆ ముసలి ప్రాణాలను బలి తీసుకున్న ఆ నీచురాలికోసం నాకెం నీతులు బోధించక్కర్లేదు అంత ఇష్టంలేకపోతే నేనేమయి పోయాను? చచ్చిపోయానా? తోడబుట్టినవాడున్నాడనీ, తన రక్తంలో రక్తం, కండలోకండ అయిన అన్నయ్య ప్రాణాలయినా తీసి అరచేతిలో పెట్టే అన్నయ్య ఉన్నాడన్న ఆలోచనైనా ఉందా? కనీసం మాత్రంగానైనా నాతో అనుంటే నేనేమయినా చేసేవాడిని, నన్నక్కరలేదనుకున్న దానికి నేనూ లేను. అది ఈసారి ఈగడప త్రొక్కిందంటే తిరిగి నల్ల జన్మలో చూడవు! దానిశోకంతో కుమిలి కుమిలి చనిపోయిన అమ్మా నాన్నలకు నేను ద్రోహం చేయలేను పండులాంటి సంసారాన్ని బుగ్గిపాలు చేసిన ఆ పాపిష్ఠురాలి ముఖాన్ని నేను చూడను, చూడలేను జాగ్రత్త! నేను చెప్పిన మాట మర్చిపోకు!" బళ్ళున తలుపుతీసి బయటకు రాబోయిన వేణూ గుమ్మంలోని జానకిని చూచి అగ్గిమీద గుగ్గిలంలా అయిపోయాడు

"ఏం? ఎందుకొచ్చావు? అన్నయ్య ఏమన్నా పరువుగా బ్రతుకుతున్నాడేమో అని వచ్చావా?"

"అన్నయ్యా" బాధగా అంది జానకి


"అన్నయ్యా? ఎవరు నీఅన్నయ్య? నీవు ఇంట్లోంచి వెళ్ళిననాడే నీ అన్నయ్య చచ్చిపోయాడు నీకు అన్నయ్యలేడు వెళ్ళు ఎక్కడనుంచి వచ్చావో అక్కడికే వెళ్ళు అంటూ గభాలున లోపలకు పోయి తలుపు మూయబోయాడు వేణు

అంతదాకా మౌనంగా నిలుచున్న రఘు 'బావగారూ!' అంటూ ముందరకొచ్చాడు

'షటప్' ఎవరునువ్వు? బావగారుట బావగారు! అది నా చెల్లెలూ కాదు! నేను నీ బావనూ కాను. ఒళ్ళు దగ్గర పెట్టుకో అమాయకురాలైన ఆడపిల్లల జీవితాలతో చెలగాటాలాడే నీలాంటి వాళ్ళంటే నాకు పరమ అసహ్యం దానికి బుద్ధిలేకపోతే నీకు లేదూ! కులం తక్కువ వాడివే! ఎలాచేసుకున్నావు పెళ్ళి నీకు మటుకూ కాలగోత్రాలక్కర లేదూ ముక్కూ ముఖం తెలియని నన్ను బావా అని పిలిచేందుకు నీకు సిగ్గు వేయటం లేదూ? వెళ్ళు! ఇంకెపుడూ ఈ చాయలకు రాకండి ఈ సారెపుడైనా వచ్చారా జాగ్రత్త!" అరుస్తూ తలుపు మూయబోయిన అతన్నిచూచి మరోసారి ముందుకొచ్చాడు రఘు

"యూ రాస్కెల్ గెటవుట్!" తలుపు దభాలున మూసి తలుపుకడ్డంగా నిలుచున్నాడు వేణు అన్నపూర్ణ కిటికీలోంచి దీనంగా చూస్తూ వెక్కివెక్కి ఏడుస్తోంది ఇంకేం చేయలేక నిస్సహాయంగా చూస్తూ ఏడుస్తూ నిలుచున్న భార్య చేయి పుచ్చుకుని నెమ్మదిగా నడిపిస్తూ రిక్షా దగ్గరకు తీసుకెళ్ళాడు రఘు ఏనాడూ కళ్ళవెంట నీరురాని జానకి వెక్కివెక్కి ఏడుస్తుంటే అతని మనస్సు వికలమైపోయింది. వేణూ అన్నమాటలకు కూడ అతను బాధపడలేదు. నెమ్మదిగా జానకిని రిక్షాలో కూర్చోబెట్టాడతను.

జానకి ఇంకా వెక్కివెక్కి ఏడుస్తూనే ఉంది తల్లి తండ్రి ఇద్దరూ చనిపోయారని తెలియగానే ఆమె పాతాళానికి క్రుంగి పోయింది తన మూలంగానే వారు చనిపోయారనే భావన కలుగగానే ఆమె గుండెనెవరో రంపపుకోత కోసినట్లయింది నిజమే! అన్నయ్య చెప్పినట్లు తను ఇంతదూరం ఆలోచించనే లేదు తల్లితండ్రులను చూడాలని ఉన్నా, తననేమయినా అంటారనే ఉద్దేశంతో ఆకోరికను అతికష్టంతో అణుచుకోగలిగింది వారు చనిపోయా



జాని తెలిసి తెస్తుతోయంచి. వారి ఆలోచనలు అమె కళ్ళముందర ఆడుతున్నాయి. అన్యాయంగా అమ్మా నాన్నలను పోట్టన పెట్టుకుంది వారు చెప్పినట్లుగా రామంని తీసుకుంటే వారన్నా తృప్తిగా ఉండేవారు కానీ తనకా ఆలోచనేది ? తన సుఖమే తను చూచుకుంది ఈ ఆలోచనరాగానే ఉలిక్కిపడి రఘూకేసి చూసింది జానకి అతనూ ఆమెనే చూస్తున్నాడు పశ్చాత్తాపమంటే ఏమిటో తెలియని జానకి తను చేసుకున్నందుకు ఇపుడు పశ్చాత్తాప పడుతోంది నిజంగా జానకి జీవితం నాశనం చేశాడతను క్షమించు జానీ!' బాధగా అన్నాడు రఘూ


అతనిముఖం వంక తిరిగిన జానకి అతను పడే బాధచూచి 'రఘూ!' అంటూ అతని ఒడిలో వాలిపోయింది

"నిజం జానీ! మీఅన్నగారు చెప్పినట్లు నేను నిన్ను నాశనం చేసాను అనవసరంగా నీ జీవితంలో అడుగుపెట్టాను కానీ కానీ ఆడపిల్లలతో చెలగాటాలాడటం నాకేనాడూ తెలియదు ఏకాకిగా ఉన్ననాకు, అలనా పాలనా ఎరుగని నా ఒంటరి జీవితానికి నీ పరిచయం ఎడారిలో అమృతంలా లభించింది అన్నెంపున్నెం ఎరుగని నీవూ, అమాయకంగా ఉండే నీ మాటలూ, అందమయిన ఆ కళ్ళూ నన్ను నీవాడినిగా చేసుకున్నాయి ఎవరూ లేకనుకున్న మనకు మనమే తోడూ జోడూ అవుదామనుకున్నాము అలా నిర్ణయించుకునేముందే నీకన్నీ చెప్పాను అంతేకానీ, నిన్ను నిన్ను నేను మోసం చేయలేదు జానీ! మీ అన్న అలా అన్నారని నేను బాధపడటంలేదు జానీ ఆయన చెప్పింది నిజమే కులం, గోత్రం లేక సంఘంలో బ్రతకటం చాలా కష్టం ఆవేశంగా చెప్పుకు పోసాగాడు రఘు

"ఏమిటండీ ఇది? అసలే కుమిలిపోతున్న నన్ను ఎందుకిలా చంపుతారు? ఎవరేమన్నా ఫర్వాలేదు మీరూ, నేనూ ఇద్దరం ఒకరొకరు అపార్థం చేసుకుని, అగాధాలు త్రవ్వుకోనంతవరకూ మనవెవ్వరూ ఏం చేయలేరు పోనీ చెప్పండి మీరు ఇప్పుడు బాధపడుతున్నారా? ఫర్వాలేదు మీ జీవితం లోంచి తప్పుకుంటాను మీరు మరో అమ్మా ఆమె మాట పూర్తికాకుండానే జానకి చెంప చెళ్లుమంది జానకి కళ్లల్లో గిర్రున నీరు తిరిగింది కొట్టాడన్న మాటేగాని జాని చెంపకేసి తన చేతికేసి పదేపదే చూచుతుంటూ 'జానీ' అన్నాడు బాధగా రఘు

అతను పడే ఆవేదనను చూచి జానకి బరువుగా వాలిపోతున్న కళ్ళు పైకెత్తి అతని ముఖంలోకి చూస్తూ 'ఫర్వాలేదు బాధపడకండి! మీలో ఆ ఆవేశమున్నంతవరకూ నాకేం ఫర్వాలేదు నాకలాంటి ప్రేమే కావాలి మనల్ని ఎవరూ విడదీయలేరు' అంటూ అతని హృదయం మీద తలవాల్చి గట్టిగా పెనవేసుకు పోయిందతన్ని ఆమె తల నిమురుతూ. అలానే ఉండిపోయాడు రఘు.

(ముగింపు పైవారం)



మా వాడొచ్చాడు!

కె. రామలక్ష్మి

కొత్తవాళ్ళింటికి పిల్లల్ని తీసుకువెళ్ళడం అంటే – చిక్కే మాంత్రికుడి టోపీలోంచి కుందేలు పిల్ల వస్తుందో పావురం వస్తుందో చెప్పలేనట్టు, వాళ్ళని తీరా తీసుకు వెళ్ళాక ఏం జరుగుతుందో చెప్పలేం. మన కిరీటంలో కలికితురాయిలాగా ప్రవర్తించవచ్చు, లేదా మనం తలెత్తుకోలేకుండానూ చెయ్యవచ్చు. ఇంటి దగ్గర ఎంతో చక్కగా ప్రవర్తించే విషయంలో కూడా ఈ విషయంలో గ్యారంటీ చెయ్యలేం.

నిజానికి అలాంటి బంగారు తండ్రి పొరుగింటికి వెళ్ళినప్పుడు తల్లిని సిగ్గుపెట్టేస్తాడు. ఇంటిదగ్గిర అల్లరి చిల్లరగా ఉంటూ తల్లిని ఏడిపించే నానిగాడు తీరా బయటికి తీసుకెడితే పిల్లికూనలా తయారై ఒదిగి కూర్చోవచ్చు

'వాణ్ణి కూడా తీసుకురా, సరదాగా' అంటూ ఏ స్నేహితురాలో ఆహ్వానిస్తుంది. తీసికెళ్ళకపోతే ఏం బాగుంటుంది? తీరా తీసుకు వెళ్ళాక నానిగాడు 'మంచివాడు' అన్న ఉద్దేశ్యం ఆ స్నేహితురాలికి కల్గించకపోతే ఏం బాగుంటుంది? అందుచేత పొద్దున్న మొదలెట్టి వాణ్ణి తోమి రుద్ది మెరిసేలా చేస్తాం. కొత్త ఫాషన్ బట్టలు వేస్తాం. వెళ్ళే ముందే పదే పదే 'ముద్దుగా ఉండాలి. అల్లరి చెయ్యకూడదు. తెలిసిందా' అంటూ హెచ్చరిస్తాం. నానిగాడు కూడా ముద్దుగా తల తాటిస్తాడు.

కాని ఏం లాభం? వెళ్ళిన మరుక్షణంలోనే 'ఈ గండం గడిచేదికాదు' అని తేలిపోతుంది.

వెళ్ళింది మొదలు పైటకొంగు వదలకుండా, మన ప్రాణస్నేహితురాలు పలకరిస్తే చేయి తోసేసి మూగగా కూర్చుంటాడు నానిగాడు. లేకుంటే మీరిద్దరూ ఒక్క ముక్క కూడా మాట్లాడుకోకుండా వాగడం ప్రారంభిస్తాడు. అంతకంటే దారుణంకూడా జరగవచ్చు.

సాధారణంగా మామూలుగా ఉండే కుర్రాళ్ళు ఏకారణం లేకుండానే పరాయి ఇళ్ళలో చిన్నెత్తు రాక్షసుల్లా తయారవుతారు. వాడు వేసే ఒక్కొక్క ప్రశ్న ఎంతో ఇబ్బంది పెట్టేసి భూమిలో తల దాచుకోవాలనిపిస్తుంది. 'వీళ్ళిల్లేంటి ఇలా ఉందీ?' 'ఈవిడేనా నువ్వు నాన్నారితో మొసలిముండ అన్నావు' అని అంటే ఏం చేయాలి? లేచి వచ్చేయడానికా లేదు. కూర్చుని సంభాషణ సాగించడానికీ ఉండదు. ఇలాంటి మూడ్‌లోపడ్డ పిల్లవాణ్ణి ఆపడంకూడా కష్టం. ఇంటిదగ్గిర ఏదిపడితే అది తిని చేయి కడుక్కునే వాడు 'అది కావాలి' 'ఇది కావాలని' పేచికి దిగుతాడు. 'ఇంటిదగ్గిర ఇల్లా ఉండనే ఉండడోయ్' అంటూ పదే పదే అంటూ త్వరగా శలవు తీసుకోవడానికి తొందరపడే తల్లిని చూసి స్నేహితురాలు మటుకు ఏంచేస్తుంది?

ఇలాంటి ప్రమాదాలు జరక్కుండా ఏంచేయగలం? నిజానికి ఏం చేయలేం. కాని మూలసూత్రాలలాంటి కొన్ని నిజాలు గుర్తుపెట్టుకుంటే గుడ్డిలో మెల్ల.

మొదటి సంగతి: చిన్న పిల్లాడు పెద్దవాడిలా ప్రవర్తించాలని ఎదురు చూడ్డం తప్పు. అందులోనూ కొత్తచోట ఎంతసేపని బొమ్మలాగా కూర్చుంటాడు? చేతుల్లో ఏ పనీ లేకుండా మీ స్నేహితుల గాలికబుర్లు కుర్రాడు ఎంతసేపని వింటూ కూర్చుంటాడు? అందుకే వాడికి నచ్చిన బొమ్మో పుస్తకమో కూడా తెచ్చుకోనివ్వాలి.

రెండో సంగతి: బాగా ఉంటాను అని వాడిచేత ఒప్పించుకోడంలో అర్థం లేదు. అక్కడికి వెళ్ళగానే ఆ సంగతి వాడు మరిచిపోవచ్చు. లేదా ఎందుకిలా అడుగుతూంది అని అనుమానించావచ్చు.


మూడోది: ఎప్పుడూ తొడిగే అలవాటుగాని కొత్త బట్టలు వాణ్ణి ఇరకాటాన పెడతాయి. స్వేచ్ఛగా హాయిగా ఉండలేడు. పోనీ అని 'బట్టలు మాపుకోకురా' అని మీరూ అనకుండా ఉండలేరు. అవునా?

తీసుకు వెళ్ళేముందసారి బాత్‌రూముకెళ్ళమనడం, లేదా వెళ్ళగానే వాళ్ళింట్లో బాత్‌రూము ఎక్కడుందో చూపెట్టడం మన విధి. లప్పుడు ప్రతిసారీ వాడు ఎక్కడికి పోవాలో తెలియక అవస్థ పడడు.

మనం ఎలా ఆత్రపడి అభాసుపాలవుతామో వాళ్ళూ అంతే. ఎక్కడికేనా వెళ్ళడం ఒక పెద్ద అట్టహాసంగా కాకుండా సరదాగా ఉండేలా ఉంటే నానిగాడు అదే మూడ్‌లో పడతాడు. మనకి బాగా స్నేహితుల ఇంటికి తప్పించి చిన్నవాళ్ళని తీసుకువెళ్ళడం – వాళ్ళకీ బాధ, మనకీ బాధ. ఇంకరలు మనం పాటించాలనుకునే సాంఘిక మర్యాదలకి అర్థం చెప్పకో లేరు. కొందరిళ్ళకి వెడితే మనకే ఇబ్బందిగా ఉంటుంది కదా. పిల్లల సంగతి చెప్పాలా? అందుకే చటుక్కున 'ఈవిడేనా ముక్కావిడ అంటావు?' అంటాడు నానిగాడు. మన ముఖం ఎర్రబడే ప్రయోజనం ఉండదు. ●

మారే మారని మనుష్యులు

కె.వి.యస్. శర్మ.



కాలం నిత్యం మారుతూ వుంటుంది కొత్తకి పాతకి సంఘర్షణ తప్పదు కొత్త జయించి పాత బడేదాక ఈసంఘర్షణ జరుగుతూనే ఉంటుంది భావాల్లో కొత్తని పొంఛిస్తూ, ఆచరణలో పాతని వదలలేని మారీమారని మనుష్యులు ఈయుగసంధికి చెందిన వాళ్లు కృష్ణ, మధు, సీతారామయ్య ఈ కోవకి చెందిన మనుష్యులు ఇటువంటి వ్యక్తులవల్ల బాధ పడేది మరొకళ్లు అవవచ్చును వీళ్లవిష యంలో బాధపడ్డ వ్యక్తి సీతారామయ్యకూతురు పద్మ అయింది మధ్యతరగతి ఆడపిల్ల లందరి లాగానే ఆమె జీవితానికి ఆమె బాధ్యురాలుకాదు. దగ్గరైనవాళ్లు, దగ్గరగా వచ్చిన వాళ్లు ఆమెజీవి తాన్ని పెద్ద మలుపులు తిప్పారు ఆమె కళ్ల బాధ పడిన వ్యక్తి రఘు

పూర్తిగా మారిన మనుష్యులు మాత్రమే

కాలంలో పాత స్థానే కొత్తని నిల్పగలుగుతారు. రంగా, పాతని జయించే శక్తిలేని వాళ్ళు, కొత్తమీద మోజు చూపిస్తే అనర్థాలకి దారి తీస్తుందని నమ్మే మనిషి కాని ఎవరి కోణంలో వారుచేసింది సరైనదే ఆవిషయం వాళ్ల నోటంటేవింటే సీతారామయ్య.

పద్మమా ఆఖరమ్మాయి మాపెద్దమ్మాయికి పద్మకి ఇరవై ఒకటో, ఇరవైరెండో సంవత్సరాల తేడా అంటే పద్మ మాపెద్ద మనవరాలికంటే ఒకయేడాది చిన్నది అందుకే పద్మ నన్ను' 'నాన్న గారు మీవి పాతభావాలు'' అంటుంది కాని నా కాలంలో నేనే విప్లవ వాదిని మాపెద్దఅమ్మాయికి ఆరోజుల్లో బియ్యే చెప్పించాను ఆడపిల్లలకి మిడిల్ స్కూలు చదువుకూడా అబ్బురమైన రోజుల్లో బియ్యే అంటే మాటలు కాదు నన్నందరూ ముందు కాలంలో పుటాల్సినవాడివి తొందరపడ్డావు, అంటూ అభినందించేవాళ్ళు నేను మా నలుగురు ఆడపిల్లలకి మగపిల్లలతోపాటు సమానంగా చదువు చెప్పించాను పద్మ అక్కయ్య లందరికీ వైభవంగా పెళ్ళిళ్ళు చేశాను పద్మకి చెయ్యలేదని కాదు కాని ఈ ఉదంతం మొదలయ్యేసరికి పద్మ అవివాహిత అందుకే మా అబ్బాయిలు నన్ను ఎత్తిపొడుస్తూ ఉంటారు ''నాన్నగారు వాళ్ళకి మనతోపాటు చదువు చెప్పించి, బోల్డు డబ్బు ఖర్చుచేసి పెళ్ళిళ్ళు చేసారు''అని ఒక్కొక్కప్పుడు మనం మారినంతగా మన చుట్టూ వున్న సంఘం మారదు ''మా అమ్మాయికి డబ్బు ఖర్చు చేసి చదువు చెప్పించాను కనుక కట్నం లేకుండా పెళ్లి చేసుకోండి''అని ఎవరితోనైనా అంటే వ్వ్యవస్థలో సంఘం ఉంది మనం మన సంఘంతో పాటే అందుకే మా అబ్బాయిలతో ''మీరు ఇక్కడపోగొట్టుకున్నంత, మీభార్యలు పుట్టింటినుంచి తీసుకు రాలేదా?'' అంటాను కాని వాళ్లకు వాళ్ల పెళ్ళాలు తెచ్చినది ఉంటుండగా ఇంకా కావాలి వాళ్ల భార్యలు చదువుకోలేదని అందుకని వాళ్ళు కట్నాలు తేవడము న్యాయమని వాళ్ల ఉద్దేశ్యం అసలు ముఖ్యమైన బాధ డబ్బుది కాదు తోబుట్టువులు చదువుకుని మీలేక్కేమిటి అని తిరగటం

పద్మ ఎమ్ ఎస్సీ పాస్ అయి పి హెచ్ డి కి తాతా ఇన్‌స్టిట్యూట్‌లో చేరతానంటే ఎంతో గొడవ జరిగింది ఆఖరికి నేనూ''అమ్మా! ఆడపిల్లలు చదువుకుని ఉద్యోగాలు చెయ్యాలా! ఊళ్లేలాలా? ఎందుకు వచ్చిన పి హెచ్ డి?'' అని అన్నాను నేనలా అన్నానని దానికి కోపంవచ్చింది వాదోపవాదాల తరువాత పెళ్లి కుదిరే వరకు కాలక్షేపంగా పి హెచ్ డి చెయ్యడానికి ఒప్పించాను మా ఇల్లు మల్లేశ్వరంలో అవటంవల్ల తాతా ఇన్‌స్టిట్యూట్ నడిచేదూరంలో ఉండటం వల్ల ఒప్పుకున్నాను ఆడపిల్లలు పి హెచ్ డిలు అంటూ పెళ్లి పెటాకులు లేకుండా ఉండటం నాకు నచ్చదు ఆడపిల్లలు ఎంత చదువుకున్నా పెళ్లి చేసుకుని పిల్లాపాపలతో కలకలలాడుతు ఉండాలి ఆమాటంటేనే చాలు నాన్నగారు మీవి పాత భావాలు' అంటుంది పద్మమోహం చిట్లించి కొత్త అంటే పెళ్ళి చేసుకోపోడమా? అయినా అందరూ ఇల్లా అన్నవాళ్లు అందమైన పెళ్లికొడుకు కన

వహారీ వహారని...

పడగానే అభిప్రాయాలు తల్లక్రిందులైపోతాయి అందుకనే పద్మతో పట్టుదలకి పోలేదు నేను

తరువాత హిందుపురంలో ఒక పెళ్లికొడుకు ఉన్నాడంటే చూసాను అబ్బాయి డాక్టరు తెల్లగా అందంగా ఉన్నాడు పద్మతో పెళ్లికొడుకుపేరు కృష్ణ అని దశమినాడు చూసుకోడానికి తల్లిదండ్రులతో వస్తున్నాడని చెప్పాను దానికి పద్మ''నల్లని వాడు పద్మనయనంబులవాడు'' అంటూ వేళాకోళం చేసింది కాని పెళ్లిచూపుల్లో కృష్ణని సిగ్గుపడుతూ దొంగ చూపులు చూడ్డం గమనించాను నచ్చనిపెళ్లికొడుకు దగ్గర ఆడపిల్లలు సిగ్గుపడటం నాకు తెలియదు అందుకని వాళ్ళు అడిగిన లాంఛనాలతో పెళ్లి స్థిర పరిచాను

ఆరోజుల్లోనే మధు అనే విశాఖపట్నం అబ్బాయి ఒకడు పద్మ చుట్టూ తిరుగుతున్నాడని తెలిసింది అందుకని ''పెళ్లి నిశ్చయమైన పిల్లవి బాగుండదని'' పద్మని హెచ్చరించాను ''మాట్లాడినంత మాత్రాన చెడిపోను'' అని దురుసుగా సమాధానం ఇచ్చింది

కొన్నిరోజులకి కారణం తెల్పకుండానే కృష్ణా వాళ్లు మాసంబంధం వద్దనుకున్నారని హిందుపురం నుంచి ఉత్తరం వచ్చింది నాకిట్లాంటి విషయాల్లో పౌరుషం జాస్తి ఆడపిల్ల తండ్రినైన కారణం చేత ఇతర్లని ప్రాధేయపడాలనే మన స్త్వాం కాదునాది పైగా కృష్ణకాకపోతే మరొకడు మధుని ఒకరోజు పద్మ పరిచయం చేసింది బుద్ధిమంతుడి లాగే ఉన్నాడు మధుయే పద్మని పెళ్ళి చేసుకో వచ్చును అట్లాంటి కోరిక అతనికే ఉంటే నా తోవచ్చి మాట్లాడాలని నాఉద్దేశం అందుకని పద్మతో ''మధుతో నువ్వు సినిమాలకి షికార్లకి పోడానికి వీల్లేదు మాట్లాడితే ఫరవా లేదు కాని, అదైనా మనింటికి తీసుకువచ్చి మాట్లాడితే సరి'' అన్నాను ఎంత పాతకాలపు వాడినైనా ప్రేమించుకోడం అర్థంచేసుకోగలను అల్లా అని ఆడపిల్లల్ని విచ్చలవిడిగా వదిలెయ్యలేను అమెరికాలో లాగా డేటింగులు నెకింగులూ ఇండియాలో కుదరవు ముఖ్యంగా అబ్బాయిలు అమ్మాయిలతో ఫ్రీగా డేటింగులు చెయ్యటానికి ఇష్టపడతారు కాని, ఇతర్లతో డేటింగు చేసిన అమ్మాయిల్ని పెళ్లాడ్డానికి ఇష్టపడే అంతగా వాళ్ల మనస్సులు ఎదగలేదు అందుకని మన జాగ్రత్తలో మనం ఉండాలి

ఒక కంటు కనిపెడుతూనే చూడనట్టు ఊరుకున్నాను మరు వేసంగి కాలం ఇంటికి వెళ్లినప్పుడు మధు స్నేహితుడు మా దూరపుబంధువు అయిన రంగ వచ్చి ''మావయ్యా! మధుకి పద్మంటేను, పద్మకి మధు అంటేను ఇష్టములా కనిపిస్తోంది పెళ్లి చేసెయ్య'' అన్నాడు వాడు ఇంస్టిట్యూట్ లోనే ఉన్నాడు ''ఇష్టమైతే నేను వద్దన్నానా'' అన్నాను కాని రంగ ఉద్దేశం నేను పూనుకుని వాళ్ల పెళ్లి చెయ్యాలని ప్రేమించుకోడం వాళ్ల వంతు, పెళ్లి చెయ్యడం పెద్దవాళ్ల వంతూను మధు రంగాతో నోరు విప్పి చెప్పలేదుట కాని రంగ గ్రహించినదానిని బట్టి మధు వాళ్ల

పెద్ద వాళ్లతో నేను వెళ్లి కట్నం కానుకలు మాట్లాడితే మధు పని సులభం అవుతుందిట. ఆడపిల్లలవాళ్ళు వచ్చి కదిపితేకాని వాళ్ల వాళ్ళు ఒప్పుకోరుట వాళ్లని కాదనే ధైర్యం మధుకి ఉండక పోవచ్చునుట అంత తల్లిదండ్రుల చాటువాడు హాస్టలు గదుల్లోనో లైబ్రేరిల్లోనో ఉండక ప్రేమంటూ వీధిలో పడ్డం ఎందుకుట? ప్రేమించేముందు నా అనుమతి పొందాడా? తనే తనతల్లిదండ్రులతో ఈవిషయం కదిపి ఒప్పించవచ్చుగా, పైగా రంగంలో ఈరాయబారం ఎందుకు? తను వచ్చి నన్ను విశాఖపట్నం వెళ్లమని అడగటానికి నామోషియా? నాకు పట్టుదలలు ఉన్నాయి. నేను విశాఖపట్నం పోలేదు వాళ్ళు వేరే సంబంధం చూసుకున్నారు అది తెలిసిన రోజు పద్మ మధునే సమర్థించింది మధు తనతో స్నేహంగా మాత్రమే ఉన్నాడంట కాని పెళ్లి చేసుకుంటా ననలేదుట.

''కొన్నాళ్ళకి రంగనుంచి, మధువాళ్ల పెద్దవాళ్ళు నన్ను అపార్థం చేసుకున్నారని, నేను మధుకోసం వలపన్నానని అనుకున్నారని తెలిసింది రేపువాళ్లమ్మాయి ఎవరితోను తిరగకపోతుందా? ఇంకెవరైనా ఇదేమాట వాళ్లని అనకపోతారా! ఈ కాలపు యువకులకి ప్రేమపేరుతో కలిగే థ్రిల్, ఉద్రేకం అంటే, ఇష్టం వాళ్ల పెద్దవాళ్లకి మాత్రం కట్నాలు కానుక లంటే ఇష్టం అయ్యో, మన వెధవ వాళ్లఅమ్మాయితో తిరిగాడే ఇప్పుడు మనం చేసుకోమంటే ఆ అమ్మాయి గతేంకాను అన్నజ్ఞానం వాళ్లకిఉండదు. ప్రేమించడానికి అక్కర్లేని అనుమతులు పెళ్లాడ్డానికి కావాలి ఈ యువకులకి ఎందుకంటే పెళ్లి చేసుకుని తల్లిదండ్రుల అండలేకుండా తమ కాళ్లపై తము నిలబడగలమన్న ధైర్యం వాళ్లకిలేదు

కృష్ణ — నేను నాతల్లిదండ్రులకి ఒక్కణ్నే సంతానం కావటంవల్లే పద్మ నాజీవితంలో అడుగు పెట్టిందని నా నమ్మకం లేకపోతే హాయిగా ఎమ్ డి. చేసుకుని ఏ ఫారిన్ పోయేవాణ్ణి ఈలోగా నాకు పద్మ ఎవరో తెలియకుండానే పద్మకి పెళ్లిఅయి ఉండేది కాని ఇదంతా విష్‌ఫుల్ థింకింగ్

నేను ఎమ్ డి చదువుతానని వ్రాస్తే చదివింది చాలు బెంగుళూరునుంచి వచ్చి మావూళ్లో అంటే హిందూపురంలో ప్రాక్టీస్ పెట్టమని నాన్నగారు వ్రాసారు అందుకనే ఎమ్ బి బి యస్ తో చదువు ఆపి, హిందుపురం వెళ్లిపోయాను ప్రాక్టీసులో స్థిరపడ్డానో లేదో నాకు సంబంధాలు రావటం మొదలుపెట్టాయి అమ్మ దాంతో లంకంత కొంపలోకి ఒక్కతే ఉండటం, కొడుకుకోడలు తనకళ్ల ముందు ముచ్చటగా తిరగటం లాంటి విషయాలు మాట్లాడటం మొదలు పెట్టింది ఆరోజుల్లోనే సీతారామయ్యగారు మా ఇంటికి వచ్చారు చదువుకున్న పిల్ల అనగానే అమ్మ ముచ్చటపడింది పెళ్లి చూపులకి నన్ను బయల్దేరతీసింది చూస్తే వచ్చిన నష్టం ఏమీలేదని, చూసాక పిల్లనచ్చలేదని చెప్తే సరిపోతుందని ఆలోచించి బయల్దేరాను

వాళ్లది మల్లేశ్వరం పదో మెయిన్ దగ్గర పెద్ద ఇల్లు? ముందు తోట ఇల్లుచాలా ఆకర్షణీయంగా ఉంది సీతారామయ్యగారు పెద్దమనిషి తరహాగా కనిపించారు. కాఫీలు అయ్యాక పెళ్లికూతురు పద్మ

వచ్చి ఎదురుసోఫాలో కూర్చుంది. మాట తనొవారంగా సిగ్గుపడుతూ కూర్చోలేదు. ఏదో మాటలు జరిగాక "పెళ్లయ్యాక పి. హెచ్. డి. పూర్తిచేస్తుందా అమ్మాయీ?" అని అడిగారు నాన్నగారు. దానికి సీతారామయ్యగారు "మీ ఇష్టం. మీరెలాచెప్తే అల్లా చేస్తుంది." అన్నారు. అంతేనా అన్నట్టు పద్మకేసి చూసాను. పద్మ అందంగా నవ్వింది. ఆనవ్వు నన్నాకట్టుకుంది. ఆక్షణంలోనే పద్మని చేసుకోడానికి నేను నిశ్చయించుకున్నాను.

ఇంటికి వెళ్లాక మాకు పద్మ నచ్చిందని వ్రాయటం సీతారామయ్యగారు వచ్చి అన్ని మాట్లాడుకోడం జరిగాయి. ఇంతలోనే పిడుగుపాటుగా ఒకరోజు ఆకాశరామన్న ఉత్తరం వచ్చింది.

"కృష్ణగారూ!

మీరు పద్మని వివాహం చేసుకోబోతున్నట్టు



తెలిసింది. మీలాంటి అమాయకుణ్ణి చూస్తే నాకు జాలి మీరు పద్మకి ఎన్నోవాడో తెలుసా? ప్రస్తుతం ఆ అమ్మాయి ఇక్కడ ఇద్దరబ్బాయిలతో తిరుగుతోంది. ఇదిచాలను కుంటాను. ఇట్లు

పరోపకారి ''

ఈ ఉత్తరం చూసాక నాకు మతిపోయింది నమ్మడమా నమ్మకపోవడమా ఏమీ తేల్చుకోలేకపోయాను బెంగుళూరులో ఉన్న నా స్నేహితుడికి ఈ ఉత్తరం లోని విషయాల నిజానిజాలు తెలుసుకోమని ఉత్తరం వ్రాసాను ఆ స్నేహితుడు ఇద్దరబ్బాయిల సంగతి తెలియదుకాని పద్మ, మధు అనే అబ్బాయితో చాలామందికి చాలాసార్లు కనిపించిందని, వాళ్ళిద్దరు కలిసే ఒక డిపార్టుమెంటువాళ్ళేనని ఇన్స్టిట్యూట్‌వాళ్ళ చెప్పారు అని, అంతకుమించి తనకి తెలియదని వ్రాసాడు. బహుశా నన్ను బాధపెట్టడం ఇష్టంలేక ఇంకేవి విశేషాలు వ్రాసి ఉండడు ఇతరులతో తిరిగిన, తిరిగే స్వభావం ఉన్న ఆడపిల్లని చేసుకోగల విశాలహృదయం నాకులేదు. ఆడపిల్లలకి మగపిల్లలకి మధ్య ఆకర్షణకాని స్నేహాలు ఆరుదని నా అభిప్రాయం. నా ఫ్రెండ్సు చాలామంది వాళ్ళ స్నేహితుల్ని నాకు పరిచయంచేసారు. కాని ఒక్కడు వొక్కడైనా స్నేహితురాళ్ళని పరిచయం చెయ్యలేదు. వాళ్ళు వాళ్ళ స్నేహితురాళ్ళతో ఉన్నప్పుడు నన్ను చూడనట్టు నటించడం నా కలవాటై నదే ఆ స్నేహం నిజంగా వాళ్ళకి అంత పవిత్రమైనప్పుడు వాళ్ళ స్నేహితురాళ్ళని ఇతర్లనుంచి దాచుకునే అవసరం లేదు బహుశా —నావి పాత భావాలు ఏమో! నా మనస్తత్వం సరిగ లేదేమో!

అనవసరంగా గ్రంథం పెంచటం ఇష్టంలేక వివరాలేవి లేకుండానే "మేము మీ సంబంధం వదులుకున్నా"మని నాన్నగారు వ్రాసారు దాంతో సీతారామయ్యగారు పరిగెత్తుకుని వస్తారని నాన్నగారు

పహాఠీ ఘారని...

అభిప్రాయపడ్డారు కాని ఆయనలా రాలేదు అందుకని సీతారామయ్యగారు తేలుకుట్టిన దొంగగా వూరుకున్నారని అందుకని ఆ ఉత్తరంలోని విషయాలు నిజమై ఉంటాయని మావాళ్ళు అర్థం తీసారు

కాని ఇవన్నీ నా కనవసరం నా భావి భాగస్వామితో నేనూహించుకున్న కలలు చెదిరిపోయాయి. నా మనస్సు విరిగిపోయింది. పద్మ, మధుతో సుఖపడాలని కోరుకోటం తప్పించి నా పద్మకి ఏమీ సహాయం చెయ్యలేను అల్లా, నాకు అర్థాంగి కావల్సిన పద్మ ఏమీకాకుండా అయింది

రఘు:— పద్మకి నేను ఏమీకాను నాకు పద్మ చాలా అవుతుంది. నేను పద్మని ప్రేమించాను కాని, పద్మనన్ను ప్రేమించలేదు ఒక సెలవురోజున పద్మని డైనివిదో క్రాస్ బస్సుస్టాండు దగ్గర చూసాను నున్నటగా నాజూకుగా నాగరికంగా ఉంది అందుచేత నాకు ఆ అమ్మాయిని పలకరించాలనిపించింది అందుకు అబ్బాయిలందరూ అవలంబించే పద్ధతిలో "మిమ్మల్నెక్కడో చూసినట్టుంది" అని పలకరించాను ఆ అమ్మాయి అనవసరంగా సిగ్గులు భయాలు ఎదకుండా చక్కగా గౌరవంగా కలివిడిగా మాట్లాడింది. నేను బెంగుళూరు బార్‌లో పనిచేస్తున్నట్టు చెప్పాను

తరువాత పద్మ చాలాసార్లు కనిపించింది. నేను కూడా సైడ్‌సంక్ పెట్టుకుని తారా ఇన్‌స్టిట్యూట్‌కి వెళ్లి పద్మను కలుసుకునేవాణ్ణి. క్రమంగా నాకు పద్మంటే ప్రేమ ఏర్పడింది కాని ఆ విషయం పద్మకి చెప్పేందుకు సమయం కోసం చూస్తూన్నాను మా ఇంట్లో మా అమ్మగారు నాన్నగారు నేను చేసుకుంటానన్న అమ్మాయిని కాదనరు అందుకనే ధైర్యంగా ఆమెతో పరిచయం చేసుకున్నాను



అయితేకొన్ని రోజుల తరువాత ఆమెతో రంగ, మధు అని ఇద్దరు అబ్బాయిలు కనిపిస్తూ వచ్చారు. పద్మనన్ను వాళ్ళకి పరిచయం చేసింది మధు కళ్ళల్లో నేనంటే అయిష్టత కనిపించింది అయినా నాకు మధుతో ఏమీ సంబంధమని వూరుకున్నాను. కాని కొన్నాళ్ళకి పద్మ మధుతో మాట్లాడుతున్నప్పుడు విన్నంత ఉత్సుకతతో నేను మాట్లాడుతున్నప్పుడు వినదని అనిపించటం మొదలైంది ఇది కేవలం నా అనుమానం కావచ్చును. మధు చొరవకల వాడు నేను పద్మతో ఉన్నప్పుడు పద్మ తన స్వంతమైనట్టు వచ్చి మధ్యలో కల్పించుకునేవాడు అదే వాళ్ళిద్దరు ఉన్నప్పుడు పొరపాటున నేనెప్పుడైనా వెళ్తే పానకంలో పుడకలాగా వచ్చాడురా అన్నట్టు మొహం పెట్టి ఆపైన నా ఉనికిని గమనించకుండా మాట్లాడ్డం సాగించేవాడు క్రమక్రమంగా మధుకి పద్మ ప్రోత్సాహం ఉన్నట్టు నా కనిపించటం మొదలైంది. నా విషయంలో పద్మ ప్రోత్సహించదు. బహుశా పద్మకి మధంటే ఇష్టంకాబోలు. నేను ఉట్టి ఉట్టి స్నేహితుణ్ణి మాత్రమే మధు ప్రేమికుడు. ఈభావం కలుగటంతో నేను పద్మని చూడ్డం మానుకున్నాను

కొన్నాళ్ళకి పద్మకి పెద్దవాళ్ళు కుదిర్చిన సంబంధం తప్పిపోయిందని తెల్సింది అప్పుడు పద్మ పెళ్లి కుదిరిన పిల్లా అని ఆశ్చర్యపోయాను పద్మ ఎప్పుడూ ఆ విషయం చెప్పలేదు ఆ తరువాత పద్మ చాలాసార్లు మధుతో కనిపించింది తప్పనిసరిగా మాట్లాడేవాణ్ణి మాటలనిండా మధుని గురించి పొగడ్తతల్లా పద్మ వెర్రిగా మాట్లాడుతుంటే మధు, చూసావా నా గొప్పతనం అన్నట్టు నిలబడేవాడు. నాకెందుకో మధుని చూస్తే వళ్ళు మండేది కాని చేసేదేమీలేదు

ఆ తరువాత ఒక పిడుగులాంటి వార్త విన్నాను. మధు వాళ్ల తల్లిదండ్రులు కుదిర్చిన సంబంధం బుద్ధిమంతుడిలా చేసుకున్నాడని మరి పద్మ! ఏమో! నాకు జాలి వేసింది పాపం పద్మ దగాపడింది. పద్మలాంటి అమ్మాయిలు ప్రపంచంలో చాలామంది ఉన్నారు నన్ను కాదనుకుని మధుఏదో వరగబెడతాడనుకొని మధుతో తిరిగింది తియ్యటి కబుర్లు చెప్పి మోసం చేసాడు! పాపం! కాని నేను జాలిపడి ఏం చెయ్యగలను? నేను తిరిగి పద్మ జీవితంలో అడుగు పెట్టలేను ఇంకో మగవాణ్ణి ప్రేమిస్తోందని తెలిసి నా ప్రేమ నాలోనే ఇంకిపోయింది ఇప్పుడు దాన్ని బయటికి తియ్యాలన్నా పూర్వం ఉన్నంత నిష్కల్మషంగా ఉండదు కృత్రిమంగా ఉంటుంది అందుకే పద్మంటే జాలిఉన్నా సహాయం చెయ్యగలస్థితిలో లేను

మధు — మాది విశాఖపట్నం నేను సివిలింజనీరింగులో పి హెచ్ డి చెయ్యటానికి ఇండియన్ ఇంసిట్యూట్ ఆఫ్ సైన్సులో చేరాను మా ఇంసిట్యూట్‌లో ఉన్న అమ్మాయిలు, మారోజుల్లో ఆడే బావుండేవారు కాదు అందమైన అమ్మాయిలకి తొందరగా పెళ్లి అయిపోతుందని అందుకని పెద్ద చదువులకి రారని నాస్నేహితుడు రంగా అనేవాడు. నామొదటి రెండేళ్ల ఇంసిట్యూట్‌జీవి

తోతో పెద్ద విశేషాలు ఏమీ జరగలేదు. మొట్ట మొదట్లో ఇంసిట్యూట్ అనే ఎడారిలో ఒక అందమైన అమ్మాయి అనే ఒయాసిస్సును చూసి ఆశ్చర్య పోయాను మరో సారి అదే అమ్మాయి నాస్నేహితుడు రంగా తో మాట్లాడుతుంటే చూసాను దాంతో నాకో ఆమె ఎవరో తెలుసు కోవాలన్న కోరిక కలిగింది రంగా ని అడిగాను ఆమె పేరు పద్మ అని ఫిజిక్సులో పి హెచ్.డి చేద్దామని ఇంసిట్యూట్ లో చేరిందని వరుసకి తనకి మావయ్య అయిన సీతారామయ్యగారి అమ్మాయి అని తెలిసింది "అయితే నీకు కాబోయే శ్రీమతి అన్నమాట" అన్నాను "నామోహం అటువంటిదేమీ లేదు" అన్నాడు నిర్లిప్తంగా "అయితే నాకు పరిచయం చెయ్యవా?" అని అడిగాను వత్తిడి చెయ్యగా చెయ్యగా రంగా నాకు పద్మకి పరిచయం చేసాడు ఆతరువాత

రంగాతో ఎప్పుడైనా ఫిజిక్సు డిపారు మెంటుకి వెళ్ళి పద్మతో మాట్లాడే వాడిని పద్మ నిరాడంబరంగా ఉంటూ వెకిలితనం లేకుండా గౌరవము కలిగించేలా మాట్లాడేది ఈ గుణం నాలో ఆకర్షణ పెంచింది నాకు పద్మకి మాప్ నవలంటే ఇష్టం అందులో ముఖ్యంగా రేజర్సు ఎడ్జి గురించి గంటల తరబడి మాట్లాడుకునేవాళ్లం ఆరోజుల్లోనే నాకు రఘు అనే లాయర్ని పద్మ పరిచయం చేసింది నేను ఆంధ్రాయూనివర్సిటిలో చదువుకునేరోజుల్లో ఇంజనీరింగ్ విద్యార్థులకి లా విద్యార్థులకి పడేదికాదు లావాళ్లని మేము చెట్టు కింద ప్లీడర్లు అనిపిలిచే వాళ్ళం అది రఘుని చూడగానే గుర్తుకు వచ్చింది పైగా అతను మాఇద్దరి సాహిత్య చర్చలను వింటూ ముడుముకు పోడం మాస్తే నాకు అతనంటే సదభిప్రాయం కలుగ లేదు కొన్నాళ్లకి రఘు పూర్తిగా కనిపించటం మానేసాడు నేను రఘు విషయం మర్చి పోయాను

కొన్నాళ్ళకి రంగా వచ్చి పద్మకు స్థిరపరిచిన సంబంధం తప్పిపోయిందని చెప్పాడు పద్మపెళ్లి నిశ్చయం అయిన అమ్మాయా! అని ఆశ్చర్య పోయాను పద్మ ఇంకొకరిదని తెలిస్తే పరిచయం పెంచుకోక పోదునే అనుకున్నాను ఎందుకు తప్పి పోయిందని రంగాని అడిగాను పెళ్లికొడుకు స్నేహితుడు రంగాకి కూడా స్నేహితుడుట అతను చెప్పిందాని ప్రకారం పెళ్లికొడుక్కి ఎవరో పద్మ ఎవరితోనో తిరుగుతోందని ఆకాశరామన్న ఉత్తరం వ్రాసారుట అందుకని ఈసంబంధం మానుకున్నాడుట అయితే ఈవిషయం ఏమీ వ్రాయకుండా "మీసంబంధం వదులుకున్నాము" అని పొడి మాటలు వ్రాయడం చేత పద్మకి, సీతారామయ్య గారికి కారణం తెలియదుట తను చెప్పలేదుట నేనాశ్చర్య పోయాను! నేను పద్మతో పిక్నిక్‌లకి, సినిమాలకి వెళ్లలేదే! ఎవరో ఎందుకిలా వ్రాయాల్సి వచ్చింది? బహుశ అసూయతో రఘు చేసిన పనేమో! అతని వాలకం అల్లాగే ఉంటుంది' అని అనుకుని నా అనుమానం రంగాతో చెప్పాను

"రఘుకి పెళ్లికొడుకు ఎల్లా తెలుసంటాడు.



బుద్ధ భగవానుడికి బోధి వృక్షం కింద, అశోక చక్రవర్తికి కళింగ యుద్ధరంగంలోనూ వేమనయోగికి వేశ్యా గృహంలోనూ జ్ఞానోదయ మయినటు గాథలు విన్నాం ఉన్నటుండి ఈ మధ్యని నాకూ జ్ఞానోదయమయినట నిపించింది అంటే కనువిప్పు కావడమన్నమాట. అంటే అజ్ఞానాంధకారం పటాపంచలయిపోవటం. జ్ఞాన చక్షువు తెరచుకోవటం ఇది ఎలా జరిగిందీ అనికదూ, మీ ఆశ్చర్యం?—

ఒక చల్లటి సాయం సమయం చలి గజగజ లాడిస్తూ పూటీ వైభోగాన్ని గుర్తుకు తెస్తూంది వేడివేడి టీ తాగి, మిాఠామసాలా బిగించి, ఒక్క సిగరెట్ ముటించా అంతే—

ఛ— ఏవిటూ ఈ జీవితం? అని పించేసింది అంతా విరక్తి వైరాగ్య ధోరణి ఏవిటీ మానవ జీవితం?— తప్పు అని తెలిసీ తప్పు చెయ్యటం పాపపుణ్య విచక్షణ ఎరిగిన్నీ పాపాలే చెయ్యటం మహా పాపాలు!— ఘోర పాపాలు!!— ప్రమాదమని తెలిసివుండీ ఆటంబాంబులతో చెలగాటమా?—

కాఫీలో కెఫిన్ విషం టీలోనూ అటువంటిదే మరొక విషం పళ్ళూ, వళ్ళూ కూడా పాడుచేస్తుంది— తాంబూలం ఇక— సిగరెట్?— దీన్ని మించిన మృత్యువు మరొకటి లేదే!— స్లో— పాయిజన్ అంటే చాపకింద నీళ్లమాదిరిది 'పొగతాగనివాడు దున్నపోతయి పుటున్' అన్నవాడు శుద్ధ అబద్ధాలకోరు పొగతాగితే చాలు కాన్సరు వచ్చే తీరుతుంది— అని డాక్టర్లంతా ఏక కంఠంతో హెచ్చరిక వక్కాణిస్తున్నారే!—

అయితే— విషం విషమని తెలిసిన్నీ ఎందుకీ వ్యసనాలు?— అనేది ప్రస్తుతాంశం నిజంగా రీసెర్చి చెయ్యవలసిన విషయమిది ఎక్కడిదాకానో ఎందుకు— ఇప్పుడు నా మటుక్కి నాకు సిగరెట్ తాగటం సిగ్గుచేటనిపిస్తుంది తల వంచుకున్నా రెండువేళ్ల మధ్యనీ ఇరుక్కున్న సిగరెట్ నా వేపు జాలిగా చూసింది, మళ్లీ జాలి తలుస్తానేమో

నాకు జాలి పుటనే లేదు పైగా— కసి, రోషం, ఆవేశం పెల్లుబికాయ్ నన్నూపివేశాయ్

ఉన్నపళంగా— కళ్లెర్రజేశా పళ్లు పటపట కొరికా రెండు వేళ్ల మధ్యనివున్న సిగరెట్‌ను రెండు పెదిమల మధ్యనినొక్కిపట్టా ఘటిగా ఒక్క పీల్పు— ఒక్కటే ఒక్కటీ— పీల్చేసి, తీసి, కసికొద్దీ టప్పుమని నేలనేసి కొటా. 'రాక్షసీ, చావ్!—' అంటూ కాలి బొటనవేలితో నల్లిని రాసినటు రాసేశా

సిగరెట్ కి జన్మరాహిత్య మయింది.

నాకు జ్ఞానోదయ మయింది

నేనింక సిగరెట్ ముటను

చీకటి పడింది చలి ఎక్కువయింది ప్రాణం వెచ్చదనంకోసం రెపరెపలాడింది.

అబ్బా!— ఏమిటిదీ?— మరీ బొత్తిగా డల్‌గా వుందే— నాలాంటి ప్రాణులకోసమే కదా భగవంతుడు సిగరెట్‌ను సృష్టించాడూ?—

ఈ ఐడియా తటిందో లేదో— టిన్నులో సిగరెట్ ఆటె పెదిమల మధ్య నిలిచింది. లైటర్— యాంత్రికంగా వెలిగించింది

గుఫ్ . ఒక్క పఫ్ . హాయ్ హాయ్!—

ఇదేమిటని అడక్కండి నాకు తెలుసు. నే సిగరెట్ కాలుస్తున్నా, నాకు తెలుసు నా తప్పు నాకు తెలుసు నేను చేసిన తప్పు, చేస్తున్న తప్పు నాకు తెలుసు తన తప్పును తాను తెలుసుకో గలిగిన వాడే జ్ఞాని. నా తప్పును నేను తెలుసుకున్నాను కనక— నేను?—

ఇతర్ల మంచితనం మీదలేదు" అన్నాడు రంగా. అయినా నా అభిప్రాయం నాది. ఈ సంఘటన వల్ల నేను పద్మకి దగ్గరగా జరిగాను పద్మకూడ నేనంటే పూర్వంకంటే ఇష్టం చూపించింది

బాగా పరిచయం పెరిగాక ఒకరోజు పద్మని సినిమాకి పిలిచాను వాళ్ళనాన్నగారి అనుమతిపొందితే రావటానికి అభ్యంతరం లేదంది నవ్వుతూ! ఇంకా నయం ప్రేమిస్తున్నా నన్నానుకాను అంటే బహుశ మా నాన్నగారి అనుమతి తీసుకోండి అనే దేమో! ఆ రోజుల్లోనే పద్మ నన్ను వాళ్ళింటికి తీసుకువెళ్లి వాళ్ళ నాన్నగారికి పరిచయం చేసింది ఆయన మా పరిచయాన్ని ప్రోత్సహించకపోయినా అడ్డు పెట లేదు రంగా మాత్రం "పద్మ ఇప్పు టికే ఒకసారి జీవితంలో దెబ్బతింది ఆమెను పెళ్ళి చేసుకుందామన్న ఆలోచన నీకు లేకపోతే ఆమెతో నువ్వు తిరగటం తగ్గించుకో" అన్నాడు. ఈ రంగా నూతనత్వం సహించలేడు ఆడపిల్లల తోటిస్నే కటు కుంటారని ఆక్షేపిస్తాడు ప్రేమ వివాహాలంటే నమ్మకంలేదు అతని దృష్టిలో యువకులందరూ భీరువులు అందుకని "ఆమెతో తిరిగితేకాని ఆమెను అర్థం చేసుకోటానికి వీలుకాదు అర్థం చేసుకుంటేకాని వివాహం చేసుకోడానికి వీల్లేదు. ఎల్లా?" అన్నాను "నువ్వు అర్థం చేసు కుని నీకు పద్మ సరిపడదని తేల్చుకుంటే పద్మ గతేంకాను" అన్నాడు రంగా. గాని ప్రస్తుత పరి చయంతో పెళ్లి చేసుకుంటానని వాగ్దానం చెయ టం ఎల్లా అని ఆలోచించాను.


అందుకని నేను, పద్మ, మా పరిచయాన్ని సంఘం నిర్ణయించిన పరుధుల్లో ఉంచాము పెంమిక లేదు దీనివల్ల తెలిసింది ఒకటి ఈ రోజుల్లో ప్రేమ వివాహాలకి, పెద్దవాళ్ళ నిర్ణయించిన పెళ్లి ళ్లకి తేడాలేదు ఇల్లా ఆలోచిస్తూ ఉంటే వేసంగి కాలం వచ్చింది మామిడికాయలు తినవచ్చునుకదా అని విశాఖపట్నం వెళ్లాను

మా నాన్నగారు నాకు పెళ్ళి సంబంధాలు చూస్తు న్నారని తెలిసింది మా అమ్మ ప్రతి సంబంధం గురించి వివరాలు చెప్పింది ఎవళ్లు ఎంతెంత కట్నాలు ఇస్తారో చెప్పింది 'ఇంకా ఈ కాలంలో కట్నాలేమిటమ్మా" అన్నాను అది విని మా నాన గారు "నీ చెల్లెళ్ళిద్దరికి కట్నాలు లేకుండా పెళ్లి చెయ్యాలంటే నువ్వు కట్నం తీసుకోడం మానేయ వచ్చు నాకే అభ్యంతరంలేదు" అన్నారు మాది మధ్యతరగతి సంసారం నాన్నగారు అక్కయ్య లిద్దరికి పెళ్లిచేసి అప్పులపాలైన దెబ్బ తిన్నారు అన్నయ్య పెళ్లితో కొంత పుంజుకున్నారు పోనీ ఇంకా పెళ్లికాని ఆడపిల్లలు ఇద్దరున్నారు. నేను వాళ్ళకి కట్నాలివ్వకుండా మంచి సంబంధాలు రావటానికి నా స్నేహితుల్లో ఎవరో ఒకరు. వాళ్ళిద్దరు ప్రేమించి పెళ్లి చేసుకుంటే! అంతే నా ఉద్దేశం ప్రేమ పెళ్లిళ్ళ కట్నా లెగవేసే మార్గాలుకాదు కాని మగ పెళ్లివారి కోర్కెల జోరు తగ్గుతుంది. కాని నా చెల్లెళ్లిద్దరు అమాయ కులు వాళ్లని ఎవరైనా మోసం చెయ్యవచ్చును. వాళ్లని ఇతర్లు మోసం చెయ్యడానికి అవకాశం ఇవ్వడం నా కిష్టంలేదు అయితే నా సంగతంటే, నేను పద్మ విషయంలో హద్దుమీరకుండా నిగ్రహం చూపిస్తున్నాను కాని చెల్లెళ్ల పెళ్లికోసం నేను కట్నం తీసుకోవాలి కాని సీతారామయ్యగారు కట్నం ఇస్తారా? మైసూరుదేశం కట్నాల ఆచారం అంటే లేదుకదా? అయినా ఎందుకైనా మంచిదని నాన గారితో పద్మ విషయం చెప్పాను. నాన్నగారు, "నువ్వు చెప్పినదాన్నిబట్టి వాళ్ల వంశం మంచిదని పిల్లలు బుద్ధిమంతురాలని తెలుస్తోంది అందుకని ఈ విషయం పెద్దవాళ్ళకి వదిలెయ్యి సీతారామయ్య గార్ని వచ్చి నాతో మాట్లాడమని చెప్పు" అన్నారు.

నాన్నగారు చాలామంది తండ్రులకంటే హృదయ వైశాల్యం చూపించారు అందుకని వెంగుళూరు వెళ్లాక పద్మను కలుసుకోలేదు ఎందుకైనా మంచిదని రంగా 'సమర్థ పద్మని కలుసుకోడం లేదేం?" అని అడిగినప్పుడు నాన్నగారి అభిప్రాయం చెప్పాను నన్ను సీతారామయ్యగారితో వెళ్ళి ఈ విషయం మాట్లాడమని రంగా నాకు సలహా ఇచ్చాడు నేను వెళ్లి నాకు కట్నం కావాలని సీతారామయ్యగారి నెల్లా' అడుగుతాను అందుకని వెళ్లనన్నాను రంగా "నేను ముందర హెచ్చరించి నప్పుడు నేను పాతకాలపువాడినని అన్నావు గుర్తుందా? మరి నా మాటేమిటి? కొత్త వాడివికదా? మరి ఈ పాతకాలపు అలుళ్ల బెట్టెందుకు అని ఎత్తి పొడిచి, వెళ్లిపోయాడు

నాన్నగారికి, కట్నం కావలసి వస్తుందని నేను ఊహించలేదు ఇది ఎదురుచూడని సమస్య. అదృష్టం కొద్దీ నేను పద్మతో తప్పు ప్రేమిస్తున్నట్లు చెప్పలేదు. తరువాత పద్మ వచ్చి రంగా వచ్చి సీతా రామయ్యగారిదగ్గర ఈ విషయం ఎత్తాడని, నేను కూడా చెప్తే బాగుంటుందని సలహా ఇచ్చింది. నా తరుపున పద్మనే మాట్లాడమన్నాను. ఏమను కుందో ఏమోకాని కళ్లల్లో నీళ్ళు నింపుకుని జవాబు చెప్పకుండా వెళ్లిపోయింది నన్ను పద్మ అర్థం చేసుకోలేదు. అసలు విషయం రంగా ద్వారా విన్న సీతారామయ్యగారింకా ఎందు కాలస్యం చేస్తున్నారో! బహుశ ఆయనకి నేనంటే అల్లుడుగా యిష్టం లేదేమో! అందుకనే పద్మ ఉద్దేశం నేను ఆయన్ని బతిమిలాడాలని కాబోలు అది నాకు చేతకాదు. అయినా ఆడపిల్ల తండ్రికి అంత అహంకారం పనికిరాదు ఇంక ఇందులో నేను చేసేందు కేమి కనపడ్డంలేదు

రంగా —నా కథునాతనత్వం అంటే కిటదు. నాకు స్నేహితుల్లోను చుట్టాల్లోను కూడా బి సి నాటి మనిషి నన్న పేరుంది నాకు టెరిలిన్ చీర లంటే ఇష్టంలేదని ఒకసారంటే "అల్లాగా తాత గారు" అంది పద్మ ఒకరితో ఒకరు పోటీపడుతూ స్త్రీలు దేహ ప్రదర్శన చెయ్యటం నకిష్టం



లేదు. నా భార్యనా నేనూ చేయ్యాలనుకొనా ఇతర్లు చేస్తే చూడనని నేనేమీ అనడంలేదు ప్రదర్శించే వాళ్లకి, దాన్ని అనుమతించే ఇంట్లో పెద్దలకిలేని అభ్యంతరం మధ్య నా కెందుకు! అయితే ఇంట్లో చెల్లెళ్లను పలుచని, కురుచవిని కటు కోవద్దని శాసించి వూళ్లో వాళ్లకి, వాటి ప్రాశస్త్యం గురించి లాభాలు గురించి ఉపన్యాసాలివ్వను వాళ్లనీ వద్దనే చెప్తాను అయినప్పటికీ వాళ్లుచేస్తేమాత్రం కళ్లు మూసుకుని బుద్ధిమంతుడిలా వెళ్లాల్సిన అవసరంలేదు నాకు స్త్రీలు తమ భర్తలను ఇతర్ల ఆకర్షణనుంచి తప్పించడానికి,కాపాడుకోడానికి మొదలు పెటిన ఇతర్లను తమకి తెలియకుండా ఆకర్షించే స్థితికి పోతారు ఇల్లా నా అభిప్రాయాలు దీనిమీద చెప్పుకుపోతుంటే వో గ్రంథం అవుతుంది.

ఇదంతా ఎందుకు చెప్పానంటే మధు నన్ను తన్ని పద్మకు పరిచయం చెయ్యమన్నప్పుడు నాకు సగం ఇష్టంలేదు నాకీ అర్థం పర్థంలేని స్నేహాలిష్టం లేదు అయితే జరిగిన పొరపాటేమిటంటే అప్పటికే పద్మకి కృష్ణకి వివాహం నిశ్చయమైందన్న సంగతి .నాకు తెలియదు మధు వత్తిడికి తటుకోలేక పరిచయం చేసిన తరువాత కొన్నాళ్లకి దీనికారణంగా పద్మ పెళ్లి తప్పిపోయిందని తెలిసినప్పుడు చాలా విచారించాను అందుకని మధుని స్నేహాన్ని ఎందుకైనా మంచిదని కాస్త అదుపులో ఉంచమన్నాను పెళ్లి చేసుకుంటే పరవాలేదు చేసుకోలేకపోతే? ఎందుకంటే మన పెళ్లిళ్లకి సంఘంలో ఉన్న స్థాయి చాలా దేశాలనుంచి భిన్నమైంది మన సంఘంలో అబ్బాయి పెళ్లిళ్లమీద, వాళ్ల తల్లి దండ్రులకి, ఆడపడుచులకి, అధికారాలు అవసరాలు ఉన్నాయి లవిఉన్నాయని వాటికి కట్టుబడి ఉండాలని అబ్బాయిలకి తెలుసును అల్లాటి వాళ్లు ఆడపిల్లలతో స్నేహం ఎందుకు చెయ్యాలి? ఒది పవిత్రమైన స్నేహం అంటారు ఏళ్లు అందుకనె కాబోలు పద్మ తనకి పెళ్లి నిశ్చయమైనా, నాగరికతా మోహమాటంతో మధుతో పరిచయం పెంచుకుంది "నాకు పెళ్లి నిశ్చయమైంది"అని మాటవరుసకైనా అంటె "నువ్వు బి సి మనిషివి పెళ్లి నిశ్చయం అయినంతమాత్రాన మాట్లాడితే మైలపడిపోతావా?" అని ఎవరైనా అంటారేమో అన్న అనుమానం వల్లా, దానివల్లతనకి జరిగే అవమానంవల్ల అనుకుంటాను పద్మ మధుతో ఆ విషయం చెప్పలేదు ఏమైనా ఈ పవిత్రమైన స్నేహాలంతా అదోరకం అబ్బాయిలు అమ్మాయిలతో పవిత్రమైన స్నేహం నెరపటానికి చూపించినంత ఉత్సాహం, తాపత్రయం, అబ్బాయిలతో చేసుకోడానికి చూపించరు పరిచయాలు అవంతటవి కలిగితే ఆ సంగతి వేరు ఏమీతెలియని ఆడపిల్లతో ఆమె అందాన్ని చూసి కాక మరి ఏమితెలిసి, స్నేహం చెయ్యాలన్న తహతహ చూపిస్తారు? ఏమీ తెలియని అబ్బాయితో "ఇతన్తో ఇవాల్టినుంచి స్నేహం చేద్దామని అనుకోరేం" ఎవరు? నాతో మగవాళ్లు ఎవరూ వచ్చి కావాలని ఎప్పుడూ పరిచయం చేసుకోలేదు. ఒక్కసారి ఒక ఆడపిల్ల అల్లా ప్రయత్నించి మాట్లాడించి చూసి, బహుశా క్రితం శతాబ్దమనిషి అనుకున్నట్టుంది మళ్లీ మాట్లాడలేదు. పోతే ఈ మధువే వాళ్ళ చెల్లెళ్లతో ఎవరైనా ఈ విధమైన పవిత్రమైన స్నేహాన్ని చెయ్యటానికి ప్రయత్నిస్తే ప్రోత్సహిస్తాడా? పోనీ ఇంకో అబ్బాయితో పవిత్రమైన స్నేహం చేసిన అమ్మాయిని ఈ మధు పెళ్లాడ్డానికి ఒప్పుకుంటాడా?

యువకులమైన మనం ఎప్పటికైనా మానసికంగా ఎదిగితేతప్ప మన హిందూదేశంలో ప్రేమకి అర్థం ఉండదు ఈమధ్య ఎక్కడో చదివాను ఇతర్ల మీద ఆధారపడ్డ వాళ్లకి ప్రేమించే హక్కులేదని ఇదిమన నేటి పరిస్థితికి నిర్వచనం నాకు కొత్తంటే భయంకాదు కాని కొత్తమీద మోజుకొద్దీ అటు వేపు పరిగెత్తుతు, మనతో పాతను కూడా లాక్కుపోవాలనుకునే వాళ్లని చూస్తే భయం

కృష్ణ, పద్మని కాదనటంలో కూడా నాకిదే మనస్తత్వం కనిపించింది అతనువచ్చి నిజానిజాలు తెలుసుకోవాల్సింది అయినా అతనిలో మనం తప్పుపట్టలేము మన మందరం కూడా మానసికంగా ఎదగలేదు కృష్ణకి తనెదగలేదన్న విషయంతెలిసి, పెళ్లి చేసుకుని పద్మని సూటిపోటీమాటలతో బాధపెట్టేకంటే తప్పుకోటం మంచిదని అనుకుని ఉండవచ్చును ఎందుకైనా మంచిదని ఆరోజు మధుని మందలించాను అనవసరంగా పద్మతో పరచయం పెంచుకోవద్దని దానికి మధు తనెప్పుడు పద్మతో ప్రేమిస్తున్నానని చెప్పలేదని కనుక తను పెళ్లిచేసుకుంటాడనే నమ్మకంతో పద్మ తనతోస్నేహం చెయ్యటంలేదని అందుకని తను పద్మను పెళ్లి చేసుకోకపోతే ద్రోహం చేసినట్టు అవదని చెప్పాడు అమాటైతే అనలేదు కాని, ఆదర్శాల మైకంలో ఆచివరిదాకా తీసుకు వెళ్లాడు అయితే ఆమెను ప్రేమిస్తున్నానని నోటితో చెప్పకుండానే, తను ప్రేమించి ఆవిషయం ఆమెకు తెలిసేలా చేసాడు కాని ఏ వెరుకువల్లో నోటితో వాగ్దానం చెయ్యకుండా శ్రద్ధతీసుకున్నాడు తను పద్మని పెళ్లి చేసుకోవాలనే అనుకున్నాడు


అయితే పరిస్థితు లెదురు తిరిగేసరికి, తమ చేసింది మోసం కాదనుకున్నాడు. పద్మతో రఘు స్నేహాన్ని సమర్థించలేనివాడు, తను పద్మని మురిపించి పెళ్లిచేసుకోలేక పోవటాన్ని చాలా సులభంగా సమర్థించుకో గలిగాడు

మధు తన్ని పెళ్లిచేసుకోబోడం లేదన్న విషయం తెల్సినప్పుడు పద్మ ఏడ్చింది కాని ఇదే పద్మ రఘు ఆశలు పెంచుకున్నాడని గుర్తించలేదు. రఘు నిరాశతో పోటీనుండి విరమించుకున్నప్పుడు బాధపడలేదు తనది రఘుది అన్నా చెల్లెళ్ల ప్రేమ అని అనుకునుండవచ్చును

ఏది ఏమైనా పద్మ ఆడది రఘు మగవాడు. పద్మ ఓటమి పద్మజీవితాన్ని మార్చినంతగా, రఘు ఓటమి రఘు జీవితాన్ని సంఘ పరంగా మార్చదు. పద్మకింక పెళ్లి జరగడం కష్టం రఘుకి విషయం తెలిసినా రఘుకి పిల్లనిచ్చేవాళ్లు ఉంటారు పద్మను పెళ్లి చేసుకునే వాళ్లుండరు పద్మ చురుకైంది, అందమైంది తెలివైంది, మంచిది కాని ఆమెకు పెళ్ళి కాదు

పద్మ — నేను పి హెచ్.డి చేస్తానంటే "ఉద్యోగాలు చేస్తావా? ఊళ్లేలువాతావా?" అన్నారు నాన్నగారు కాని ఎమ్ ఎస్సి ఉద్యోగాలు చేసి ఊళ్లేలు దానికి చెప్పించారా! నాన్నగారిమీద అందుకే నాకు చాలా కోపం వస్తుంది ఎంతో కష్టంమీద నేను ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్సులో చేరాక, నా పి హెచ్ డి ఆపు చేయించటం కోసం నాన్నగారు కృష్ణ అనే డాక్టరబ్బాయి సంబంధం తీసుకు వచ్చారు పెళ్లి చూపులకి చాలా అయిష్టంగా తయారయినా కృష్ణని చూసాక మనసు మార్చుకున్నాను మాపెళ్లి స్థిరపడింది

తరువాత రఘు, మధు నాజీవితంలోవాళ్లంతటగా వాళ్లు అడుగుపెట్టారు స్నేహం కోరిన పెద్దమనుషులను కాదనటం ఎల్లా! ఇంత చదువు చదివి ఇన్నాళ్లు సిటీలో ఉండి పల్లెటూరి గబ్బిలాయిలాగ మూగగా ఉండటం ఎల్లా! పెళ్లి నిశ్చయమైంది కనుక కొత్త స్నేహాలు మానేస్తామా! అందు



కానీ స్నేహం చేసాను అయితే రఘు అనాటిటి లానే ఎందుకో కనిపించటం మానేసాడు బహుశః అతను పని తొందరలో ఉండి ఉంటాడు అతనిమీద నాకు పెద్ద అభిమానం కలుగక ముందే కనబడ్డం మానేసాడు అందుకని అతను కనపడటంమానేసి వందుకు నేను పెద్ద బాధ పడలేదు

ఈలోగ కృష్ణవాళ్లు మాసంబంధము వదిలేసు కున్నామని వ్రాసారు నాకు చాలా బాధ వేసింది నాన్న గారు సంతానికి పోయి హిందూపురంవెళ్ల లేదు ఆడపిల్లని కన్న నేరానికి మగపిల్లాడి తల్లి దండ్రులకి లోకువ కావటం నాన్నగారి కిష్టంలేదు అల్లా అని నాకు స్వయం నిర్ణయాధికారం వదల లేదు తన అనుమతి తీసుకో కుండా ఏపనీ చెయ్య టానికి ఒప్పుకోర్కు చిన్నప్పుడు మగపిల్లలస్కూల్లో చదివించారు. కాని పిల్లలందరు పిక్నిక్‌కి దానికి వెళ్లినప్పుడు పంపించేవారు కాదు అంతనమ్మకం లేనివాళ్లు మగపిల్లల స్కూల్లో చదివించటం ఎందుకు? ఆత్మవిశ్వాసం కలగాలని ఆడపిల్లలకి చదువు చెప్పిస్తారు కాని "నేను నిన్నెప్పుడూ రక్షిస్తూ ఉండాలి" అని చెప్పి కలిగిన ఆత్మ విశ్వాసం పోగొట్టేస్తారు, పెద్దవాళ్లు

కృష్ణ సంబంధం తప్పి పోవడంతో నేను కన్న కలలు కరిగిపోయి మనకు గాయపడింది ఆగాయం మధు స్నేహంతో క్రమేపి మానింది కాని మధు అతి జాగ్రత్తమనిషి ప్రేమ, పెళ్లి అన్న విష యాలు సంభాషణలో దొర్లకుండా మాట్లాడేవాడు మేమెప్పుడైనా జింఖానా కాఫీకాంటీన్‌లోను, అక్కడా కలుసుకునే వాళ్లం రంగాఅని నాకు మధుకి పరి చయం చేసిన మా చుట్టాలబ్బాయి కిదంతా ఇష్టంలేదు అతను వయసుకు మించిన చాందసత్వం చూపించేవాడు ఏమైనా నేను మధుతో స్నేహం పెంచుకున్నాను మధు నోటితో ప్రేమిచ్చానని అనక పోయినా అతనికళ్లల్లో ఆభావం స్పష్టంగా చదవ గలిగేదానిని నాకు ఆదర్శవాదులంటే ఇష్టం కనుక మధంటే తొందరగా ఇష్టం ఏర్పడింది

కాని వేసంగి కాలం సెలవుల తరువాత విశాఖ పట్నం నుంచి వచ్చాక మధు కనిపించటం మానే సాడు రంగాని అడిగితే మధు మాపెళ్లి సంగతి వాళ్ళ తల్లిదండ్రులతో మాట్లాడాడని, అయితే వాళ్లు మా నాన్నగారు వెళ్లి వాళ్లతో అన్ని విష యాలు మాట్లాడితే బాగుంటుందని అనుకుంటు న్నారని తెలిసింది అదేవిషయం రంగా నాన్నగారితో అన్నప్పుడు నాన్నగారు "సరేవీరా" అన్నారు నాన్న గారికి తాను కుదర్చని సంబంధానికి కట్నాలు కానుకు లివ్వటం ఇష్టంలేదనుకుంటాను "అంతగా మధు నిన్ను ప్రేమిస్తే పెళ్లి చేసుకోమను అతనికి చేతకాకపోతే నన్ను చెయ్యమని అతను వచ్చి అడిగితే దివ్యంగా చేస్తాను స్నేహంపేరిట నిన్ను మభ్యపెట్టి పెట్టినప్పుడు నా అనుమతి తీసుకున్నాడా? అప్పుడు నా గౌరవం ఉంచాడా? ఇప్పుడు నేనెందుకు ఉంచాలి. అతను నిన్ను అంతగా కావాలని కోరుకుంటే అతని పెద్దవాళ్లని వచ్చి నాతో మాట్లాడమను" అన్నారు.

మారీ మారని...

నేనేం జవాబు చెప్పలేక ఏడ్చాను

అప్పుడు నాన్నగారు శాంతించి "అతన్ని వచ్చి నేను పద్మని విపరీతంగా ప్రేమించాను ఆమె లేకుండా నేను బ్రతుకలేను కనుక నా మీద దయ తలచి మావాళ్లతో మీరువెళ్లి మాట్లాడండి అన మను ఆ మర్నాడే విశాఖపట్నం వెళ్లాను నీకుచేత నైతే అతన్ని నా దగ్గరకు తీసుకురా నా అనుమానం నువ్వు అతన్ని ప్రేమించినంతగా అతను నిన్ను ప్రేమించలేదని' అన్నారు నాకు మధుమీద నమ్మకం ఉంది అందుకని మధుని "మన సుఖంకోసం వచ్చి నాన్నగారిని చూడమన్నాను" అలా అడగడం తన గౌరవానికి భంగమన్నాడు నాన్నగారు "నేనుచెప్ప లేదా అతను ఏదో తమాషాకి నీతో తిరిగాడు కాని నిన్ను ప్రేమించలేదని" అన్నారు

ఈమగవాళ్ల గౌరవాల మధ్య అభిజాత్యాలమధ్య నా జీవితం నలిగిపోయింది చాలసంది మధ్యతరగతి ఆడపిల్లలలాగానే నా జీవితానికి నేను బాధ్యురాల్ని కాను. ఆశలు పెంచుకోటం నావంతు తుంచటం వాళ్ల వంతు

రంగా - అప్పుడే పద్మమీద రకరకాల ప్రచా రాలు జరిగిపోతున్నాయి పద్మకి, అవతలి వాళ్లను మభ్యపెట్టే కేతప్ప వివాహంకాదు ఆ తరువాత వాళ్లకి నిజం తెలిసినప్పుడు రభస తప్పదు పద్మంటే సానుభూతున్న వ్యక్తైతేతప్ప, పద్మను నేను ప్రేమించలేదు అయినా పద్మ నడత మీద నాకు నమ్మకం ఉంది పద్మకినేను ప్రేమించకపోవడం తప్పుగా కన్పించకపోతే, నేను నచ్చితే, వివాహం చేసుకోడానికి అభ్యంతరంలేదు అందుకే పద్మతో 'నేను, నిన్ను ప్రస్తుతం ప్రేమించడంలేదు నువ్వు నన్ను ప్రేమించడం లేదని తెలుసు నీ కభ్యంతరం లేకపోతే, నేను, నిన్ను పెళ్లిచేసుకుంటాను భర్తగా నిన్ను ప్రేమించగలను నన్ను నువ్వు భర్తగా గౌర వించగలిగితే! మా వాళ్లతోను, మీ నాన్నగారితోను నేను మాట్లాడుతాను ఇది నీమీద జాలికాదు నేను, నా భార్య కి కావాలని కోరుకునే



మా లక్షణాలు నీలో ఉన్నాయి. కనుక నాకభ్యంతరం లేదు కాని నిన్ను ఊహా ప్రపంచంలో తిప్పగల భావాలేమి నాకులేదు నీ ఇష్టం" అని చెప్పాను

పద్మ ముందర ఆశ్చర్యపోయింది ఆమె నాలో ఇంత సాహసం చూసి ఆశ్చర్యపోయిఉంటుంది. తరువాత ఆపేక్షగా చూసింది సమ్మతి తెలిపింది. ఆచూపులు దానివెనకాతల భావాలను చదవ టానికి ప్రయత్నం చెయ్యను

సీతారామయ్య — రంగా, పద్మను చేసుకుం టానని ముందరకి వచ్చినప్పుడు నిజంగా నేను ఆశ్చర్య పోయాను తన తల్లిదండ్రుల్ని ముఖ్యంగా పద్మకి మొగపిల్లలతో తిరిగే అలవాటుందని అపఖ్యాతి వచ్చాక, ఒప్పించ గలిగిన అతనికి నాసమ్మతి తెల్పటం తప్ప ఇంకేమనగలను పద్మ నడిగితే "రంగాకి భార్య నవటం నాఅదృష్టం అనుకుం టాను" అంది రంగాని భాందవుడని ఎగతాళిచేసే పద్మ, జీవితంలో నిజమైన విలువల్ని సరిగ్గా అర్థం చేసుకున్న తరువాత గౌరవించడంనేర్చు రంగా నాకెప్పుడూ ఇష్టమైనవాడే ముఖ్యంగా అతనిధైర్యం నాకు చాలా నచ్చింది అందుకని కట్నంలోను కానుకల్లోను తక్కువచేయకుండా ఘనంగా పెళ్లి చేసాను రంగా, నాకు కట్నం అక్కర్లేదని ఆదర్శాలు వల్లె వేయలేదు ఇచ్చింది పుచ్చుకున్నాడు ఇవ్వనిది అడగలేదు.

ముగింపు

ఈయుగసంధిలో యువకులు తమతోకాకుండా ఇతర్లతో ఆడపిల్లలు స్నేహం చేస్తేదాన్ని పవిత్రం తంగా ఊహించగల స్థితికి పెరగలేదు తను పిల్ల నలుగురిలో తిరగటం తప్పు పట వి తల్లిదండ్రులు తమ ప్రమేయం లేకుండా తమపిల్ల తనకి నచ్చిన వాడిని ప్రేమిస్తే సహించే స్థితిలో లేదు. తమ అనుమతితో తమకళ్లెదురుగా, తమ రక్షణలో రేపు తాము కట్నం ఇవ్వాల్సిన అవసరం లేకుండా ప్రేమిస్తే అభ్యంతరం చూపించటం లేదు "మా అబ్బాయి ఏ అమ్మాయితో తిరిగినా ఏం చేసినా మాకు సంబంధం లేదు మా అబ్బాయికి రావలసిన కట్నం వచ్చి తీరాల్సిందే" అనే మగపిల్లల తల్లి దండ్రులు కన్పిస్తారు

కృష్ణ, పద్మ, మధు, సీతారామయ్య మధుతల్లి దండ్రులు ఈయుగ సంధికి చెందిన మారీ మారని మనుష్యులు మారీ మారని మనుష్యులలో కొందరికి పాతని మార్చి కొత్తని తీసుకురావాలన్న ఉబలాటం ఉన్న తీసుకు రాగల శక్తి సామర్థ్యాలు ఉండవు అందుకని కాలం మారేవరకు రాగలశక్తి సామర్థ్యాలు ఉండవు అందుకని కాలం మా వరకు పాతపద్ధతే అవలంబిస్తే నయం అనుకునే వ్యక్తి రంగా అయితే పాతకి స్వస్తి చెప్పగలశక్తి లటువంటి వాళ్ళకే ఉంది మారిన వాళ్లలోపాటు అంత వేగంగా సంఘం మారదని అందువల్ల కొత్తను బలవంతంగా తీసుకురా ప్రయత్నిస్తే పర్యవసానాలు ప్రమాదంగా ఉండవచ్చునని గుర్తిం చిన వాడు అయితే అవసరం వచ్చినప్పుడు పూర్తిగా మారిన మనిషిగా నిలబడ్డాడు రంగా ●



మల్లన్నమంత్రి మతగురువు

కౌటిల్య

మల్లన్న మంత్రి రాజ్యంలోని అడవిలో కొన్ని పల్లెలు ఉన్నాయి. ఆ పల్లెల్లోని ప్రజలు చాలా అమాయకులు. దక్షిణదేశపు రాజు ఆ పల్లె ప్రజలను ప్రభుత్వం మీద తిరగబడేలాగున చేయాలనుకొంటున్నాడు. అందు నిమిత్తం దక్షిణదేశపు రాజు ఒక గూఢచారిని అక్కడకు పంపించాడు.

ఆ గూఢచారి మతగురువు వేషం వేసికొని పల్లెలకు వెళ్ళాడు. మతం పేరుతో రాజద్రోహాన్ని బోధించడం ప్రారంభించాడు మత గురువు అక్కడ ఉన్న తెలివైన జనులు మత గురువు ప్రచారాన్ని అడ్డగించారు. కాని అత్యధిక సంఖ్యాకులు అమాయకులు కావడం వలన మతగురువు ప్రచారానికి ఆటంకం యేమీ కలగలేదు.

అప్పుడు తెలివైన జనులు కొంతమంది మల్లన్న మంత్రివద్దకు వెళ్ళి, యీ విషయాన్ని తెలియజేశారు. ఆ పరిస్థితిలో తాను చెప్పినా కూడా ప్రజలు వినకపోవచ్చునని మల్లన్న మంత్రి గ్రహించాడు. అందుచేత మత గురువు ప్రవాహాన్ని ఉపాయం ద్వారానే తొలగించా లనుకొన్నాడు మల్లన్న మంత్రి.

పల్లెల్లో మత గురువు ప్రచారం చేస్తున్న సమావేశానికి ఒకసారి మల్లన్న మంత్రి వెళ్ళాడు. మల్లన్న మంత్రి స్వయంగా సభకు రావడం ప్రజలకు ఆశ్చర్యాన్ని కలిగించింది మల్లన్నమంత్రి కూడా తన మతాన్ని అవలంబించబోతున్నాడని మత గురువు సంతోషించాడు. సభలో మత గురువు ఉపన్యాసం అయిపోయిన తరువాత మల్లన్నమంత్రి లేచి యిలాగ ఉపన్యసించాడు.

'ప్రజలారా! ఈ మత గురువులు గొప్పవారు. వీరి మహిమను గురించి నేను చాలా కథలను విన్నాను. వీరు సర్వశక్తి సంపన్నులు. వీరు గత సంవత్సరం ఒక ఊళ్ళో నూరు బస్తాల బియ్యపు అన్నాన్ని ఒక్కరోజులో తిన్నారని విన్నాను. అందుచేత మీరందరూ, వీరి బోధల్ని శ్రద్ధగా వినవలసినదిగా కోరుతున్నాను.'

మల్లన్న మంత్రి కూడా తనను పొగడుతున్నాడని మత గురువు చాలా సంతోషించాడు. మల్లన్న మంత్రి చెప్పిన ప్రతి విషయం నిజమే నన్నట్లుగా అతని ఉపన్యాసం జరిగినంతసేపూ చిరునవ్వుతో తల ఊపాడు మత గురువు తరువాత ప్రజలు ఆ మత గురువును యింకా గౌరవించడం ప్రారంభించారు.

నాలుగైదు రోజులు పోయిన తరువాత మల్లన్న మంత్రి మత గురువు సభకు మళ్ళీ వెళ్ళి యిలాగ అన్నాడు.

'ప్రజలారా! కొద్ది రోజుల్లో ఈ

(6వ పేజీ చూడండి)

కొత్త సీరియల్ ప్రారంభం



భానుమతి హృదయంలో ఆనందం పరిపూర్ణ రూపం దాల్చి నృత్యం చేస్తోందానాడు. మధురభావాలతో నిలువెల్లా విరియబూసిన మాలతీలతలా పులకరించుతోంది. మందహాసకాంతులతో కనులరవిచ్చిన సుమరాజసోయగా న్నొలికిస్తున్నాయి.

ఆ జాబు నెన్నిసార్లు చదివినా తృప్తితీరిడం లేదామెకు.

"తీయని సంబోధన! మృదుమధుర భావాలు. కోమల మనస్తత్వం. గావుంది. మనస్సులోని మధురభావాలన్నీ రమ్యాహర్మ్యాన్ని నిర్మించు కున్నట్లుంది. కోటివీణియ లొక్కమారే మ్రోగినంత సందడితో హృదయం తూలిపోతోంది.

"మళ్లీ చదివితే మరో క్రొత్తభావం ధ్వనిస్తుందే!" ఆలోచనా నిమగ్నమైన ఆమె నేత్రాలు నురాగంతో మెరిసిపోతున్నాయి చదువుతూంటే

"మధురానురాగమయీ!

అనురాగం నిండిన మనస్సుతో బంధించావు నన్ను ఏంజేసుకోవాలనో! చెప్పగూడదా? అంత రహస్యమా!

అమృతంవంటి నీ అనురాగంలో కరిగించి హృదయంలో దాచుకుందామనా? కోరిక! ?

లేక ఆనీ సుందరనయనకాంతిలో విలీన మొనర్చి కన్నులలో నిల్పుకుందామనా? భానూ!

భానూ! మధువు దాచుకున్నావా? అరుణిమ నలదుకున్న నీ అధరాల్లో! మరెందుకంత తీయగావున్నాయి?

రామరామ నాహృదయమంతటా 'భానూ' అన్న రెండక్షరాలే నిండి నిలువనీయనంతగా వూపి వూపి వున్మత్తుణ్ని చేస్తూన్నాయి.

పున్నమినాడు రాబోతూన్న నాకు కానుకగా ఏం కావాలో చెప్పనా?

మరి తప్పక యివ్వాలిసుమా!

మల్లెలు తురుముకొని తెల్లని చీరెలా వెన్నెలకే చెలివై నన్ను నీ హృదయంలో దాచుకొని తియ్యని జోలపాట విన్పించాలి. కనులారా, తనివిదీరా నిన్ను చూడాలని వున్న నాయీ కోరిక జీవితంలో ఒక్కమారయినా తీరితే ఎంత బావుండును?

వుండవా మరి-

మనసున మనసైన-

నీ-

కృష్ణమోహన్'

'అదేమిటలా వ్రాశారు?!! ఇక్కడున్నంతసేపూ నన్నొక్కక్షణం కూడా వదిలి వుండనే లేదుగా! మరీ కళ్లల్లో కళ్లుంచకన్నాయ్! వదిన పిగ్గుల బొమ్మలా ముడుచుకుపోతోంది' అని ఆయనగారి చెల్లెలే పరిహాసమాడింది! మరి! మళ్లీ! ఎంత చిలిపి మనస్సు!! వన్నట! తనవిదీరా చూడాలట! ఇదే మొదటి

మారయినట్లు. చమత్కారంగా వున్నాయి మాటలు నిజంగా ఆయనెక్కడ చూస్తారో అని అణు వణువూ లజ్జా భారంతో ఎక్కడున్నా! ? ఉహూ! ఎక్కడోగాదు—ఆ విశాల హృదయంలో దాక్కోవాలన్పించేది మాధవి పరిహాసోక్తులకు తట్టుకోలేక.

ఆమె ఆలోచనా పరంపరకు అన్న, రవి కాంతుని పిలుపు ఆనకట్ట వేసింది.

గదిలోనికి దారితీస్తున్న అన్నను ఆశ్చర్యంగా చూస్తూ వెంబడించింది.

ఏదైనా రహస్యంగా మాట్లాడవలసి వచ్చినప్పుడు, అతి ప్రధానమైన సంగతి చెప్పాలనుకున్నపుడే అతడు గదిలోకి రమ్మని పిలుస్తాడు

'ఎందుకూ? ఏం చెప్పాలనో? !' ఆమె కనుబొమలు ముడిపడ్డాయి.

'కూర్చోభానూ!—కృష్ణమోహన్ జాబు వ్రాశాడను కుంటాను.'

సమాధానం కోసం నిరీక్షించకుండానే అన్నాడు తిరిగి.

'ఎంతో చాలా చక్కగా వ్రాస్తాడు గదూ! ? అంతేగాదు భామా! ఎంతో శ్రావ్యంగా పాడగలడు.'

భాను చకితురాలయ్యింది.

'నాకీసంగతి తెలియదన్నాయ్! అరే! మరి నాతో చెప్పవేలేదే? !'

'ఎవరూ? కృష్ణమోహనా? ఏదీ అతను మన యింటికి వచ్చింది ఒక్కసారేగా!—కానీ—అతడు ఆగిపోయాడేదో చెప్పబోయి. భానుమతి నేత్రాల్లో ఆశ్చర్యం దోబూచులాడింది అన్నతడబాటు జూపి.

'భానూ!' రవంత విషాదంగా, గంభీరంగా వినదించిందతని స్వరం.

ఆమె నేత్రాలతనివైపే చూస్తూండి పోయాయి.

'నీ సహనం అనంతం. క్షమా గుణం పరిపూర్ణ రూపం దాల్చింది నీలో. అందుకే నీకు—నీకు తెలియ జేయకుండానే మహాపరాధాన్ని జేశాడీ అన్నయ్య.'

భానుమతి కేమీ అర్థమవడం లేదు.

ఏనాడూ పరిహాసానికయినా ప్రశంసల జోలికే బోని అతడీ రోజున ఆమెను ప్రశంసిస్తూంటే విభ్రాంత అయ్యింది.

'అపరాధం! ఏమిటన్నాయ్! ?'—ఎంతో ప్రయత్నంమీద విస్మయాన్నణచి ప్రశ్నించిందామె.

'ఏమిటంటావా? వూ...వుహూ! సందేహ దృష్టితో చెల్లెలివంక చూశాడతడు చెప్పడం మానివేసి.

'ఎందు కింత సంశయంతో వూగిసలాడు తున్నాడన్నయ్య? !'

అనుకున్నదామె మనస్సులో. కానీ అతడు పెదవి కదిపేలోగానే మాటలాగి పోయింది.

రవి కాంతునికీ పరిస్థితి క్రొత్తదేమీ గాదు. భానుమతి ఏనాడూ ఎంతటి క్లిష్ట పరిస్థితుల్లోనూ క్షణికోద్రేకం చూపించదు. ఆతురతతో వూగిసలాడిపోదు. గంభీరత



ఆమె ఏనాడూ వదలదు:

'రేపు కృష్ణ వస్తాడు. అతని ద్వారా నీకొక సంగతి తెలుస్తుంది. దానివలన నీ కత్యంత క్లిష్టమైన సమస్య ఎదురౌతుంది. కాని దాన్ని పరిష్కరించడంలో నీ అన్నయ్య తన జీవితాన్నంతా ధారబోయడానికి వెనుకంజ వేయడు'

'అన్నాయ్! ఆగు! ఒక్క మాట, నా సమస్యా పరిష్కారం నీ జీవితంతో ముడి పడడం నే నిష్టపడను. సరే! కానివ్వు'

రవికాంతుని వదనం వివర్ణమైందా మాటలకు.

ఆమె కంఠంలో ధ్వనించిన స్థిరత్వం అతని హృదయంపై సమ్మెటలా మ్రోగింది.

'నీ యిష్టాయిష్టాలు నన్నేమీ బాధించ లేవులే! సరే! ఆ సంగతి అమ్మకు తెలియ గూడదు.'

విస్మయం నిండుకొచ్చిందామె నేత్రాల్లో.

'కన్నతల్లికి తెలియపరచగూడనంత నిగూఢమూ, జటిలమూ అయిన సమస్య కెదురుగా నన్నెలా నిలబెట్ట గల్గుతున్నావన్నాయ్? ఇలా అంటున్నందు కాగ్రహించకు. నా సందేహాన్ని నివృత్తి చేసుకోవాలని అడిగానంతే.'

'బహుశః అమ్మ మనసు నొచ్చుకుంటుందవేమో నీవన్నది. ఆ విధంగా అమ్మనే నాడైనా నొప్పించానా అన్నాయ్?' అన్నదామె తిరిగి.

'లేదు. కాని చెప్పడం మంచిదని చెప్పాను. మరొక్కమాట. ఈసారి

రాగమయం

కృష్ణతో పాటు నువ్వూ వెళ్ళాలి'

భానుమతి అన్నవైపు చూచింది. కానీ ఏమీ ప్రశ్నించలేదు. అతడు వెళ్ళిపోయాడు. ఆమె అక్కడే నిల్చుండి పోయింది. ఆమె మనస్సు అగాధ సముద్రంలా ఘోష పెడుతోంది.

'రేపు!! చాలా చిత్రంగా వుంది. ఆ రేపు రావడానికింకా కొన్ని గంటలవ్యవధి వుంది. ఆ స్వల్ప వ్యవధి దాటిన తర్వాత ఈ జీవితంలో ఆనందం కొన్ని సమస్యలతో ప్రవేశిస్తుందన్నమాట' అనుకున్నదామె లోలోన

'భానూ! మంచినీళ్ళిచ్చిపోమ్మా!' తల్లి పిలుపు విని వెళ్ళి మంచినీటిగ్లాసు ముందర వుంచుతూ ఆ పవిత్రమూర్తి వంక చూసి అనుకున్నదామె మనస్సులో.

'అమ్మా! నీకు చెప్పకుండా యీ నీ భాను ఒక రహస్యం దాచుకోవాలిక. దీనివలన నీపట్ల నాకున్న గౌరవానురాగాలింకా యినుమడించుతాయేగానీ అణుమాత్రంకూడా తరగవని చేతులెత్తి నమస్కరిస్తూ చెప్ప గలనమ్మా!'

ఆ ఎదురుచూస్తున్న రేపురానే వచ్చింది. సంధ్యాకాంతులతో లోకం వెలిగి పోతోంది.

వెన్నెలకన్నా స్వచ్ఛంగా మెరిసిపోతోంది భానుమతి సౌందర్యం. యౌవన స్నిగ్ధ గాంభీర్యంతో ఆమె శిశిరధౌత పద్మంలా వుంది.

'భానూ! భానూ! కృష్ణ వచ్చాడు' అన్న పిలుపు ఆమెలో పులకరింతలు రేపింది.

ఎదురుగా వెళ్ళింది.

'అరే! మాధవి కూడా వచ్చింది' అనుకున్నదామె మనస్సు అప్రయత్నంగానే.

'రండి మాధవీ! బండి చాలా ఆలస్యమైందనుకుంటాను' అంటూ ఆప్యాయంగా ఆడపడుచు చేయిపుచ్చుకుని తోడుగా నడిచింది.

'అవును భానూ! ఆ రైలు నాలాగా క్రొత్త పెళ్ళికొడుకుకాదుగా తొందరగా రావాలని ఆరాటపడ్డానికి' అన్నాడు కృష్ణమోహన్.

అందరూ నవ్వారామాటలకు.

భర్తనే చూడబోయిన భానుమతి నేత్రాలు సిగ్గుతో వాలిపోయాయి.

స్నానపానాదులు ముగిశాయి. మాధవి వచ్చినప్పటినుంచి ఒకటేమాటలు. భానుమతిని పరిహాసోక్తులతో కవ్వించుతోంది.

'ఊ! సరే! మాధవీ! ఆడపడుచు అర్ధము గుడన్నట్లు నిన్నుకూడా ముడేశారేమిటి నా కొంగుకు?' అన్నది భానుమతి హాస్యంగా.

'అందుకేగా మరి రావడం. లేకుంటే ఈ మహారాణిగారి అందాన్ని ఆస్వాదించి ఆరాధకురాలినవ్వాలనిగాదు భానుమతీదేవి!'

'ప్చ! ప్చ! ఎంత కష్టం వచ్చింది మీకు?' జాలి నభినయించింది భానుమతి మందహాసంచేస్తూ.

'వదినా! మరి...'

'చిత్తం! ఏమని సెలవిత్తురు! నాధా!' అని భానుమతి ఆమెముందు తలవంచి నిలబడింది వినమ్రంగా.

'ఫో! వదినా!'


'పోనా? సరి. మీ ఆనతి నా కవశ్యాచరణీయం!' ఆమె వెళ్ళబోయింది.

'ఆ! ఆ! వదినా! ఆగు' అంటూ భానుమతిని పట్టుకుని కూర్చోబెట్టింది మాధవి. ఆమె ఒడిలో వాలిపోయి కనులలో కనులుంచి అన్నది.

'వదినా! మల్లెపూలేవి? మరిచావా అన్నయ్య కోరిక!'

భానుమతి, ఆడపడుచువంక విచిత్రంగా చూసింది.

'మీ మధ్య దాపరికాలే లేవా మాధవీ?'



'అన్నా చెల్లెళ్ల మధ్య దాపరికాలుండవలసిన అవసరమెందుకు వదినా? అన్నయ్య మనస్సులో నాకు తెలియని భావమంటూ ఒక్కటి కూడా వుండదు. ఈ మాధవి హృదయం అన్నకు తెలియకుండా ఒక్క అక్షరమైనా దాచుకోలేదు.' అన్నదామె ఒడిలో నుంచి లేచి మోకాళ్ల మీద తల ఆన్చి భానుమతి వంక నిశితంగా చూస్తూ.

'ఎల్లప్పుడూ యిదే ఆత్మీయత మీ యిరువురి మధ్యా వుండాలని నా అభిలాష' అన్నది భానుమతి.

'అలా వుంచగల శక్తి నీలోనే వుందాం మరి' క్షణమాత్రం ఆగి తిరిగి అన్నదామె.

'వదినా! అన్నయ్య ఆశాజీవి. ఏమాత్రం అనాదరణ కన్పించినా భరించలేడు.'

రాగమయి

ఏదో పదానికిది వుపోద్ఘాతమని గ్రహించింది భానుమతి.

'ఒకరి మనస్సునేనాడూ నీ వదిన నొప్పించలేదు మాధవీ! అయినా భర్త వెలా అనుకుంటే అలా చేయగలమనుకున్నావ్?! నా హృదయాన్ని ఆయనకు సమర్పించు కొన్నాను ప్రతిగా వారినే పూర్తిగా స్వీకరించాను'

'అన్నయ్య ధన్యుడు వదినా! సరే! ఒక మాట. అన్నయ్య యీరోజేం చెప్పినా కాదనగూడదు'

'ఏం దాగుడుమూతలాడుతున్నారు ఏదైనా' చెప్పదలచుకున్నది సూటిగా చెప్పటం మంచిది మాధవీ!'

'అలాగే! పద! అన్నయ్యే చెబుతాడు' అంటూ లేచి మాధవి, భానుమతిని కృష్ణ దగ్గరకు తీసికొని వెళ్లి కూర్చో బెట్టింది.

'వదినా! నీ హృదయం నిండుగా అమృతమే ప్రవహిస్తోందని అన్నయ్యకు తెలియ చెప్పు' అని వెంటనే నిష్క్రమించింది మాధవి.

భానుమతి ఆమె మాటల్లోని అంతరార్థాన్ని గ్రహించింది.

'భానూ! మల్లెపూలెందుకని వుంచు కోలేదు?'

'మీరే స్వయంగావుంచాలని దాచు కున్నాను' అన్నదామె.

'అయితే యిలా యివ్వు భానూ!' చేయి చాచాడతను లేచివెళ్లి మంచంమీద కూర్చుని—

'అదిగో! మీ ప్రక్కనే వుంది మాల.'

'భానూ! నేలికివ్వాలి. దూరంగావుంటే ఎలా వుంచను?'

నిశ్శబ్దంగా లేచి వెళ్లి ప్రక్కనే కూర్చుందామె.

'ఏం! భానూ! యింకా సిగ్గుపోలేదూ!'

భానుమతి పెదవులపై చిరునవ్వు మెరిసింది తల వాల్చి వచ్చింది చూడ నిమ్మని

'అరె! వచ్చావా! అమ్మ దొంగా! ఏది యీలా యివ్వు మల్లెల్ని' అన్నాడతడు.

'ఇదిగో. పెట్టండి!' తలవంచుకున్న దామె పూలచెండు నతని ముందుంచి.

రెండు నిమిషాలలోనే స్ఫురించింది, అతడు పూలు పెడుతున్నాడేమోనని.

'భానూ!'

అతడామె వీపుమీద వాలిపోయి భారంగా నిట్టూర్చాడు.

'అబ్బా! భగవాన్!' ఆవేదనాపూర్ణ మైన స్వరం విని ఆమె ఉలిక్కిపడి భర్త వైపుకు తిరిగింది.

'అరే! ఏమయింది? తల భారంగా వుందా?' అన్నదామె అతని తలను పట్టుకుని.

'లేదు భానూ! నాకేదీ భారంగా లేదు. కాని...కానీ నీపైనే మహాభారం పడ బోతున్నదని చెప్పలేకపోతున్నాను' అన్నా డతడు పసిబిడ్డలా ఆమె గుండెల కదుముక్కు పోయి.

'భానూ! నన్నిలాగే ఎల్లప్పుడూ భరించ గలవా? లేక ఎప్పుడైనా విసిగి నన్ను నీ హృదయాన్నుంచి విసిరిపారేస్తావా?'

చేత్తో అతని నోరు మూసి అన్నదామె

'అలా జరిగేది యీ నీ భానుమతి యీలోకాన్నుంచి నిష్క్రమించిననాడే.'

'ఏమో!......వూ......భానూ! ... . ఇలాగేవుండు రెండుక్షణాలు' అతని వుచ్ఛ్వాస నిశ్వాసాలు అతివేగంగావున్నాయి.

'మల్లెపూలెందుకు పెట్టలేకపోయాను భానుమతీ?'

'మీమనస్సులో ఏదో ఒక సమస్య మిమ్మల్ని తీవ్రంగా కలవర పరుస్తుందను కుంటాను.'

'కాదు. భానుమతి! కాదు. నేను... నేను గ్రుడ్డివాణ్ణి'

అంటే......అం......

అంతే. ఆపైన ఆమె మరొక్క శబ్దం కూడా వినదలచనట్లు అతడి ముఖాన్ని గాఢంగా తన గుండెల కదుముకుంది కదలడానిక్కూడా వీలులేనంతగా.

'ఇలాగేవుండిపోండి. ఇంకేమీ మాట్లాడ వద్దు.'

ఆ స్వరంలో బాధలేదు. భయంలేదు నిరాశ విన్పించలేదు. తడబాటు ధ్వనించ లేదు. కానీ సహజమృదుత్వాన్ని కోల్పోయి నీరసంగా విన్పించింది.

చేతులు మంచుగడ్డల్లా చల్లగ మారి పొయ్యాయి.

భర్త తలపైన తన ముఖాన్నుంచు

కాని కళ్ళు గట్టిగా మూసుకొని స్థాణువై పోయిందెంతో సేపు.

'ఇప్పుడు నన్ను ప్రేమించగలవా భానుమతీ?'

ఆమె కౌగిలినుంచి విడివడి ప్రశ్నించాడతడు.

'కళ్ళ అందమూ కాళ్ళసొగసూ చూసి ఆకర్షింపబడడం ప్రేమగాదు. వ్యామోహం అవుతుంది. ఆ వ్యామోహానికి మీ భానుమతిలో చోటులేదు' అన్నదామె తలలో మల్లెలు తురుముకుంటూ.

పెద్ద తుఫాను తాకిడికి అల్లకల్లోలమై, ఆ తుఫాను విజృంభణ శాంతించిన తర్వాత యధాస్థితికి వచ్చిన సముద్రంలా వున్నదామె హృదయం.

'దీనికింతగా భయపెట్టారెందుకందరూ ఏకమై?'

'భానూ! నువ్వేనా మాట్లాడుతున్నది!' విభ్రాంతుడయ్యాడతడు.

'అవును. మీ భానే మాట్లాడుతోంది. కళ్ళు కన్పించనంత మాత్రాన ప్రేమా ర్పులు గాకుండాపోరు.'

'నువ్వు ... నువ్వు దేవతామూర్తివి ... భానూ!' అనురాగపూర్ణమైన అతని స్వరం మధురాతి మధురంగా ధ్వనించింది.

'నేననుకున్నాను. ఈ సంగతి చెప్పగానే కొయ్యబారి పోతుంది. ఎంతోసేపటికి తేరుకుని గుండెలు బ్రద్దలయ్యేట్లు ఏడుస్తుంది–'

'నా ముఖం కూడా చూడదు — అని కూడా అనుకుంటారు గదూ?' అన్నదామె భర్త సంభాషణను మధ్యలోనే త్రుంచేసి.

'సరే! యింతకూ మన ప్రయాణమెప్పుడు?' విషయం మార్చివేసింది.

'నివెప్పుడంటే అప్పుడే. భానూ! అన్యాయం జరిగిందిగదూ?'

'మీ రింతగా బాధపడతారెందుకు? నాకేమీ అన్యాయం జరగలేదు. భగవంతుని సాక్షిగా చెబుతున్నాను. నాక్కావలసినదే లభ్యమయింది. ఈ ఒక్క లోపం వలన మీరు పరిపూర్ణంగా నావారయ్యారు.'

'ఊ! మరి వెన్నెలలా అలంకరించుకోమన్నారేమో! ఏం జేసుకుంటారిపుడీ భానుమతిని' అనురాగభరితంగా వినదించిందామె కంఠం.

'హృదయంలో దాచుకుంటే ?'

'కాదనలేను'

'కౌగిలిలో బందీగా వుంటే.'

'పరమానందం.'

'కానీ యీ అభాగ్యుడికంత అదృష్టం ఏది భానూ? నిన్నుకూడా బంధించి నేనే మైపోను?' ఆవేదన పెల్లుబికిందతని స్వరంలో.

భానుమతి మౌనంగా వుండిపోయింది. అతని దుఃఖం మాట్లాడితే మరింత అధికమౌతుందని గ్రహించి—

'ఎంతో అందంగా వుంటావట కన్నుల నిండుగా నవ్వుతో సన్నని, ఎర్రని పెదవులతో పువ్వుల దర్బారులో వికసిత పద్మంలా వుంటావట. ఏం లాభం? ఈ జీవితంతో ఈ అంధుడికి ఆ అందం కళ్ళబడదు గదా!' నిరాశగా నిట్టూర్చాడతడు.

కొంచెంసేపు నిశ్శబ్దంగా వుండిపోయాడు.

'విచిత్రంగావుంది గదూ భానూ ! ? అసలు నష్టపోయింది నువ్వు. విలపించి



విలపించి కృంగిపోవలసింది నువ్వు.' 'కాని అలాగే నేనే చేస్తున్నాను. ఇంకా నిన్నెవరు ఎలా ఓదార్చగలరు? నీ దుఃఖాన్ని ఉపశమింపజేయడం ఎవ్వరివలనా గాదేమో.'

భానుమతి చిన్నగా నిట్టూర్చింది.

'మౌనంతో దుఃఖభారాన్ని సహించగల వాళ్ళకు ఆత్మనిగ్రహం అలవడుతుంది. ఆ దే పాటిస్తున్నాననుకుంటాను. ఏం? భానూ!'

'నిద్ర ముంచుకొస్తోంది. కాస్త పడుకో నివ్వండి' అంటూ అతని గుండెలపై తల ఆనించి కళ్ళు మూసికొందామె.

భానుమతి తల్లి రాజలక్ష్మమ్మగారి దగ్గరకెళ్ళి పదుకుంది. రెండు గంటలకు మెలకువ వచ్చినా రూఢమైన రాజ్యలక్ష్మమ్మగారికి మెలుకువచ్చింది.

లేచిబోయేసరికి ప్రక్కన ఎవరో కదులుతున్నట్లనిపించి చేతితో తడిమి చూసింది. చేతికి తడ తగిలింది మనిలా చూసిందామె.

'ఏమిటీ భానూ! నువ్వా తల్లీ! ఏడుస్తున్నావెందుకమ్మా?' కన్నీటని తుడిచిందామె.

భానుమతి మాట్లాడలేక పోయింది. దుఃఖాన్ని గొంతులోనే వుంచింది పైకి రాకుండా.

'పిచ్చి తల్లీ! క్రొత్తలో యిలాగే వుంటుంది. మరీ సున్నితమైన మనస్సు. నిన్ను అనుగ్రహిస్తాడు ఆ భగవంతుడు' భానుమతి మరింత గాఢంగా అలుముకుపోయింది తల్లిని. రాజ్యలక్ష్మమ్మగారు కుమార్తె ముఖాన్ని దగ్గరగా తీసుకొని ఆప్యాయంగా ముద్దుపెట్టుకొంది నుదుటిపైన.

మమతాపూర్ణమైన ఆ మాతృమూర్తి పరిష్వంగంలో తననుతాను మరచి వివశలా వుండిపోయింది.

'చాలా కఠినంగా శిక్షించాడమ్మా భగవంతుడు నీ భానుమతిని. శిక్షవింటే నీ హృదయం పగిలిపోతుందేమో. ఇంత దుఃఖాన్ని మౌనంగానే భరించాలి. కలలో కూడా వూహించి వుండవమ్మా నీ భాను యింతఘోరంగా, నిర్దాక్షిణ్యంగా శిక్షించబడుతుందని' తల్లిని కౌగిలించుకుని నిశ్శబ్దంగా రోదించిందామె.

(ఇంకా ఉంది)

రచయితలకు మనవి

మా కార్యాలయం చేరే ప్రతిరచనతోనూ దానిరచయిత గాని, రచయిత్రిగాని అది తమ స్వంతరచనేననీ, దేనికీ అనుకరణ కాదనీ హామీ వ్రాసి పంపాలి. ఇటువంటి హామీ లేని రచనలను ప్రచురణకి స్వీకరించలేము.

సంపాదకుడు
ఆంధ్రసచిత్రవారపత్రిక

వారఫలం

7-6-1968 శుక్రవారం మొదలు 13-6-1968 గురువారం వరకు

మేషం భాగస్వాములతో కలిసిచేసే వ్యాపారాలు బాగా ఉంటాయి రావలసిన డబ్బు సమయానికి అందుతుంది వారం మధ్యలో అన్ని వ్యవహారాల్లోను చికాకులు యేర్పడతాయి సాహసముతో కూడిన వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం తగదు

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది సంతోషకరమైన వార్తలను వింటారు

వృషభం మీకు యిష్టం లేకపోయినా, యితరుల వ్యవహారాల్లో జోక్యం చేసికోవలసివస్తుంది వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు వారం ఆఖరులో అనుకోని చికాకులకు గురి కాగలరు ఉద్యోగంలో ఎవరినీ విశేషంగా నమ్మడం తగదు

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉండదు అలంకార వస్తువులు కొంటారు

మిథునం ప్రయత్నించిన పనులకు ఆటంకాలు, అనుకోని పనులు నెరవేరడంవంటి సంఘటనలు జరుగుతాయి వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది సాటివారితో మాట పట్టింపులు తగవు

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో అధిక వ్యయం జరుగుతుంది బంధుమిత్రులను కల్సుకొంటారు

కర్కాటకం కొన్ని వ్యవహారాల్లో మీ మంచి తనమే మీకు యిబ్బందిని కలిగిస్తుంది సాహసముతో కూడిన వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి ప్రయాణాలు శ్రమమీద ఫలిస్తాయి రాజకీయ వ్యవహారాల్లో ప్రతిపక్షాల సంచలనం పెరుగుతుంది

స్త్రీలకు—దైవ కార్యాలు నెరవేరుతాయి సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి

సింహం ఇదివరకు యేవో కారణాలవలన ఆగిపోయిన వ్యవహారాలను యిప్పుడు పూర్తి చేయగలరు వృత్తిలో అనుకూల వార్తలను వింటారు ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు ఉద్యోగంలో గౌరవ ప్రాబల్యాలు బాగా ఉంటాయి

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు

కన్య భాగస్వాములతో కలసిచేసే వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి వృత్తిరీత్యాచేసే ప్రయాణాలు శ్రమమీద ఫలిస్తాయి స్థిరాస్థి వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. రాజకీయ వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగాఉంటాయి సంతోషకరమైన వార్తలను వింటారు

తుల. వృత్తి వ్యాపారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది సాహసముతో కూడిన వ్యవహారాలు వారం ఆఖరులో లాభించగలవు

స్త్రీలకు—ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. అలంకార వస్తువులు కొంటారు

వృశ్చికం వ్యాపారంలో ఎవరిని విశేషంగా నమ్మడం తగదు సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది వారం మధ్యలో అనుకూల పరిస్థితి ఏర్పడుతుంది వ్యాపారంలో ఆదాయం బాగా ఉంటుంది సాటివారిలో గౌరవం లభిస్తుంది.

స్త్రీలకు—అధిక వ్యయం జరుగుతుంది వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు

ధనుస్సు వృత్తిలో మీరు యిదివరకు చేసిన ప్రయత్నాలు ఫలిస్తాయి సమయానికి యేదో ఒకవిధంగా డబ్బు చేతికి వస్తుంది వారం మధ్యలో అన్ని వ్యవహారాల్లోను చికాకులు యేర్పడతాయి. మీ తాలూకు వస్తువులుపోయే ప్రమాదంఉంది

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది దైవ కార్యాలు నెరవేరతాయి

మకరం వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా నెరవేరతాయి ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది కొన్ని వ్యవహారాల్లో అధిక వ్యయం జరగడంవలన ఆర్థికంగా ఒత్తిడి వస్తుంది సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది

స్త్రీలకు—పుణ్యకార్యాలు చేస్తారు నూతన విషయాలను తెల్సుకొంటారు


కుంభం ఇదివరకు మీకు ఆందోళన కలిగించిన వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు సాహసముతో కూడిన వ్యవహారాలు లాభించగలవు సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది

స్త్రీలకు—కుటుంబ కార్యక్రమాలకుమార్పులు వస్తాయి బంధువులకు సహాయం చేస్తారు

మీనం వారం ప్రారంభంలోనే వృత్తి వ్యాపారాల్లో చికాకులు యేర్పడి తరువాత సర్దుకొంటాయి వృత్తిలో ఎవరినీ విశేషంగా నమ్మడంతగదు. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరతాయి.

స్త్రీలకు—ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. అనుకూల వార్తలను వింటారు

—మహేష్ ●



రైలు ప్రయాణము

పెమ్మరాజు భరతభూషన్

గడియారం నాలుగ్గంటలు కొట్టింది అప్పుడే రావుగారు నిద్రలేచారు. ఎదురింట్లో మునసబ్‌గారమ్మాయి సంగీత సాధన చేస్తోంది. క్రిందిభాగంలో రేడియోలో పాటలు వస్తున్నాయి వేణా దానికి తగ్గట్లు భరతనాట్యం చేస్తున్నాడు. రావుగారు సిగరెట్టు కాల్చుకుంటూ టేబిల్‌మీద పడివున్నకవరు తీసి చదవటంలో నిమగ్నులయ్యారు ఉత్తరం చదువుతున్నకొలది ఆయన మొహంలో రకరకాల భావాలు నాట్యం చేయసాగాయి ఉత్తరం పూర్తి చేయగానే ఆయన ముఖం ఆనందంతో విప్పారింది. ఇన్నాళ్లకు తన జన్మ సార్థకం అవబోతూవుంది తనకు తగిన అవకాశం లభించిందని తృప్తిగా ఊపిరిపీల్చుకున్నారు. భార్య కాంతమ్మగారు కాఫీతో ప్రవేశించి ఊహాలోకంలో విహరిస్తున్న రావుగార్ని పరిశీలిస్తూ వుండిపోయారు. ఆ వుత్తరం ఏమిటి, ఎక్కడ నుండి వచ్చింది అన్నదే కాంతమ్మగారి కెదురైన సమస్య.

'ఏమండీ' అని ఆవిడే పలుకరించారు నిశ్శబ్దాన్ని భంగపరుస్తూ.

'ఆ' అన్నారు రావుగారు.

'కాఫీ తీసికోండి' అన్నది కాంతమ్మగారు రావుగారు కాఫీ తీసికుంటూ ఉత్తరం ఆమెకు చూపిస్తూ 'చూశావా! కాంతం. పట్నంనుండి పిలుపు వచ్చింది ఇన్నాళ్లకు నాకు తగిన అవకాశం లభించింది'

'ఆ' అన్నారు కాంతమ్మగారు ప్రత్యేకత ఏదిలేనట్లుగా.

'అదికాదు కాంతం.'

'ఇది మీకు మామూలేకదా'

నీవు అనుకున్నంత మామూలు సభకాదు ఇది కాంతం. ఆ సభలన్నీ ఒకఎత్తు ఇది ఒక్కటీ ఒకఎత్తు· దేశవిదేశ ప్రతినిధుల మధ్య 'భారతీయ సంస్కృతి' అన్న అంశం మీద ఉపన్యసించడం అంటే మామూలు కాదు.

'ఆ! ఏం సభలెద్దురూ! వడ్లగింజలో బియ్యపుగింజ' అన్నారు కాంతమ్మగారు.

'అలా అనకు మరి. ఈ సభలన్నీ మన కేంద్రప్రభుత్వం ఆధ్వర్యమున జరుగుతాయి.'

'అవున్లెండి అయినా ఆ గొడవలన్నీ నాకు తెలియవు' అన్నారు కాంతమ్మగారు.

'ఇదంతా నీ అదృష్టం కాంతం.'

'ఇది చాల బాగుంది. సభకువెళ్లేది మీరు. సన్మానాలు పొందేది మీరు. మధ్యనా అదృష్టం ఏమిటి' అన్నారు కాంతమ్మగారు నవ్వుతూ;

'నీకు చాలసార్లు చెప్పాను. మగవాని భవిష్యత్తుకు, ఆడదానికి చాలదగ్గర సంబంధం వున్నదని' అన్నారు రావుగారు. ఈమాటలు రావుగారు చాలసార్లు అనడం తను వినడం పరిపాటి. ఆమె నవ్వుకుంటూ ఇంట్లోకి వెళ్లిపోయారు.

రావుగార్కి మొదటినుండి సాహిత్యమంటే మమకారం ఎక్కువ చిన్ననాటి నుండి సాహిత్యాన్ని మథించి చాల కృషి చేశారు ఇంటర్‌మిడియట్‌లో తెలుగులో చక్కని మార్కులు వచ్చినందుకు, ఆంధ్ర విశ్వవిద్యాలయం బంగారు పతకంతో సన్మానించారు. యం. ఏ. పూర్తిచేసి ప్రాచ్యకళాశాలలో తెలుగు ఉపన్యాసకులుగా చేరారు. ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తూ, శక్తి వంచన లేకుండా భాషాసేవ చేశారు. ఎన్నో గ్రంథాలు కావ్య విమర్శలు వ్రాసి పెద్దల ఆశీస్సులు పొందారు. సన్మానాలు ఎన్నో జరిగాయి.

రైలుప్రయాణం

ఈ వుత్తరం రావుగార్ని ఆనంద భరితుణ్ణి చేసింది తన కర్తవ్యం తెలుసుకున్న రావుగారు ఉపన్యాసం తయారు చేసుకోవటాన్కి ఉపక్రమించారు.

అజ్ఞానాంధకారంలో కొట్టుమిట్టాడే ఏదేశాలకు విజ్ఞానాన్ని ప్రసాదించిన తనదేశం, భరతభూమి సకల కళలకు పుట్టినిల్లు. సత్యాహింసలు బోధించిన గాంధీ బుద్ధుల గన్నదీ తల్లి. సస్యశ్యామలమైన పాడి పంటలతో నిత్యకళ్యాణం పచ్చతోరణంగా అలరారింది. ధర్మసంస్థాపనార్థం ఎన్నో త్యాగాలు చేసిన షట్చక్రవర్తుల మాతృదేవి. సిగపువ్వంటి కాశ్మీరము మొదలు ఉదధి ఉదకాలతో పునీతమయ్యే కన్యాకుమారివరకు వివిధ అందాలతో విలసిల్లే నిత్యసుమంగళి మనతల్లి. పరోపకార పరీణతకు కన్నకొడుకునే బలిపీఠానికి పంపిన కుంతివంటి పతివ్రతల జన్మభూమి గంగా, గోదావరి నిత్యం ప్రవహించేది ఈ కర్మభూమిలోనే గోమాతకు పూజలందిస్తూ ప్రపంచానికి భూతదయను చాటిన ఆదర్శమూర్తి, సకల మత సమతాభావాన్ని సరిజూపి, సరిదిద్దిన సామరస్యమూర్తి, రాజ్యభారంతోపాటు సాహిత్య భారాన్నిమోసిన ఆంధ్ర భోజుడు, శిల్పకళను పోషించిన పల్లవ, చోళ చక్రవర్తులు, సంగీతానికి మెరుగులు దిద్దిన రఘునాథ రాయలు, చిత్రకళకు పేరుగాంచిన అజంతా ఎల్లోరా గుహల నిర్మాతలు మొదలుగాగల మహామహులగన్న కళామతల్లి. అనంతమైన భారతీయ సంస్కృతీ వికాసాన్ని అడుగడుగునా వీక్షిస్తూ గత చరిత్రను పునరావలోకించుకుంటూ వుండిపోయారు రావుగారు

పట్నం వెళ్ళవలసిన రోజు దగ్గర పడింది రావుగారు ప్రయాణ సన్నాహాలు ప్రారంభించారు ఎన్నోరాత్రులు శ్రమించి తయారుచేసిన తన ఉపన్యాసాన్ని చూసి రావుగారు తృప్తిగా ఊపిరి పీల్చుకున్నారు ప్రయాణానికి ముందురోజున కాలేజీలో అధ్యాపక వర్గం, విద్యార్థి బృందం ఘనంగా రావుగార్కి వీడ్కోలు యిచ్చారు వారి ఆదరణకు ప్రోత్సాహానికి రావుగారు ముగ్ధుడయ్యాడు.

'మాష్టారు! మనకాలేజి పరువునిలపాలి మీ ఉపన్యాసం దేశ విదేశ ప్రతినిధుల చెవుల్లో మారుమ్రోగాలి మనదేశ సంస్కృతి వారికి హృద్యమంగా వినిపించాలి ' అన్న విద్యార్థి నాయకుని ఆశావేశాలు రావుగారిలో దృఢ దీక్షను స్థిర పరచగా గంభీరంగా బండిలో ప్రవేశించారు మరునాటి సాయంత్రం రావుగారు.

బండి నెమ్మదిగా నడక సాగించింది. దూరమవుతున్న ఆప్తుల్నిచూస్తూ రావుగారు కొన్ని సెకన్లు ద్వారం దగ్గర నిలబడిపోయారు. బండివేగం అందుకున్నది పొగతోబాటు వచ్చిన కొన్ని బొగ్గు కణములు రావుగారి కంట్లో పడ్డాయి కళ్ళు నులుముకుంటూ వెళ్ళి తన స్థానంలో కూర్చున్నారు రావుగారు. వెళ్ళండి పట్నంలో తన ఉపన్యాసం. ఉపన్యాస ప్రతిని చేతికి తీసికొన్నారు. నెమ్మదిగా చదవటం ప్రారంభించారు ప్రతి విషయాన్ని విమర్శనా దృష్టితో చూస్తూ పరిశీలించ సాగారు బ్రహ్మాండమైన ఉపన్యాస వేదిక, దేశ విదేశ ప్రతినిధులు ఆశ్చర్యంతో ఆనందంతో తమ హర్షాన్ని వెలిబుచ్చుతూ రావుగారి ఉపన్యాసాన్ని వింటున్నారు పత్రికా విలేఖరులు అనర్గళ వాక్ ధోరణికి అబ్బురపడుతూ విషయాన్ని చకచకా వ్రాసుకుపోతూ వున్నారు. కెమేరాలు క్లిక్‌మన్నాయి ఉపన్యాసం అనంతరం ఎందరో తనను అభినందించడం జరిగింది సంస్కృతిని కండ్లకు కట్టినట్లు చిత్రించిన నీజన్మ సార్థకం, అన్నారు పెద్దలు రావుగారు తన కృషి ఫలించిందని మనస్ఫూర్తిగా తృప్తిపడ్డారు బండి కుదుపుతో ఆగడం, రావుగారు ఊహాలోకం నుండి బయట పడటం ఒక్కసారి జరిగాయి

బండి ఏదోస్టేషన్లో ఆగింది ఇద్దరు వ్యక్తులు బండిలో ప్రవేశించారు రావుగారు తన బర్తుపైకి వెళ్ళి విశ్రాంతి తీసికో సాగారు

'మరి మంత్రిగార్ని చూశారా? రామయ్యగారు' అన్నాడు ఆ యిద్దరిలో ఒకరు


'వెళ్ళింది వారికోసమేగా కోటయ్యగారు' అన్నాడు రామయ్య

'విశేషం ఉన్నదన్నమాట' అన్నాడు కోటయ్య అదో మాదిరిగా

'ఆ! ఏం విశేషం లెద్దురూ మామరదలుంది చూశారు ఆవిడ భర్త చిన్న తనంలోనే మరణించడం జరిగింది అప్పటి నుండి ఆమె బాధ్యత, ఆమె కుమారుని బాధ్యత నానెత్తిన పడింది అనకూడదుగాని పిల్లవాడు బుద్ధిలో బృహస్పతి నెమ్మదిగా బి ఎ దాక చెప్పించాం ఏదో మంత్రిగారి పుణ్యమా అని ఒక చిన్న ఉద్యోగం కూడా వేయించాం '

'అయితే కోటలో పాగా వేశారన్నమాట' అన్నాడు కోటయ్య

'వేసినట్టే వుంది మొన్నీ మధ్యనే టెలిగ్రాం లాంటి వుత్తరం వ్రాశాడు.'



'ఏదైనా ప్రమోషన్ సంగతా?'

'అయ్యోరామ! అసలు మొదటికే మోసమండీ'

'అంటే ఏమైనా' అన్నారు కోటయ్య పాలోచనగా

'అబ్బెబ్బే మావాడికి అవేం లేవండీ' అన్నాడు రామయ్య ఆర్థం లేని కంగారుతో

'మరి అంత అర్జంటు పుత్తరం ఏమిటి?'

'ఏముంది కోటయ్యగారు ఈ పది పర్సెంటు కట్‌లో మావాడికి తప్పేట్లు లేదు' అన్నాడు రామయ్య.

'ఇతగాడు జూనియరా?'

'అందుకే కదండి మంత్రిగారిని. .'

ఈ సంభాషణ రావుగారి మనస్సులో రకరకాల ఆలోచనలు రేపింది ఒక్కసారిగా ఆయన ముఖం బొమ్మ ముడిపడింది అయినా వారి సంభాషణ ఆగలేదు

'మరి మీ అబ్బాయి చదువు పూర్తయిందా? కోటయ్యగారు' అన్నాడు రామయ్య

'మొన్ననే బి ఎ. పరీక్ష వ్రాశాడు' అన్నాడు కోటయ్య.

'అదంతా విశాఖపట్నం వ్యవహారంగా' అన్నాడు రామయ్య.

'అదేమీ లేదనుకోండి. రాజధానిలో మావాడికేదో మనువుందంటే చూదామని వెళ్లివస్తున్నా' అన్నాడు కోటయ్య తప్పించే ధోరణిలో.

రైలుప్రయాణం

కోటయ్య చెప్పింది పూర్తిగా అబద్ధమన్న సంగతి రామయ్యకు బాగా తెలుసు. పైపెచ్చు సంగతికూడా పూర్తిగా తెలుసు తను గోప్యంగావుండి ఎదుటివారిని అల్లరి పెట్టే స్వభావం కోటయ్యది రాజధాని ప్రయాణమర్మమేమిటో బయటపెట్టేటట్టు ఒక్క చురక అంటించి మాస్తాను, అనుకున్నారు రామయ్య తనలో.

'ఏం పరీక్షలు, ఏం చదువులెండి రానురాను క్రమశిక్షణకూడా లోపించిపోతూ వున్నది కాకుంటే ఏమిటండీ కాలేజి ప్రిన్సిపాల్‌ని విద్యార్థికొట్టడం అంటే? పశుత్వంకాక' అన్నాడు రామయ్య

'ఏమిటేమిటి' అన్నాడు కోటయ్య తెల్లబడ్డ ముఖానికి రంగులు పులుముకుంటూ ఏమీ ఎరగనట్లు.

'ఏముంది పలుకుబడండీ పలుకుబడి' అంటూ రామయ్య చిలువలు పలువలు కల్పించి చెప్పాడు. పాపం కోటయ్య పరిస్థితి వర్ణనాతీతం.

ఈ ప్రత్యేక సంభాషణ ఎవ్వరికోసం ఊహించలేని అమాయకుడుకాదు కోటయ్య అయినా యిదంతా తనకు సంబంధించనిది అన్నట్లుగా నటించడం తన విధిగా గుర్తించాడు కోటయ్య

'ఎందుకు కొట్టారుట' అన్నాడు కోటయ్య సాధ్యమైనంతవరకు అమాయకత నటిస్తూ

'చదివి ఛస్తేగా మార్కులు రావటానికి అవి రానూ లేదు. పరీక్షకు పంపలేదు' అన్నాడు వెటకరంగా రామయ్య


కోటయ్య మింగలేని, కక్కలేని స్థితిలో నిప్పులాంటి నిజాన్ని వినలేక సంభాషణ త్రుంచివేసే ధోరణిలో.

'నిజమేననుకోండి' అన్నాడు

కోటయ్య మానసికస్థితిని అర్థం చేసుకొని, కసితీరని రామయ్య 'ఉత్తి నిజమేననుకోండి అని వాస్తేసారేమిటి కుర్రవాణ్ణి పోలీసులు పట్టుకెళ్లారా? జైల్లో పెట్టారా? పొద్దుపొడిచేసరికి ఆ పోకిరీ వెధవ విడుదలవటం, ఇన్‌స్పెక్టరుగారు బదిలీ అవడం ఒకేసారి జరిగాయి. పలుకుబడి అంటే చదువు చెప్పే వాళ్లమీదే కాదండీ! న్యాయాన్ని పాలించే పోలీసుల మీదకూడ ప్రయోగించాలి? అప్పుడే కదండీ మనలాంటివాళ్లంటే తెలిసివచ్చేది' అన్నాడు మనలాంటివిదగ్గర వత్తి పలుకుతూ రామయ్య 'పాపం రామయ్య ఆక్షణంలో తన పలుకుబడి సంగతి మరచిపోయాడు. రూపాయిలాంటి కోటయ్య ముఖం నయాపైసంతయ్యి ముడుచుకుపోయింది

కోటయ్య మరి మాట్లాడకుండా నిద్రకుపక్రమించాడు రామయ్య నిండుగా నవ్వుకున్నాడు.

కాలగమనం రంగులరాట్నం లాంటిది. రైలు తన గమనాన్ని సాగిస్తోంది ఒక పెద్ద జంక్షన్‌వద్ద ఆగింది రావుగారు బండిదిగి కాంటిన్‌వద్దకువెళ్లి, టీ త్రాగుతూ నిలబడివున్నారు ఎదురుగా కంపార్టుమెంటులో సుఖంగా కూర్చుని నిద్రపోతూవున్న రామయ్య కోటయ్య కన్పిస్తున్నారు పలుకుబడి పేరుతో పరిసరాలను పాప పంకిలంచేసి అణుమాత్రం కూడా పాప చింతన లేకుండా ప్రశాంతంగా జోగుతున్న రామయ్య, కోటయ్యలను చూడగానే రావుగారికి ఎంతో జుగుప్స కలిగింది. మరచిపోదామన్నా, మరపున ఒడక కలకలిస్తుంది వారి సంభాషణ. జీవితాన్నే వెచ్చించి అపురూపంగా నిర్మించుకున్న అందాల సౌధం భూకంపానికి కూలినట్లయింది చల్లనితల్లి గోదావరి ఒక్కసారిగా కట్టలు త్రెంచుకుని, బీభత్సంగా వరద లెత్తినట్లయింది. ప్రశాంతంగా సాగే నావ నడిసముద్రంలో భీకర తుపానులో చిక్కు



కున్నట్లయింది కకావికలమైన మనస్సుతో రావుగారు, తన బర్తుపైకి చేరారు ఓ యువతి తటాలున బండిలో ప్రవేశించింది ఆత్రుతగా చుట్టూ కలయజూసింది విపరీతంగా దుఃఖించటంవల్ల కాబోలు కళ్ళు ఎర్రబారి వున్నాయి కళ్ళల్లోని కంగారు, మనస్సులోని ఆందోళనకు ప్రతిబింబంగా నిలిచింది. రేగిన కురులు, మాసినచీర, ఆమె అందానికి నవ్యనాగరికతకు కళంకంగా వున్నాయి. ఆత్రుతగా ద్వారంవైపు చూస్తూ కూర్చుంది బండి బయలుదేరుతుండగా ఒక యువకుడు, నిర్లిప్తంగా పెట్టెలో ప్రవేశించాడు యువతీయువకులు జీవంలేని చిరునవ్వు చెరిసగం పంచుకున్నారు ఆ యువతి కొంచెం జరిగి అతనికి చోటు ఇచ్చింది. ప్రమేయం లేకుండగనే రావుగారి దృష్టి వీరిపై మళ్ళింది ఏవో ఆలోచనలు మనస్సులో చోటు చేసుకోబోయాయిగాని, ప్రయత్నపూర్వకంగా రావుగారు సంబాళించుకున్నారు

'ఏమిటంత కంగారుగా ఉత్తరం వ్రాశావు' అన్నాడు యువకుడు రహస్యంగా

'ఏం చెయ్యమంటావు హరి' అన్నదా యువతి నిస్పృహాయంగా

'విషయం ఏమిటో వ్రాయకుండా ప్రాణంమీదకు వచ్చిందంటూ ఉరుములేని పిడుగులాగ ఆ వుత్తరం ఏమిటి గుండె పగిలి చావమనా? ఇంతకీ ఏమయింది మన గుట్టు బయటపడిందా ?' అన్నాడు హరి

'దాదాపుగా' అన్నది

'నా ఉత్తరాలు నీభర్త చూశాడా?'

'లేదు కాని ఈమధ్య కొన్ని భయంకర సత్యాలు గమనించాను'

'ఏ విషయంలో'

'నా భర్త విషయంలో.'

'ఏమిటది'

'నాతో కొన్ని దినాలుగా ఆయన సరిగ్గా వుంటం లేదు'

'ఎందుకు?'

'అదే అర్థంకాలేదు'

'మరి నీకు భయందేనికి ?'

'భయం కాక మరేమిటే, నీ రూపం నాలో పెరుగుతూ వుంటే' అతని ముఖం వింత కాంతితో వెలిగింది. పట్టరాని ఆనందంతో—

రైలుప్రయాణం

'లీ, ఇన్నాళ్లకు మన ప్రేమ సార్థక మయింది'.

'అయ్యో! నీకు ఎలా తెలియ చెప్పాలి' అన్నది లీల అంత నిరుత్సాహంగా.

'అంటే'

'నీ రూపానికి వెలుగు నియ్యడం నేను పతితగా ఋజువు పరచుకోవడమే'

'సరిగ్గా చెప్పులీల'

'సరే విను. ఆయన ఈ మధ్యనే ఆప రేషన్ చేయించుకున్నారు' మధ్యలో అందు కుని 'ఫెయిల్ అయివుంటాయ్యుగా'

'ఆ ఋజువులన్నీ అయ్యాయి. ఆప రేషన్ సక్సెస్. అందుకే వ్యథ.'

'అయితే ఏం చేద్దాం' అన్నాడు జాలిగా.

'నన్ను సలహా అడగటానికి నీకు సిగ్గు లేదూ?'

'మరి ఏం చెయ్యమంటావు?'

'హరీ నీవు ఒట్టి గాలివాటం మనిషి వేనా? నా బాధ నీకెలా అర్థమవుతుంది.'

'నీ దృష్టిలో నేనంటే ఇంతేనా లీలా. ఆనాడే నన్ను పెళ్లి చేసుకుని వుంటే, ఈ సమస్య వుండేదికాదు కదా' అన్నాడు హరి లాలనగా.

'గతాన్ని త్రవ్వకుంటే ఒరిగేది' అన్నది లీల విసుగ్గా. హరి మౌనం వహించాడు.

'ఇంతకీ నా చేతుల్లో ఏ ముందనేగా నీ మౌనం' అన్నది లీల. తిరిగి మౌనం తప్ప లేదు హరికి.

'అంతే, అంతే హరి, ఆదిలోనే నా సర్వస్వాన్ని హరించావు. అగ్ని సాక్షిగా వివాహమాడిన భర్తకు నిన్ను నమ్మి అన్యాయం చేశాను. ఇంత అభాగ్యురాలినై నిన్ను ఆశ్రయిస్తే, ఇదా నువ్వు చూపే ఆదరణ. మొదట నుండి నన్ను మోసగించ టమే నీ వృత్తిగా పెట్టుకున్నావు. నిద్రా ణమై వున్న నా స్త్రీత్వాన్ని మేలుకొల్పి బానిసగా చేసికొన్నావు. తండ్రిని ఉసికొల్పి కట్నం నెపంతో నన్ను పెండ్లిచేసుకోవడం తప్పించుకున్నావు. అయినా నిన్నే నమ్ము కున్నాను. నీవు వట్టి పిరికివాడివని ఇప్ప టికి తెలిసికోవడం దౌర్భాగ్యం'

'నీవిలా ఆవేశపడటం బాగా లేదు. నన్నేం చేయమంటావు?'

లీలకు సహనం చచ్చిపోయింది.

'చూడు హరీ'

'ఏమిటి లీలా'

'ఏమీ లేదు. ఈ ప్రక్క స్టేషన్‌లో నీవు దిగిపో, నన్నెప్పుడూ గుర్తుతెచ్చు కోకు. జరిగినది ఒక పీడకల అనుకో, నేనుచేసిన పాపం నేనే అనుభవిస్తాను.'

'అదికాదు లీలా'

'ఏదికాదు. నీవింక మాట్లాడవద్దు. ఏమైనా మాట్లాడావా దూకి ఛస్తాను' అన్నది లీల నిశ్చయంగా. హరి కలవర పడ్డాడు. లీల శత మొండియని అతనికి బాగా తెలుసు. కాని ఏంచెయ్యాలో బోధ పడక నిరుత్తరుడై ఆమెవైపు చూశాడు అంతలో బండి ఒక స్టేషన్‌లో ఆగింది. దిగి పొమ్మన్నట్లుగా సౌజ్ఞచేసింది లీల అతడికి. బాధపడుతున్నట్లుగా నటిస్తూ బండి దిగిపోయాడు. లీల నిర్లిప్తంగా నవ్వుకుంది. మరోమార్గాన ఆమెకూడా బండి దిగి చీకటిలో కలసిపోయింది.

కన్యాత్వం విలువలేనిదా? పాతివ్రత్యం మట్టి కొట్టుకుపోయిందా? పవిత్రశీలం ఆటవస్తువులా అమ్ముడుపోయే స్థితి వచ్చిందా? ఏమిటీ వైపరీత్యం. మనిషి, మమతా, మనస్సు, అర్థంలేని వ్యర్థం పదాలా? కర్మభూమి భరతదేశంలో ఈ నైతికపతనం ఎట్లా సంభవించింది? భగవాన్. ఈ సృష్టినీది. దీన్ని రక్షించే భరంకూడా నీదికాదా? నా అనలు, నమ్మ కాలు ఎండమావుల్లా మారుతున్నాయి. నిశ్శబ్దంగా రోదించారు రావుగారు.

'హరిఓం నారాయణ' అంటూ సాక్షాత్తు వేంకటేశ్వరస్వామిని మరపిస్తూ శిష్య పరమాణువులతో బండిని పావనం చేశారు ఒక హరిదాసుగారు. రావుగారికి ఎడారిలో ఒయాసిస్సు దొరికి నట్లయింది. ప్రసన్న వదనంతో హరిదాసుగారికి మనస్సు లోనే అంజలి ఘటించారు. బాబీగా దాసుగారు పరమాణులు పరువుల పెట్టెలో ఆసీనులయ్యారు.

'చిన్నయ్యా, భక్తి, తత్పరత అంటే ఆంధ్రులదేనయ్యా! ఏం జనం ఏం భక్తి ఇసుకవేస్తే రాలింటంటావా?'

'చిత్తం చిత్తం' అన్నారు చిన్నయస్వామి.

'ఒక భక్తేకాదు. కానుకలు ఇవ్వడం లోనూ వారిదే పైచెయ్యి' అన్నారు దాసుగారు.

'కాకుంటే హారతి పళ్లెంలో మనం హాఅపడహారల్లు ఏవాడైనా చూశావా

అన్నారు చిన్నయస్వామి.
'మరి హుండీమాట చెప్పవేం' అన్నారు మ,దంగస్వామి రహీమ్.
'ఎంపమ స్వామిలో పలికింటయ్యా' అన్నారు ఫిడేలుస్వామి జార్జి
'మన వాలక్ట్వనం ఒకఎత్తు, కనకవల్లి వాట్యం ఒక్కటి ఒకఎత్తు'
అన్నారు దాసుగారు కనకవల్లిని కటాక్షిస్తూ
'అసలు ఆకర్షణ అదేకదా స్వామి' అన్నాడు చిన్నయ్య, దాసుగార్కి నివేదనగా కనకవల్లి మొహం విప్పారింది
'మరి బాలాజీ కల్యాణం దగ్గరలోనే నిర్ణయించాలి స్వామి' అంది కనకవల్లి.
'మరి తానప్రయత్నం దానికేగా హుండీలు మరీ చిన్నవి ఏదో పెద్ద హుండీ అయితే, నీ యిష్టం' అన్నారు దాసుగారు రావుగారికి ఇదంతా అగమ్యగోచరంగా వున్నది
'ఏమిటి ఇదంతా' అన్నాడు జార్జి.
'ఇది పెద్ద పరమార్థం జార్జి నీకు తెలీదు మనస్వామివారికి, స్వామి సాక్షాత్క రింపి చిన్న చిన్న హుండీలు మనస్వామిని కైంకర్యంచెయ్యా—పెద్ద కట్నాలు శ్రీవారికి నివేదించమని సెలవిచ్చారు' అన్నాడు చిన్నయ్య రావుగారే కాకుండా, జార్జి ఉలిక్కిపడ్డాడు
'జార్జికి పసితనం అనుభవం రాలేద' న్నారు దాసుగారు జార్జి బిక్కమొహం వేసి, కనకవల్లి రహీంలవెంట ప్రక్క భాగంలోనికి వెళ్ళారు
ఏకాంతంలో వుండిపోయారు దాసు గారు, చిన్నయ్య రావుగారు నిద్రిస్తూ వున్నట్లుగా మొదటినుండి లెక్కించారు చిన్నయ్యను దరికు పిలిచి 'మరి — వచ్చే టప్పుడు మన లంబాయి షిదారుని' అన్నారు దాసుగారు కార్యక్రమం ప్రారంభిస్తూ.
'చిత్తం బాస్'
'ఏం జరిగింది?'
'ప్రత్యేకత ఏమీలేదు ఇదివరకు మాదిరే'
'అంటే సన్మానంలోనూ, చివరకు కనకాభిషేకంలోనూ'
'సగభాగం తప్పలేదు స్వామి.'
'నీవు నచ్చచెప్పలేదూ?'
'ఊరుకుంటానా స్వామి? ఇదిపూర్తిగా తనకు నచ్చచెప్పే వ్యాపారం అన్నాడు ఏదో, మీమీదగల భక్తి తాత్పర్యాలతో చివరకు పంచమస్వాయి చేరుకన్నాడు'
'మరీ అంతతక్కువా'
'చిత్తం మీ కనకాభిషేకానికి, సన్మానానికి, తిరగడానికి వగైరా ఖర్చులు'
'మనవి కాదనేగా ముందు ఒప్పందం'
'కాబట్టే ఆ స్వాయి అన్నాడు' చిన్నయ్య దాసుగారు కొన్ని నిమిషాలు మౌనం వహించారు చిన్నయ్య చిన్నపిల్లవాడిలా ఆషాఢభూతిలాగా ఏదో నమ్మకంతో కన్నట్టు ఆయన కళ్ళల్లోకి చూస్తూ వుండిపోయాడు
'మళ్ళీ ప్రయత్నం చేస్తా రావణ సంహారం జరగాలి ఇదంతా మీకోసమే' అన్నారు దాసుగారు ఆవలిస్తూ
'చిత్తం, చిత్తం, తమరు విశ్రాంతి' అంటూ కనకవల్లిని పిలిచి తను నిష్క్ర మించాడు
భగవంతుని దివ్యలీలలను గానం చెయ్య టానికి, హరికథలు సృష్టించబడ్డాయి మతవిజ్ఞానం ప్రచారం అయ్యే ఏర్పాట్లు



శ్రోతలకు గానపతులు సృష్టించారు కానీ దాసులు మాత్రం అలా చింతించలేక నిద్ర కుపక్రమించారు రావుగారు
భళ్ళున తెల్లవారింది కండ్లు తెరచి చూసేసరికి బండి ఏదో స్టేషన్‌లో అప్పుడే ఆగుతోంది రామయ్య, కోటయ్య లిద్దరూ దిగిపోయారోగాని, దాసుగారు, వారి పరివారాలు దిగటానికి సిద్ధపడ్డా న్నారు ఎవరో గ్రామస్థులు వాద్యాలు దాసు గార్కి మేళతాళాలతో ఘనంగా స్వాగతం యిస్తున్నారు.
దాసుగారు దిగేంతవరకూ, రావుగారు ఒర్పుగా దిగలేదు వారు వెళ్ళిన తరువాత తరువాత దిగి కాలకృత్యాలు తీర్చుకొని క్రిందకు వెళ్ళి కాఫీ త్రాగి తిరిగి పెట్టె లోనికి ప్రవేశించారు పెట్టంతా నిర్మానుష్యంగా ఉంది ప్లాట్‌ఫారం మీద మామూలు రణగొణ ధ్వని తప్ప మరేమి లేదు ఒంటరి ప్రయాణం రావుగార్కి విసుగు అనిపించింది మనస్సులో ఏదో దిగులు ప్రవేశించింది చిరాకుగా చేతి గడియారం చూశారు పట్నం చేరాలంటే ఇంకా

రైలుప్రయాణం

రెండు గంటలు గడవాలి ఏకాంతం, రావు గార్కి తను బయలుదేరిన దగ్గరనుండి జరిగిన సంఘటనలు పునశ్చరణ చేసుకోవ డాన్కి అవకాశం యిచ్చింది ముఖ్యంగా రాత్రి తను చూసిన వ్యక్తులు, వారి చరిత్రలు మనస్సులో మెదలసాగాయి దృష్టిని మరోవైపు మళ్ళించడాన్కి ప్రయత్నించిన రావుగార్కి తన ఉపన్యాస ప్రతి కన్పించింది అది తన్ని వెక్కిరిస్తున్నట్లుగా తోచింది తను ఎంతగానో ఊహించిన సంస్కృతి ఈనాటిది కదేమో అనిపించింది తన జీవితానుభవం చాలదు తను ఎంతో వెనకబడ్డట్లు ఆయన బాధపడ్డారు తనవారికి ఏమని చెప్పాలి ? న్యాయానికి, ధర్మానికి గొడ్డలిపెట్టు ఒడిందని, నైతికత కూకటివ్రేళ్ళతో పెళ్ళగించబడిందని — భగవచ్ఛక్తికి మంగళం పాడబడిందని తను ఎలా చెప్పగలడు ? నవ్య నాగరికత పేరుతో జరిగే నైచ్యం దేశాన్ని ఎంత నీచానికి లణగ్గదొక్కిందో వివరించేదెలా ? ఏది నాగరికత ? ఏది సంస్కృతి ? ఆడంబర జీవితమేనా నాగరికత ? ఉచ్చ నీచాలు పాటించని చరిత్రహీనుల జీవితాలు సంస్కృతి ప్రతిబింబాలా ? కాదు ఎప్పటికీ కాజాలదు కాకూడదు వీటన్నిటికి అతీతమై అవ్యక్తాన్నిచ్చేది సంస్కృతి వినా నమే నవ్యంగా తన కనుభవనీయమైనదే సంస్కృతని భావించటం ఆత్మ వంచన కాదా ? అయితే ఒకనాడు సగర్వంగా చాటి చెప్పుకొన్న భారతీయ సంస్కృతి ఈనాటికి మచ్చుకైనా లేదా ? ఏమిటిది ? ఏమిటిది ?

ఎక్కడి దీ కాంతికిరణం కారు చీకట్లు కమ్ముకున్న తన మనోదృష్టికి ఏ మార్గం చూపటాన్కి ఈ కాంతికిరణం ? దూరాన్ని వెలుగు కనబడీ కనబడనట్లుంది మసక మసకగా కన్పిస్తోంది. ఆ కాంతిలో ఏదో అస్తవ్యస్తంగా కన్పిస్తోంది ఏవరివారూపాలు ? పూజ్య బాపూజీ, నిర్మలమూర్తి జీసస్ మనుష్యుల అమానుషతకు ఆహుతైపోయిన పుణ్య జీవులు. సోదర మానవత్వాన్ని, నిర్మల నైతికజీవితాన్ని ఆదర్శప్రాయంగా బోధించిన మహానుభావులు అహంభావుల మధ్య, దురధికారుల మధ్య ఉద్భవించి తమ జీవితాలను తృణప్రాయంగా నెంచి జగతికి వెలుగు చూపిన త్యాగధనులు నాడే కాదు- నేటికి వున్న దీ త్యాగ ధన్యత త్యాగ ధనం ఎన్నటికీ విలువ లేనిది కాదు అది నశించదు మానసిక ఔన్నత్యం కూడా అంతె హాలాహలము, అమృతము ఒక్కచోటనే వుద్భవించాయి. పరివేష్టించి వున్న హాలాహలాన్ని విడదీసి అమృతాన్న పొందగలిగారు కార్య దీక్షా దక్షులు అలాంటిదే నేటి పరిస్థితికూడా. యుగానికో ధర్మమయిన మంచితనమే దాని ప్రాతిపదిక ఆ మంచిని రక్షించడమే మానవత్వం పంకిలానికి భయపడి పద్మాన్ని విడనాడటం ఔచిత్యం కానేరదు జాజ్వలమానంగా ప్రకాశించే కాలగమనంలో కరడు గట్టి మినుకు మినుకుమనే మన సంస్కృతిని పునర్జీంప చేయాలి — భారతీయునిగా తన కనీస కర్తవ్యం

స్థిరనిశ్చయానికి వచ్చిన రావుగారు నిండుగా శ్వాస తీసుకున్నారు రావుగారు తిరిగి తన చేతిగడియారం చూసుకన్నారు. ఇంక పదినిమిషాల్లో బండి పట్నం చేరుతుంది పట్నం చేరిన తరువాత దేశకాల పరిస్థితుల కనుగుణ్యంగా తన ప్రతిని కొంచెం సంస్కరించి ఉపన్యసించడం తన విధి నెమ్మదిగా బండి స్టేషన్‌లో ఆగింది. స్వాగతం పలుకుతూ వాలంటీర్లు నూతన దృక్పథంతో చిరునవ్వులు చిందించే రావు గార్ని తోడ్కొనిపోయారు. ●



పాలితులైన ప్రజలను రక్షించడంకోసం పాలకులైన ప్రభువులు ఎంతటి త్యాగానికయినా పూనుకోవడం సహజం. అది రాజధర్మంకూడా. రాజులు అట్టి స్వధర్మాన్ని నిర్వహించడంలో వింతలేదు. కాని, ప్రభువు కానివారు ప్రజాక్షేమాన్ని కోరి తమ ప్రాణాల్నే అర్పించడం ఎంతో వింతగా తోచక మానదు.

శ్రీరాముడు ప్రజాపాలనం చేస్తున్న సమయం! రామరాజ్యంలో ఎలాటి ఈతి బాధలూ లేక ప్రజలు సౌఖ్యంగా ఉంటున్నారు. అలాటప్పుడు ఒకనాడు యమధర్మరాజు శ్రీరాముడితో రహస్యంగా కొన్ని విషయాలు చర్చించడానికి వచ్చాడు. తామిద్దరూ రహస్యాలోచనలు చేస్తూవున్నప్పుడు ఎవ్వరూ అక్కడికి రాకూడదనీ, అలా కాకుండా ఎవరేనావస్తే, శ్రీరాముడు వారికి మరణదండన విధించాలనీ యముడు కోరాడు. అలాగే చేస్తానని శ్రీరాముడు యముడికి వాగ్దానం చేశాడు.

వాగ్దానం చేశాడుకాని, రాముడికి దిగులే! తటాలున తామున్నచోటికి ఎవరైనా వస్తారేమో, వారికి మరణశిక్ష విధించి తాను పాపం మూటకట్టుకోవాలేమో అని. అందుకోసమే—తాను గీచినగీటు దాటని సోదరుడు—లక్ష్మణుడిని ద్వారందగ్గర కాపుంచి, యముడికి తానిచ్చిన వాగ్దానాన్ని తెలుపుతూ, జాగ్రత్తగా వుండాలని హెచ్చరించాడు. లక్ష్మణుడు రాజాజ్ఞను శిరసావహించాడు.

అదే సమయంలో దుర్వాసమహర్షి శ్రీరాముణ్ణి చూచి, ఆయనతో ప్రసంగించడానికి వచ్చాడు. ఆయనను చూడగానే లక్ష్మణుడి గుండెల్లో రాయిపడ్డింది. ఏమంటే—ఆ మహామునికి సులభంగానే కోపంవస్తుంది. అప్పుడు ఒళ్ళూ, పయీ తెలియదాయనకు. ఎలాంటి మహోపద్రవాన్నయినా కలిగించవచ్చు.

తనకు అభివాదనం చేసిన లక్ష్మణుడితో ఆముని, తాను వెంటనే ప్రభువును చూచి తీరాలనీ, ఉన్నపాటున తన రాకను అతనికి తెలియజేయాలనీ కోరాడు. కొంతసేపు ఆగడానికి సమ్మతించలేదు.


ఇది లక్ష్మణుడికి విషమ సమస్య అయింది. దుర్వాసుని రాకను గురించి చెప్పడానికి తిరస్కరించినట్లవుతుంది. దానివల్ల తనకు మరణశిక్ష తప్పదు. అలాకాకుండా 'ఇప్పుడు సమయంకాదు' అని చెప్తే మహామునికి కోపం రాకతప్పదు. ఆ కోపంతో ఆయన అన్నగారివద్దకు వెళ్లితే ఆయన ఆజ్ఞను రాజ్యం మొత్తానికీ, ప్రజా సమూహానికీ హాని కలిగించడం నిశ్చయం.

బాగా ఆలోచించాడు లక్ష్మణుడు.

చివరకు ఒక నిర్ణయానికి వచ్చాడు. మహామునికి కోపం తెప్పించి, రాజ్యాన్ని నశింపజెయ్యడం కంటె—రాజాజ్ఞను ఉల్లంఘించి, మహాముని రాకను రామునికి తెల్పి మరణశిక్షను అనుభవించడమే మేలని గ్రహించాడు. కొద్ది క్షణాలలోనే అతడు యమునితో మాట్లాడుతున్న అన్నగారికి మహాముని రాకను గురించి మనవి చేశాడు.

రాముడికి కోపంతోపాటు జాలిన్నీ కలిగింది. లక్ష్మణుడివంటి సోదరునికి శిక్ష విధించడం అతనికి సమ్మతం కాదు. కాకపోయినా తప్పనిసరి కావడంవల్ల — మరణశిక్షతో సమానమని భావించి రాజ్యం విడిచి పొమ్మని ఆజ్ఞాపించాడు. అన్నను విడిచి వుండడంకంటె మరణమే మేలని తలచి, లక్ష్మణుడు సరయూ నదిలో పడి ఆత్మహత్య చేసుకున్నాడు.

ప్రజా రక్షణకై ప్రాణాలను అర్పించిన లక్ష్మణుని త్యాగబుద్ధి మెచ్చుకోదగినది.



సీరియల్

చీకటి కడుపున



సి. ఆనందారామం

జ రి గి న క థ

రామచంద్రమీద అభిమానం పెంచుకుంటుంది **వారిజ** రామచంద్ర కూడా వారిజని ప్రేమిస్తాడు **గతంలో** ఆమె ఒక సినిమాతార అని తెలుసుకున్న **తర్వాత** అతను గుండెరాయి చేసుకుంటాడు వారిజ వృత్తిని విరమించుకుని తన కుటుంబానికి సాయ పడుతూవుంటుంది అయినా ఆమెమీద అందరికీ **దురభిమానమే** వారిజ చెల్లెలు లత రామచంద్రానికి **లతతో** వివాహం ం పోతుంది లతలో వారిజని **వూహించు**కున్న రామచంద్ర ఆశలు ఫలించవు రామ**చంద్ర** తన చెల్లెలు లతనే వివాహమాడాడని తెలుసుకున్న వారిజ ఆ వూరు వచ్చినందుకు చింతిస్తుంది **రామచంద్ర** అభిమతానికి ఎదురు తిరుగుతూ **ప్రవర్తించ** సాగింది లత రామచంద్ర తల్లి వారి సంసారాన్ని చూసి చాలా నొచ్చుకుంది వారిజ లతకి **నచ్చచెప్ప** ని ప్రయత్నించింది, కాని లాభం లేక **పో**యింది రామచంద్రం విసిగిపోయి లతని పుట్టిం**టికి** పంపివేస్తాడు.

14

గుండెల నిండా బరువుతో పరధ్యానంగా, ఈడుపు **అడుగులతో** గుమ్మంలో అడుగు పెట్టిన వారిజ **గడవల్లో** వడిలి పోయిన ముఖంతో మండిపోతున్న **కళ్ళతో** కూర్చున్న పార్వతిని చూసి ఉలికి పడింది—

"అమ్మా! ఎప్పుడో...... "

వారిజ మాటలను పూర్తిచెయ్యనియ్యలేదుపార్వతి **శరీరం** తూలిపోతుండగా ఉద్రేకంగా లేచి "ఎక్కణ్నుంచి వస్తున్నావ్?" అంది

అతి బలహీనంగా ఉన్న తల్లి శరీరాన్ని, తల్లి **ఉ**ద్రేకాన్నీ చూస్తూ విస్తుపోయి నిల్చుంది వారిజ

"సమాధానం చెప్పవేం? లత మొగుడి దగ్గిర **నుంచేనా**?"

"**అవును**"-

అప్రయత్నంగా అంది—

"సిగ్గులేనిదానా! ఇంకా ఎందుకు బ్రతికున్నావే! దొరక్క దొరక్క నీకు చెల్లెలి మొగుడే దొరికాడా? నీ ప్రాణానికి పడి అది ఉసూరుమని ఏడుస్తోంది అసలే ఊరికెందుకు దాపరించావే! నువ్వు భ్రష్ట వయినా, అదయినా చల్లగా సంసారం చేసుకొంటూందని తృప్తిగా ఉన్నాను దాని బ్రతుకుకూడా బండలు చేసావుకదే! నీకేం పోయేకాల మొచ్చిందే! నీకు చావెందుకు రాదె! ఇవన్నీ చూడటానికి నేనెందుకు బ్రతికి ఉన్నానే! వారిజా! నీకాళ్ళమీద పడతాను లత మొగుడిని వదిలెయ్యి—కన్నతల్లిని చేతులు మోడ్చి ప్రార్థించి పడుతున్నాను—లత పచ్చని సంసారంలో నిప్పులు పొయ్యకు నీకేం ఒకరు కాకపోతే వందమంది అభం శుభం తెలియని వెర్రిబాగులది లత —దాన్ని కనికరించు—ఒట్టు పెట్టు వారిజా! ఇంకెప్పుడూ లత మొగుణ్ని చూడనని ఒట్టు పెట్టు —"

చెయ్యి జాపింది పార్వతి—

కన్నీళ్లు కారిపోతుండగా ఉద్రేకంతో మాట తడబడుతోండగా వణ్లమాలిన బాధతో గొంతు వణుకు తూండగా కోపంగా, దీనరగా తనను చూస్తోన్న తల్లిని చూస్తూ చిత్తరువులా నిలపోయింది వారిజ—

"మాట్లాడవుకదూ! ఆయనను వదలవుకదూ! అయ్యో! నీచెల్లెలే! పెద్దదాని వయినందుకు దాని బాగులు చూడవలసిందిపోయి, నువ్వే దాని బ్రతుకు బుగ్గి చేస్తావా? ఆ రవిగాడు అలా తయారయ్యాడు నువ్విలా అయ్యావు అదొకర్తి చల్లగా సంసారం చేసుకొంటూందని మురిసిపోతున్నానే! కనీసం ఆ తృప్తికూడా నాకు దక్కనియ్య దలచుకోలేదుటే! వద్దు వారిజా! వద్దు — జీవచ్ఛవంగా ఉన్న నన్నింకా చిత్రవధ చెయ్యకు "

అతినీరసంగా ఉన్న పార్వతి అంత ఉద్రేకానికి తట్టుకోలేక ఫిట్ వచ్చి పడిపోయింది

వారిజ తల్లిని రెండు చేతులతోనూ లేవనెత్తి ఇంట్లో మంచం మీద పడుకోబెట్టి వెళ్లి డాక్టర్ని పిలుచుకొచ్చింది—పార్వతికి అంత క్రితమే సలపరంగా ఉన్నట్టుంది— అది విషజ్వరంలోకి దింపింది. వంటిమీద స్పృహలేదు ఒకటే పలవరింతలు— "లతా! లతా! "అని కొంతసేపు "వారిజా లత మొగుణ్ణి వదిలెయ్యి"—అని కొంతసేపు"వారిజా నువ్వెందుకు చావవే!" లని కొంతసేపు

జ్వరం తీవ్రత హెచ్చి పోతోంది మలమూత్రాదుల దగ్గర్నుంచి తనే శుభ్రం చేస్తోంది వారిజ కంటిమీద రెప్పలేకుండా తల్లిని కాపాడుకొంటూంది పరిస్థితి రోజురోజుకీ విషమించటంచూసి రవికీ లతకూ రమ్మని రాసింది— రవి ఒక్కడూ వచ్చాడు—

"లత నీమొఖం చూడనంది— ఏకొంచెం వీలుగా ఉన్నా అమ్మనే తీసుకొచ్చెయ్యమంది ఒక్కలా ఏడుస్తోంది—" అని చెప్పాడు వారిజ విని ఊరుకుంది.

కొంచెం స్మృతి వచ్చిన పార్వతి రవిని చూసి వికసించిన ముఖంతో—"లతేదీ! దాన్ని ఎలు!"అంది

"అదిరాలేదు వారిజముఖం చూడనంది! నీకోసం ఏడుస్తోంది". అన్నాడు రవి

పార్వతి కళ్ళలో నుంచి నీళ్ళు కాలువలు కట్టాయి "లతా! లతా!" అనుకుంది బాధగా క్రమంగా మళ్ళీ పలవరింతలలోకి దిగింది

వారిజ మందు గ్లాసులో పోసి నోటి కందిస్తోంటే మళ్ళీ కాస్త తెలివి వచ్చింది పార్వతికి

"లత—లత రాలేదా? నన్ను పంపించు లత దగ్గిరకు పంపించు"—అంది నీరసంగా—రొప్పుతూ—

"మందు తాగు" నిదానంగా అంది వారిజ.

"అది రాదు నీఇంటికెలా వస్తుంది? అవును అంతక్షోభ ఎవరు భరించ గలరు? ఆగుండెల్లో కుంపటి అది గనుక సహిస్తోంది—లతా!ఒక్కసారి కనబడవమ్మా!"

"మందు తాగమ్మా!"

మళ్ళీ నెమ్మదిగా అంది వారిజ.

ఆగ్లాసును విసురుగా పక్కకు నెట్టింది బలహీనపు చేతులతో పార్వతి. గ్లాసు గోడకు కొట్టుకుని మందంతా వొలికి పోయింది. ఒక పాతగుడ్డతో మందంతా తుడిచి, నెమ్మదిగా బయటికి నడవబోయింది వారిజ.

"ఎక్కడికి? ఆ రామచంద్ర దగ్గిరకేనా?"

ఓపికంతా కూడ దీసుకుని అరిచింది పార్వతి. అరిచి సొమ్మసిల్లి వెనక్కు పడిపోయింది.

వారిజఆగింది. వెనక్కువచ్చి పడిపోయిన తల్లిని సమంగా సర్ది పడుకో బెట్టూ, "డాక్టర్‌దగ్గిరికి" అంది—

"దొంగబుద్దులు దొంగవేషాలు నాకు తెలుసు. ఆయన దగ్గిరకే! డాక్టరక్కర్లేదు. నాకు మందక్కర్లేదు వారిజా! వాతల్లీ! నీకు పుణ్యముంటుంది ఆరామచంద్రను ..... ."

మళ్ళీ తెలివి తప్పింది పార్వతికి. వారిజ త్వరగా వెళ్లి డాక్టర్‌ని తీసుకొచ్చింది.

జ్వరం మరింత మరింత తీవ్రమవుతోందేకాని. తగ్గటం లేదు. డాక్టర్ కూడా పెదవి విరిచాడు.

"వారిజా! లత మొగుణ్ణి ....రామచంద్రని. నువ్వు .. ...నాకు ...... వద్దు.........వదులు ...."

అస్పష్టంగా కలవరిస్తూ, భరించరాని ద్వేషంతో జుగుప్సతో వారిజను చూస్తూ అశాంతిలోనే శాశ్వత నిద్రలోకి జారి పోయింది పార్వతి.

రవి వెక్కి వెక్కి ఏడ్చాడు. వారిజ ఒకమూల స్తంభాన్నానుకుని కూర్చుంది. చాలాసేపు పిమ్మట రవి వారిజ దగ్గిరకొచ్చాడు.

"వారిజా"

గాజుకళ్ళలా అయిపోయిన కళ్ళతో శూన్యంగా చూసింది వారిజ.

"అమ్మ దహన క్రియలకు డబ్బు కావాలి".

ఏదీ అర్థం కానట్లు చూసింది మళ్ళీ.

"అమ్మపోయింది. దహనం చెయ్యాలి డబ్బు కావాలి". విసుగ్గా మళ్లి అన్నాడు రవి.

తన రెండు చేతులకీ ఉన్న ఒక్కొక్క బంగారు గాజూతీసి రవి చేతులో వేసి మళ్ళీ అలాకూర్చుండి పోయింది వారిజ. ఆగాజులు జేబులో వేసుకుని బయటకు నడిచాడు రవి.

*   *   *

"ఏమిటే తిండి? చింతపండు పచ్చడి, చారు నీళ్ళానా"? కోపంగా అరిచాడు రవి.

"సంతోషించు. ఇవాళ్టికి ఇదయినా ఉంది. రేపటి నుండి అదీ ఉండదు".

విసురుగా అంది లత.

హడిలి పోయాడు రవి.

"నిజంగానా? రేపటికి ఏం లేదా?"

"కాసిని బియ్యం ఉన్నాయి. తెల్లారిలేచి వెతుకులా వస్తాయి. ఎక్కణ్నుంచైనా నువ్వు తేకపోతే రేపు పస్తే!"

"ఎక్కణ్నుంచి తేను? నాకు అప్పెవరిస్తారు?"

"ఏమో! నువ్వే ఆలోచించుకో!"

నిర్లక్ష్యంగా సమాధానం చెప్పింది లత.

ఆలోచించటం ప్రారంభించాడు రవి. అతని ఆలోచనలలోకి వారిజ డబ్బుతో కొన్న లత నగలొచ్చాయి.

"లతా! నీగొలుసిలా ఇయ్యి"

లత రెండు చేతులతో గొలుసునపట్టుకొంది గట్టిగా . "ఇయ్యను. గొలుసుతో ఆగుతుందా? గొలునయ్యాక గాజు లియ్యమంటావు అవయ్యాక రింగులు అన్నీ అయిపోతాయి ఆతరువాత...."

లత తార్కికజ్ఞానం రవి కంతగా రుచించలేదు. "ఆతరువాత సంగతి తరువాత చూసుకోవచ్చు లెస్తూ! ముందాగొలుసియ్యి" విసుగ్గా అన్నాడు.

"ఆచూసే దేదో ఇప్పుడే చూడు. నావంటిమీద నగలు తియ్యను".

రవికి పట్టరాని ఆగ్రహమొచ్చింది.

"నీనగలు నీయిష్టం. అంతేకదూ? నిన్నెవడు పోషిస్తాడనుకున్నావ్ ఇక్కడ? నేనేం రాజులు పోతుకు కూర్చున్నానా? నాకేమన్నా ఉద్యోగమా? నాబ్రతుకే నేను బ్రతకలేక చస్తుంటే నామెడకో గుదిబండలా నువ్వెందుకు?"

లత వెక్కి వెక్కి ఏడవటం మొదలు పెట్టింది.

రవి ఆఏడుపుచూసి ఏమాత్రమూ జాలి తలిత లేదు సరికదా, చీదరించుకుని వెళ్ళిపోయాడు.

లత గుండెల్లో రాయి పడింది. తనగతి ఏం కావాలి? తను మళ్ళీ రామచంద్రదగ్గిరకు వెడితే అతను రానిస్తాడా? రానిచ్చినా తను ఎంతలోకు వయి పోతుంది?



చీకటి కడుపున...

తిరిగి తిరిగి రాత్రి తొమ్మిదింటికి వచ్చాడు రవి.

"లతా!" అని ఆప్యాయంగా పిల్చాడు

రవి ఆప్యాయతకి భయం వేసింది లతకి

సమాధానం చెప్పకుండా వులుకువలుకువ చూసింది

"మనోవర్తికి బావగారి మీద దావావేస్తే?"

సంతోషాన్ని ముఖంనిండా పులుము కొంటూ అడిగాడు రవి

తెల్లబోయింది లత ...

"దావావేస్తావా"?

"అవును — బావగారికి పొలం వుందిగా అందులో కొంతైనా నీకు వచ్చినటు ఇవ్వాలి పొలం ఇస్తారా పరేసరి, మనకు నిశ్చింత! పోనీ పొలం ఇవ్వరా, వచ్చినటు నిన్ను తీసికెళ్తారు అదైనా నయమే!"

"వద్దన్నయ్యా! దావాలొద్దు. నాకు భయంగా ఉంది"—

గాభరాగా అంది లత.

ఇంతెత్తున లేచాడు రవి

"నీమొగుడుమీద దావా వేసి మనోవర్తి అడగటానికి వీల్లేదూ—సిగలియ్యవూ. తిండెలా అనుకున్నావు?"

లత వెక్కి వెక్కి ఏడవటం మొదలు పెట్టింది

"వెధవ ఏడుపులు ఏడ్వావంటే తంతా!"

విసురుగా మీదకి వచ్చాడు రవి

లతకు మరింత దుఃఖం వచ్చింది రవికి కోపం హెచ్చింది లత చెంపలు టపటప వాయిస్తూ,

"మొగుడితో పోరు పారేసుకొని దెబ్బలాట పెటుకుని వచ్చి ఇప్పుడు రాగాలు పెడతావా? నోర్మూయ్యి" అన్నాడు లత రెండు చెంపలూ వాచిపోయాయి లతను కొట్టి నందుకు బాధపడక పోగా, లత తనభర్త మీద దావా వెయ్యటానికి ఒప్పుకో నందుకు మరోసారి విసుక్కుని బయటకు వెళ్ళి పోయాడు

అంతవరకూ రవి ఎక్కడెక్కడ తిరిగినా రాత్రి తొమ్మిదింటికీ, పదింటికీ అయినా ఇంటికొచ్చే వాడు. ఆనాడు రాత్రి సమయంలో కూడాబయటికెళ్లేసరికి భయంతో లతకు ప్రాణం గడ్డ కట్టినట్లయింది దెబ్బలబాధ కంటె వంటరితనపుభయం అధికమయింది ఆకస్మాత్తుగా వారిజ గుర్తుకొచ్చింది. పాపం వారిజ బ్రతుకుమొత్తం వంటరిగా ఎలా గడుపుతోందో? వెంటనే తనఉస్థితికి వారిజే కారణమనీ కూడా గుర్తు కొచ్చింది

"దానికి వంటరి తన మేవిటి? "అనుకుంది

తెల్లవార్లూ భయంతో కునికిపాట్లు పడుతూ కూర్చుంది కాని పడుకోలేక పోయింది

మరునాడు పదిదాటాక వచ్చాడురవి"వంట ఉందా"?

అంటూ.

కోపంగా చూసింది లత.

"ఇంతవరకూ అసలు కుంపటి రాజెయ్యలేదు—నువ్వు వస్తావో రావో తెలీదు ఏంవండను?"

"ఏం పొగరే! కాస్త వొళ్ళువంచి పనికూడా చెయ్యలేని నిన్ను నేనెందుకు మేపాలి?పో! వెంటనే ఇక్కణ్ణుంచి పో!"

"ఎక్కడికిపోను?"

"ఇంకెక్కడికి? నీమొగుడి దగ్గిరకి. వాతోపే ఇలా దెబ్బలాడుతోన్న దానివి, నీమొగుడితో ఎంత దెబ్బలాడే దానివో? వదిలేసాడంటే, వదిలెయ్యడూ మరి?"

"ఆయన నన్నెప్పుడూకొట లేదు"

బాధగా చెంపలు రాసుకుంటూ అంది లత

"ఆయనకు బుద్ధిలేదు" వెటకారంగా అన్నాడు రవి

లతకు హృదయం కలుక్కుమంది

అసలు రామచంద్రకు దూరమైన తర్వాతే ఆమెకు రామచంద్ర విలువ తెలియ సాగింది అతని లాలనా, ఆప్యాయతా అప్పుడు ఏంప్రత్యేకంగా అనిపించలేదు కాని, అతనికి దూరంగా ఆర్ద్రత లేని వాతావరణంలో ప్రవేశించాక వాటి విలువ అర్ధం కాజొచ్చింది లతకు తెలియకుండానే వాటికోసం తపన కూడా ప్రారంభమయింది దానికి తోడు రవి నిర్దాక్షిణ్యపు మొరటు ప్రవర్తన రామచంద్ర సౌజన్యాన్ని ఆమెకు మరింతగా ఎత్తి చూపింది

'అవును ఆయనకు బుద్ధిలేదు అందుకే నాపెంకెతనాలన్నింటినీ అంత శాంతంగా సహించారు మరొకరైతే రవి అన్నయ్యకంటే ఎక్కువగా లెంపలు వాయించేవారు'. అనుకుంది తనలో తను

"లతా! నిక్కచ్చిగా చెపుతున్నాను నేను నిన్ను పోషించలేను నిన్ను ఇవాళో, రేపో రైలెక్కించేస్తాను మీ ఆయన దగ్గిరకు వెళ్ళిపో!"

కఠినంగా అన్నాడు రవి

లత ఏసమాధానమూ చెప్పలేదు తనంత తనై రామచంద్ర దగ్గిరకు వెళ్ళాలంటే చిన్నతనంగానే ఉంది కానీ, వెళ్ళిపోతేనే నయమని పిస్తోంది అతడు రానిస్తాడా? అంతరంతరాల్లో తప్పక ఆదరిస్తాడని ఆశ ఆమధ్యాహ్నం పోస్ మేన్వచ్చి "లతగారికి ఎం ఒ ఉందని" చెప్తే ఆశ్చర్యపోయింది

సంతకం చేసి రెండు వందలు తీసుకుంది రామచంద్ర పంపించాడు క్రింద రెండే వాక్యాలు.

"నీ ఖర్చులకు పంపుతున్నాను చాలకపోతే రాయి"

చాలాసేపు ఆరెండు వాక్యాలే చదువుతూ కూర్చుంది

"బావగారు పంపారా"? నవ్వుతూ వచ్చాడు రవి

బొమ్మలా కూర్చున్న లత చేతులోంచి రెండు వందలూ తీసుకొన్నాడు జేబులో పెటు కొని నవ్వుతూ "నేను బజారు కెళ్ళి కావలసిన సామానులు కొనుక్కొస్తాను" అన్నాడు

లత అన్నముఖంలోకి సూటిగా చూసింది

"ముందర నాకు మాఊరికి టికెట్ కొనిచ్చి మిగిలిన డబ్బులో ఏదైనా చేసుకో!"

"అదేవిటే?" ఆశ్చర్యంగా అన్నాడు రవి

"ఇవాళో రేపో వెళ్ళిపొమ్మని నువ్వే అన్నావుగా".

"ఏదో చికాకులో అన్నాను నిజంగా వెళ్ళగొడ్తాననే అనుకున్నావా?"

"నువ్వు వెళ్ళ గొట కపోయినా నేనే వెళ్తాను. టికెట్ కొను "

"ఏవిటి వెఱ్రి? ఇప్పుడు వెళ్తే చులకనయి పోతావు".

"ఆయన ఎవ్వరినీ చులకన చెయ్యరు"

"చూడు! డబ్బు పంపాడా, లేదా? అయినే నీకాళ్ళమీద పడతాడు. దర్జాగా వెళ్ళపుగాని ..'

"డబ్బు పంపింది నామీద వ్యామోహంతో కాదు. ఆనాడు నన్ను కఠినంగా రైలెక్కించిన ఆయన ముఖం నేను మరిచి పోలేను అలాంటి మనిషి ఇలా డబ్బు పంపించారంటే అది వ్యామోహంకాదు. ఆయన ఔన్నత్యం. ఏమయినా నేను వెళ్ళి తీరతాను."

"ఏవిటా మొండి తనం? వెళ్ళటానికివీల్లేదంటూంటే?" ఆజ్ఞాపిస్తున్నట్లుగా అని బయటికి కదలబోయాడు రవి

"అన్నయ్యా! టికెట్ కొను."

దృఢ స్వరంతో అంది లత.

"కొనను." మొండిగా అని బయటికి వెళ్ళిపోయాడు రవి.

కొంచెంసేపు మతి పోయిన దానిలా నిల్చున్న లత మరుక్షణం తన బట లన్నీ గబగబ సర్దుకుంది తనే వెళ్ళి రిక్షా పిలుచుకొచ్చి అందులో కూర్చుని ఏ గొలుసు రవికి ఇయ్యనుగాక ఇయ్యవనిపటు బట్టిందో, ఆగొలుసు అమ్మేసి టికెట్ కొనుక్కుని రైల్లో కూర్చుంది

* * *

సుడిగాలిలా వచ్చి తనకాళ్ళను అల్లేసుకున్న లతను ఆప్యాయంగా లేవనెత్తి అక్కునచేర్చుకున్నాడు రామచంద్ర

తనను ఒక్క మాటయినా అనకుండా ఆదరిస్తున్న భర్తను విస్తుపోయి చూస్తూ అతని గుండెల్లో తల దాచుకుని వెక్కి వెక్కి ఏడ్చిందిలత.

"నన్నెందుకు తిట రూ? నన్నేవీ అసహ్యించుకోటంలేదా? నామీద కోపం పోయిందా?"

రేగిపోయిన లత ముంగురులు సవరిస్తూ నీళ్ళు నిండిన కనురెప్పల మీద ముద్దు పెటు కుంటూ నవ్వాడు రామచంద్ర.

"వొటి పిచ్చి పిల్లవి నువ్వు నీమీద కోపమేవిటి? జాలిపడతాను."

"అ—బ్బా!"

పెళ్ళయ్యాక మొట మొదటి సారిగా — తాను అతని భుజాల చుటూ చేతులేసి ఆప్యాయంగా బలంగా అదుముకొంది లత ,

"ఎంత సుఖంగా ఉంది? ఎంత మూర్ఖురాల్ని? ఇలాంటి శాంతినీ సంతోషాన్నీ కాలదన్నుకుని నన్నునేనే నిప్పుల కుంపటిలోకి తోసుకున్నాను. లత గెడ్డం పటి ముఖమెత్తి చూసాడు రామచంద్ర—నిర్వరానందం ప్రతిఫలిస్తోన్న ఆ ముఖం అతని హృదయంలో మోహనగానాలు పాడింది— తన్మయత్వంలో తన ముఖంలోకి చూస్తోన్న రామచంద్ర పెదవులు చటుక్కున ముద్దు పెటు కొని అంతలో అతని గుండెల్లో తల దాచుకుంది లత—

"కొంచెం రోజుల్లో ఎంత ఎదిగిపోయావు లతా!" ఆప్యాయంగా అన్నాడు రామచంద్ర

"అవును— అంతకు ముందు ఏంతెలీదు— తెలిసాక ఏ ప్రత్యేకతా తోచలేదు — ఆ అనుభూతులకు దూరమయ్యాక— వాటినింక జన్మలో పొందలేనేమోనని బెంగ పెటు కున్నాక— వాటి విలువ

శ్యమయింది— అన్నయ్య నన్ను వెళ్ళనివ్వనన్నాడు. — నేనే గొలుసమ్మి వచ్చేసాను—"

"నా లతా!" మరింతగా దగ్గరకి తీసుకున్నాడు.

"కానీ......... కానీ,......." లత ఆగిపోయింది—

"ఏమిటి లతా!"

లత సంకోచంగా రామచంద్ర ముఖంలోకి చూసి ఆగిపోయింది—

"పరవాలేదు—చెప్పు—మన మధ్య ఇంకమీదట ఏ అరమరికలూ ఉండకూడదు—"

లత తలవంచుకుని దీనస్వరంతో అంది—

"నేను వారిజక్కయ్యంత అందంగా ఉండను—వారిజక్కయ్య కున్నంత తెలివీ లేదు—మరి..మరి... వారిజక్కయ్యను ప్రేమించినటు నన్ను ప్రేమించ గలరా? ఇంకమీదట మీరు..మరి..." ఒక్కక్షణం రామచంద్ర ముఖం నల్లబడిపోయింది—అంతలో పేలవంగా నవ్వాడు—లేచి వెళ్ళి పెటె తెరిచి బటల అడుగున చిన్న దంతం పెటెలో దాచిన ఉత్తరం తీసి లత కిచ్చాడు—

తెల్లబోతూ ఉత్తరం విప్పింది లత—

నా స్వామీ!

మనసారా పిలుచుకుంటున్నాను మిమ్మల్ని—ఇన్నాళ్ళకి—జీవితంలోంచి శాశ్వతంగా వెళ్ళిపోతున్న ఈక్షణాన ధైర్యంగా ఇలా పిలవగలుగుతున్నాను—ఇలా రాస్తుంటే ఇలా భావిస్తుంటే నా మనసు కెంత తృప్తిగా ఉందో, అది ఎలా పురులు విప్పి ఆడుతోందో మీరు ఊహించగలరా? అహ! ఊహించ లేరు—అది నా ఒక్కదానికే లభ్యమైన అపురూప వరం—

మీరు మొదటిసారిగా నా జీవితంలోకి వచ్చిన ఆ ప్రభాత సమయం—ఆ దివ్యక్షణం...ఎన్ని వేల జన్మలు తపసు చేసానో అలాంటి క్షణం నా జీవితం లోకి రావటానికి? మొత్తం నా జీవితాన్నే వెలిగించే దివ్యప్రేమ నన్నావరించుకొంది—అంతగా ప్రేమించ గలిగే హృదయం నాకు ప్రసాదించిన ఆ భగవంతు డెంత దయామయుడు? ఆనాటి నుండి కమ్మని పూలపరిమళాలలో, చల్లని వెన్నెల జల్లులలో, మెల్లని మలయమారుతాలలో,మీస్మృతే నన్ను సోకి నా హృదయానికి పారవశ్యం కలిగించేది—ఆ సౌఖ్యాన్ని మాటలలో పెట గలిగే శక్తి నాకు లేదు—ఈ అనుభూతి నిండించుకున్న నా మనసుకు కారుచీకట్లలోనూ కాంతిరేఖలు కనిపించేవి— చికాకుల్లోనూ సౌఖ్యం దోబూచు లాడేది. ఎంతటి దు:ఖంలోనూ హృదయాంతరాళంలో ఏదో ఆనంద వీచి నిరంతరమూ నన్ను ఊగిస్తూనే ఉండేది. ఈ అనుభవం ముందు—ఈ ఆనందం ముందు— మిగిలినవన్నీ ఇదివరకు నేను సౌఖ్యాలుగా భావించినవన్నీ తుచ్ఛాలుగా కనిపించాయి— అన్నింటినీ వదులుకుని, నా నుండే నన్ను వేరు చేసుకొని, నాకే సమంగా అర్థంకాని ఆ అపూర్వ భావనలో నా మనసు లయం చేసుకొని, నా బ్రతుకును అద్భుత గానానికి పల్లవిలా మార్చేసుకున్నాను—ఈ లోకంలో, ఈ బంధనాలతో నాకు నిమిత్తంలేదు. మామూలు పరిధిలో లౌకిక



చీకటి కడుపున...

[illegible]
గురించిన ఆలోచనలా లేవు. కానీ, మీ విషయం అలాకాదు—నాలా జీవితం నుండి విసిరి వేయబడ్డ వారు కారు. నిండుగా జీవిస్తూ ఆ జీవితం మీద్ద ఎన్నో ఆశలు, మమతలు పెంచుకున్నారు. అందుకే మీరు సుఖంగా ఉండాలని సుఖంగా బ్రతకాలని నా మనసు పరితపిస్తోంది. లతను ఆదరిస్తే కాని సుఖంలేదు. నన్ను నమ్మండి—లత కోసం చెప్పటం లేదు—మీ కోసమే చెప్తున్నాను—నాకు తెలిసిన మీ స్వభావాన్ని బట్టి లతతో కలిసి కాక మరే స్త్రీతోనూ మీరు సుఖంగా జీవించలేరు—లత కాక మరే స్త్రీ మీ ప్రక్కన నిలిచినా, చివరికి నేను నిలిచినా, మీ సున్నిత హృదయానికి ఏదో అపస్వరం ఛాయామాత్రంగా తోచకమానదు—ఆ [illegible] మీ మనసులో [illegible] మీకు సుఖమనేది ఉండదు—

మిమ్మల్ని వెళ్ళి లతను ప్రాధేయపడమని అనటంలేదు. ఆపని మాత్రం చేయకండి—కానీ తప్పకుండా త్వరలోనే అది మిమ్మల్ని వెతుక్కుంటూ వస్తుంది—ఆనాడు దాన్ని హృదయపూర్వకంగా ఆదరించండి—మానవ హృదయాల్లోని నైచ్యపు పొరాన్ని చూసి చూసి విసిగిపోయిన నేను మీలో ఔన్నత్యాన్ని వెంటనే గుర్తించగలిగాను—ఆత్మ అనే దాన్ని పొందికూడా బుద్ధిపూర్వకంగా దాన్ని దారుణంగా క్షోభిల్ల చేసుకున్న నేను మిమ్మల్ని ప్రేమించగలిగిన క్షణంలోనే ఆత్మార్పణ చేసుకో గలిగాను—

లత అలాకాదు— అసలు లోకమంటే తెలియనిది. జీవితమంటే అర్థంకానిది. నాన్నగారి నిర్లక్ష్యమూ, అమ్మ అనారోగ్యమూ, అన్నయ్య రౌడీతనమూ—దానికి మంచీ, చెడ్డా చెప్పేవాళ్ళు కూడా లేకపోయారు— అందుకే అదలా తయారయింది—నాకు తెలుసు. ఆడంబరాలంటే మోజు—డబ్బంటే వ్యామోహం—అసలు ప్రేమంటేనే తెలియక పోవటం—ఇవన్నీ లతలో ఉన్నాయి. అయినా దాని మనసు పసి పాప మనసులా స్వచ్ఛమైంది—ఏనాటికైనా దాని మనసుకు చైతన్యం కలిగి మిమ్మల్ని ప్రేమించగలుగుతే, తప్పకుండా మీ జీవితాన్ని సౌఖ్యవంతం చెయ్యగలదు.


నాకు ఆత్మహత్య ఇష్టంలేదు—ఆత్మహత్యకు సిద్ధపడగలుగుతే ఏనాడో ఆత్మహత్య చేసుకునే దానిని—కానీ, ఇవాళ నా ఇష్టానికి వ్యతిరేకంగా—లత కోసం లత సౌఖ్యం కోసం ఆత్మహత్య చేసుకుంటున్నాను—మీ మీద నాకు గల ప్రేమను నా అనుభవంలో ఉన్నట్లుగా మీరు కాని, లత కాని అర్థం చేసుకోలేదు—నేను బ్రతికి ఉంటే నా దగ్గిరకు రావాలనే ప్రలోభం ఏనాడో ఒకనాడు, మిమ్మల్ని వశపరచుకోవచ్చు. తనను కంటె తన భర్త అత్యధికంగా ప్రేమించే మరో స్త్రీమూర్తి ఉందన్న విషయం లత మనసును కోస్తూనే ఉంటుంది. అందుకే చివరిసారిగా మీకీ ఉత్తరం రాస్తూ—ఈ జీవితంలోంచి, నన్ను చుట్టుకున్న విషవలయాల్లోంచి శాశ్వతంగా సెలవు తీసుకుంటున్నాను—మీకీ ఉత్తరం అందేసరికి నేను బ్రతికి ఉండను—నా అంత్యక్రియలు మీరే జరిపించండి. నాకున్న ఆస్తి ఒక్కమేడ. అది మీకూ లతకూ పుటబోయే సంతానానికీ చెందాలని విల్లు రాసి రిజిస్టర్ చేయించాను—కాదనకండి—

ఈ లోకంలో ఉన్నా, ఏ లోకాలలో ఉన్నా—ఏ ఆకారంలో నిలిచినా, సర్వదా మీ

వారిజ..........................

మొట మొదటిసారిగా వారిజను తల్చుకుని, వారిజ కోసం హృదయపూర్వకంగా కుమిలింది లత.

(అయిపోయింది)



రంగులరాజ్యం పెంగ్విన్


దక్షిణధ్రువ ప్రాంతంలో, అంటార్కిటికాలో ఉండే చిత్రమైన పక్షి పెంగ్విన్. వీటి రెక్కలకు ఈక లుండవు. రెక్కలు రెండు ఈద డానికి వీలుగా తెడ్లు అయ్యాయి. వీటి సాయంతో, నీటి అడుగున చక్కగా చేపల లాగా ఈదుకొంటూ పోతాయి. ఎగరడం బొత్తిగా మర్చి పోయాయి.

దక్షిణధ్రువ ప్రాంతాల్లో ఎక్కువగా మానవ ప్రమేయం లేదు. వేలకొలది పెంగ్విన్ పక్షులు హాయిగా చీకూ, చింతా లేకుండా ఉంటాయి. అవసరం వచ్చినప్పుడు నీటిలో చేపల్ని తింటాయి. ఒక్కొక్కసారి కొన్ని కలిసి కట్టుగా వేట సాగిస్తాయి. 20–30 చేరి నీటిలో వరసగా కూడి, ఒక మూలకు ఈదుకొంటూ చేపల్ని తరుముతాయి. ఆ తరవాత కలిసి చేపల్ని పట్టి తింటాయి.

పెద్ద పెద్ద పెంగ్వినులు 3 అడుగుల పరిమాణంలో ఉంటాయి. చిన్న జాతులు $1\frac{1}{2}$ అడుగుల వరకు ఉన్నవి. దక్షిణ ఆస్ట్రేలియా, న్యూజిలాండులలో ఉంటాయి.

తల్లి పెంగ్విన్‌లు ఒకటి, రెండు గుడ్లు పెడతాయి. ఆడదే వాటిని పొదుగుతుంది. మగ పెంగ్విన్ పోయి తనకు, తన కుటుంబానికి ఆహారంకోసం వేట సాగిస్తుంది. ఒక్కొక్కసారి కొన్ని పెంగ్విన్ పక్షులు దట్టమైన మంచు కింద కప్పబడి పోతాయి. అయినా కొంత కాలం తరవాత హాయిగా కుటుంబం అంతా బయటకు వచ్చేస్తాయి!

—జమ్మి కోనేటిరావు


మర్ఫీ
ఇంటిలో అందరి ఆహ్లాదమునకు!
మర్ఫీ
ఇప్పుడు
పమ్ము ట్రాన్సిస్టర్‌లలో
నమ్మకమయినది
NAS 154
ముసాఫిర్
మోడల్ టిబి 0820
రూ. 328-00
మ్యూజిషియన్
మోడల్ టిబి 0500
రూ. 125.00
మోడల్ టిబి 0818
రూ. 415.00
మిగ్-2
మోడల్ టిబి 0579 II
రూ. 220.00
మినిమాష్టర్-3
మోడల్ టిబి 0585
రూ. 278.00
ధరలు ఎక్సైజ్ పన్ను తోసహా మాత్రము — అమ్మకపు ధర ఇతర స్థానిక ధరలు అదనము.
(ధరలో బ్యాటరీ ధర చేర్పబడలేదు)



'బంగారుగాజులు'లో నాగేశ్వరరావు, విజయనిర్మల.

సినిమా

శ్రీ ఎస్. భావనారాయణను నిర్మాతగానే పరిచయం చేసుకున్న మీరు ఈ సంవత్సరం దర్శకునిగాకూడ చూడగలరు. పరిశ్రమలో దాదాపు ముప్పదియేండ్ల అనుభవం గడించిన భావనారాయణకు ఈ బాధ్యత యేమంత పెద్దదిగాదు. కానీ ఒకేవ్యక్తి నిర్మాణాన్ని, దర్శకత్వాన్ని నిర్వహించడం కష్టతరమనిపించినా, పలు శాఖల్లో ప్రవీణతపొందిన ఈయన చేపట్టిన ఈ కార్యం సఫలీకృతమై, చక్కటి ఫలితాన్ని యివ్వగలదని ఆశించవచ్చు. తొలి ప్రయత్నంగా ఒక జానపద చిత్రానికి దర్శకత్వం నెరపుతున్నారు. కాంతారావు, రాజశ్రీ, సత్యనారాయణ, రాజబాబులు ముఖ్యపాత్రలను పోషిస్తున్న ఈ చిత్రంలో అప్పలరాజు సంగీత దర్శకుడి స్థానంలో సముచితమయిన పాటలను విన్పిస్తున్నారు. పి బి. శ్రీనివాస్ పాడిన దాశరథి సాహిత్యానికి అప్పలరాజు అందించిన ట్యూను మొన్న విన్నాను. వాల్గు రాగాలను సమ్మిళితంచేసి స,రి,గ,మ, పదనిసలకు రసజ్ఞులకు రుచించే విధంగా తయారు చేసారనడం అతిశయోక్తి కాదు. అదేగాక. డాక్యుమెంటరీ చిత్ర నిర్మాతగా ప్రసిద్ధినందిన దుర్గారావు కో-డైరెక్టరుగా ఈ చిత్రానికి పనిచేస్తున్నారు. చిత్రం యొక్క షూటింగు గోల్డెన్ స్టుడియోలో జరుగుతూంది.

* * *

బహుముఖ ప్రజ్ఞా ప్రాభవాలు

హాస్యనటనలో కొత్త దనాన్ని ప్రతి చిత్రానికీ కనబర్చే పద్మనాభం మద్రాసులో కాలూనిన రోజుల్లో పడ్డ శ్రమకు తగ్గ ప్రతిఫలం ఆ సర్వేశ్వరుడు అనుగ్రహించి, ఆతన్ని ఒకస్థాయికి తీసుకొచ్చాడు. మెట్టుకు పై మెట్టు విజయాన్ని సాధిస్తూ, నటనా వృత్తిలో వుంటూనే నిర్మాణానికి పుపక్రమించి,



'బంగారుగాజులు'లో భారతి, శశిరేఖ.

మూడు చిత్రాలను నిర్మించి లాభాలను ఆర్జించి నాల్గవ చిత్రమయిన 'శ్రీరామకథ'ను డైరెక్టుచేస్తూ తనలోని బహుముఖ ప్రజ్ఞా ప్రాభవాన్ని ప్రేక్షకులకు కనబరుస్తున్నాడు. పద్మనాభం డైరెక్షన్ ఎలావుంటుందా అని మొదట్లో మీరు సందేహపడినా, చిత్రంచూచి యితనిలో యింతటి శక్తి సామర్థ్యాలున్నాయా అనే సందేహం మీలో కల్గకమానదు.

ప్రసాద్ స్టూడియోలో నిర్విరామంగా షూటింగు జరుపుకుంటున్న 'శ్రీ రామకథ'లో ముఖ్య పాత్రధారులుగా



'అత్తగారు-కొత్తకోడలు'లో కృష్ణ, విజయనిర్మల.

గుమ్మడి వెంకటేశ్వరరావు విష్ణుభక్తి పరాయణుడుగా నటించిన సన్నివేశం మిమల్ని స్తంభీభూతుల్ని చేస్తుంది. శ్రీరాముడిగా హరనాథ్ ఆనాటి రఘుకుల నాయకుడు యిలా వుండేవాడా అనిపించే విధంగా వున్నాడు. శ్రీదేవిగా జయలలిత నారదుడుగా పద్మనాభం నటిస్తున్న యీ చిత్రంలో అంజలీదేవి, ప్రభాకరరెడ్డి, రేలంగి, బాలకృష్ణ, గణేష్ ముఖ్యభూమికల్ని ధరిస్తున్నారు. కోదండపాణి అందించే సంగీతాన్ని బాలసుబ్రహ్మణ్యం గాత్రం ద్వారా మనం వినబోతున్నాం. కెమెరాను సత్యం సవ్యంగా నడిపిస్తున్నారు. పద్మనాభంకు చేదోడువాదోడుగా రామచంద్రరావు నిర్మాణ వ్యవహారాన్ని సక్రమంగా నిర్వహిస్తూ, రేఖాఅండ్ మురళీ ఆర్ట్సు యూనిట్‌కు తేజోరూపాన్ని తెస్తున్నారు.



'సుడిగుండాలు'లో ప్రసన్నరాణి, కృష్ణరాజు.



'జీవితాలు'లో రత్నశ్రీ.

* * *

తెలుగు చిత్ర కథాగమనంలో నూతన పంథా

క్యారెక్టరునటి శ్రీమతి జి. వరలక్ష్మి బుర్రకథ చెప్పడంలో సిద్ధహస్తురాలు. ఆమె ఒక నృత్యకేంద్రాన్ని స్థాపించి మూర్తీభవించిన నాట్యకళా లలామలను తయారుచేసింది. ఆమె చూపిన ప్రోత్సాహమే గుమ్మడిచే రంగస్థలాన్ని నిర్మింపచేసింది.

ఎప్పుడు, ఎక్కడ ఎందుకు అనే ప్రశ్నకు సమాధానం బాలా ప్రొడక్షన్స్ 'బంగారు సంకెళ్లు' చిత్రంలో చూచి సందేహ నివృత్తి చేసుకోండి. తెలుగుచిత్ర కథా గమనంలో నూతన పంథాను కనుబరుస్తున్న దర్శకుడు రామినీడు యీ చిత్రానికి యీనాడయిన సాంఘికాన్నే యెప్పటికీ తియ్యాలనే పదం మీనోటివెంట వచ్చే స్థాయిలో 'బంగారుసంకెళ్లు' సర్వలక్షణ సమన్వితంగా సింగారించుకుంటూంది. శ్రీమతి జమునా రమణారావు, హరనాథ్, గుమ్మడి. ప్రభాకరరెడ్డి, రాజబాబు, రమాప్రభ, రావికొండలరావు, అల్లు రామలింగయ్య మరియు జి. వరలక్ష్మి ప్రధాన పాత్రలను ధరిస్తున్న యీ సందేశాత్మక సాంఘికంలో కెమెరామెన్ వి. ఎస్. ఆర్. స్వామి కోణాలు శక్తివంతమయిన ఫలితాల్ని యిస్తున్నాయి. చాంద్‌నుండి పసందయిన పాటల్ని విని మరుసంవత్సరం అతనిచే మరికొన్ని పాటలు వినాలి అని అనే విధంగా మ్యూజిక్ అమర్చబడింది. ఈ చిత్రాన్ని వి. సత్యనారాయణ, విక్రంసింహాలు నిర్మిస్తున్నారు. ఆంధ్రాలో పూర్ణాపిక్చర్సు విడుదల చేస్తారు.

* * *

సినిమా డైరీ

● మరాఠీ చిత్రాల బహుమతి ప్రదానోత్సవం బొంబాయి రంగభవన్‌లో మే 1 న జరిగింది. రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ డి. ఎస్. దేశాయ్ అధ్యక్షతన ఆచార్య పి. కె. అత్రే బహుమతులను పంచి పెట్టారు.

● స్పెయిన్‌లో జరుగనున్న 13 వ అంతర్జాతీయ ఫిలిం ప్రదర్శనోత్సవంలో భారత ప్రభుత్వం తరఫున ఆర్. డి. బన్సల్ నిర్మించిన 'చారులత' పాల్గొంటుంది. ఈ చిత్రాన్ని సత్యజిత్‌రాయ్ డైరెక్టు చేశారు.

● వాసూమీనన్ నిర్మిస్తున్న హిందీ "నాన్"లో కామినీ కౌశల్ ఒక ముఖ్యపాత్రను ధరిస్తుంది. ఈ చిత్రంలో హేమమాలిని— జితేంద్ర నాయకీ నాయకులు.

● భారత్ ఫిలింస్ "అంజల్‌పెట్టై" చిత్రంలో జయలలిత స్థానే నాయికగా సరోజాదేవి నిర్ణయించబడింది.

● సత్రాజిత్‌పాల్ నిర్మిస్తున్న "అమానత్"లో మనోజ్‌కుమార్ నాయకుడి పాత్రను పోషిస్తున్నారు.

● శ్రీ చిత్రమహల్ నిర్మిస్తున్న సాంఘిక చిత్రంలో సరోజాదేవి— రవిచంద్రన్ నాయకీ, నాయకులుగా నటిస్తున్నారు. ఈ చిత్రానికి శ్రీమతి జ్యోత్స్నామిరాసీ కథ వ్రాశారు.

● తమిళ నటుడు శ్రీ వి. గోపాలకృష్ణన్ అమెరికాదేశం 45 రోజులు పర్యటించనున్నారు. ఈ పర్యటనకాలంలో వీరు అమెరికా ప్రభుత్వ అతిథిగా వుంటారు.

పరిచయం:



ఛాయాగ్రహణచతురుడు వి. ఎస్. ఆర్. స్వామి

"పువ్వు పుట గానే పరిమళిస్తుంది" అన్నట్లు కెమెరామెన్ వి. ఎస్. ఆర్. స్వామి తన ఆరవ యేటనే సహజ సౌందర్యం పుటి పడే ప్రకృతి దృశ్యాలని చూడగానే చేతిలో కెమెరా తీసుకుని వాటిని తీసేందుకు ప్రయత్నించేవాడు. వయస్సు పెరుగుతున్న కొద్దీ స్వామికి ఛాయాగ్రహణంపై మక్కువ ఎక్కువ అవుతూ వచ్చేది. అందుకే గుడివాడలో కళాశాల విద్యాభ్యాసం ముగియగానే రాజ్యలక్ష్మి సంస్థలో అప్రెంటీస్ కెమెరామెన్‌గా చేరాడు. రవికాంత్ నగాయిచ్ వద్ద శిక్షితుడయ్యాడు. ఈ యువకుని వుత్సాహాన్ని పసిగట్టిన డూండీశ్వరరావు "గూఢచారి 116" చిత్రానికి కెమెరామెన్‌గా నియమించారు. 'రవికాంత్ నాకు గురువు, దైవం, ప్రాణం' అంటాడు స్వామి. పహిల్వాన్ కాంతారావు నిర్మించిన "అసాధ్యుడు"లో స్వామి పనుల్ని తేలింది. ప్రతి సన్నివేశాన్ని సరయిన కోణంలో చిత్రించి చిత్ర విజయానికి ముఖ్య కారకుడయ్యాడు.

తక్కువ లైటింగ్‌లో చక్కటి ఫలితాలన్ని తెస్తూ, అవుట్‌డోర్ దృశ్యాలను రమణీయంగా చిత్రించి, వున్న అందాన్ని రెటింపుగా చూపగల నేర్పరి. ఫిలిము వృథా చెయ్యకుండా, ఆరంభంలోనే క్వాలిటీని కొను చేసి చక్కటి ప్రమాణాన్ని నెరపడానికి ప్రయత్నిస్తూ, నిర్మాతకు లాభకారిగా వుండడానికి ప్రయత్నించే యీ యువకుడు యిప్పుడు మూడు ప్రముఖ చిత్ర నిర్మాణ సంస్థలకు పని చేస్తున్నాడు. క్రమశిక్షణ, వృత్తిలో ఏకాగ్రతవున్న స్వామికి చిత్రసీమలో చక్కని భవిష్యత్తు ఉందనటంలో సందేహం లేదు.

సినిమా

ఆదర్శ కుటుంబానికి నిదర్శనం

'చదరంగం' లాంటి ఉత్తమ చిత్రాన్ని నిర్మించి విశేష బహుమతు లందుకున్న ఎస్. వి. ఆర్. ఫిలింస్ తమ రెండవ కానుకగా సమర్పిస్తున్న 'బాంధవ్యాలు' ప్రేక్షకులచే సెభాషనిపించుకోగల రీతిలో కరుణాత్మకంగా చిత్రించబడింది. ఒక కుటుంబంలో అన్నదమ్ములు యెంత అన్యోన్యంగా వుండగలరో, తమ్ముడిభార్య బావను దైవంగా భావించి వారి శ్రేయస్సునే సదా ఆకాంక్షిస్తూ, తన్ను, తన భర్తను, కన్న కుమారుల్నికూడ విస్మరించి ఆ దైవసమానుడయిన బావను కళ్లల్లో పెట్టుకుని కాపాడుతుంది. ఈ మూడుపాత్రలను ఎస్. వి. రంగారావు, సావిత్రి, ధూళిపాళ అతి సహజంగా నటించి ఒక ఆదర్శ కుటుంబం ఎలా వుంటుందో వివరించారు. ప్రేక్షకులచే కంట తడిపెట్టించే సన్నివేశాలు ఒకటా, రెండా, మీరే చూచి అనుభూతినందుకోగలరు. సాలూరి హనుమంతరావు సంగీతాన్ని విన్పించారు. చంద్రమోహన్ — లక్ష్మిలు యువజంటగా నటించి జనానికి కన్నుల పండువు గల్గిస్తారు. శ్రీ నందనరావు తన సహకారాన్ని, సహాయాన్ని రంగారావుకు అందిస్తూ చిత్రాన్ని స్పీడ్‌గా నిర్మించడంలో తీవ్రంగా కృషిచేశాడు. శ్రీ బడేటి సత్యనారాయణ నిర్మించిన యీ సాంఘిక చిత్రం జూన్ మొదటివారంలో పూర్ణా పిక్చర్స్ విడుదల చేస్తారు.

*   *   *

జిత్తులమారి రాజనాల. ఆయనకు పోకిలా పోకడలు అలవడేకూతురు విజయలలిత. ఈమెకు వింత వింత పనులను చెయ్యడమంటే సరదా. అందుకే ఒకరోజు కౌబాయ్ డ్రస్సులోవచ్చి తన తండ్రిని అదరగొడుతుంది. చేతిలో తుపాకి పెట్టుకుని ఊ... కమాన్— హ్యాండ్స్ అప్, గో, క్విక్ తలుపుతీయ్ లక్ష...లక్షరూపాయలు కావాలి అని బెదిరిస్తుంది. తీరామాస్తే అవచ్చింది మరెవ్వరోకాదు— తన కూతురేనని తెలిసి 'యిదేమి టమ్మా వేళాకోళం' అంటాడు రాజనాల. రాజనాలకు విజయలలిత కూతురేమిటి అని మీరడగొచ్చు. ఈ రసవత్తరమయిన సన్నివేశం చిన్నబ్రదర్స్ 'కుంకుమ భరిణె'లో కన్పడుతుంది. శ్రీ వేదాంతం రాఘవయ్య దర్శకత్వంలో ఆరురీళ్ళచిత్రం తయారైంది. ఆదినారాయణరావు సంగీతాన్ని విన్పిస్తున్నారు. దుర్గై కెమెరాను కదిలిస్తున్నారు. ముఖ్యపాత్రలను అంజలి

మీకు తెలుసా?

ప్రముఖనటి కృష్ణకుమారికి డిటెక్టివ్ పుస్తకాలు చదవడం ఒకసరదా.

నటి వాణిశ్రీకి చల్లని నీళ్లల్లో జలకాలాడడం సరదా.

నటి విజయనిర్మలకు 'పణమా— పాశమా' చిత్రంలో నటించిన తర్వాత అలేక్ అవెడి బిరుదం వచ్చేసింది.

క్యారెక్టర్ నటులు గుమ్మడి వెంకటేశ్వరరావుకు రాత్రి యే జాము కు యింటికి వచ్చినా, పుస్తకాలను తిరగెయ్యడం అలవాటు.

నటి కాంచన సర్వదా తన పీము కుక్కను కూడ తీసుకెళ్తుంది.

నటి సావిత్రికి తన యింట్లో వృక్షసంపదను పెంచడం ఒక అలవాటు.


వాహినీ స్టుడియోలో ప్రతిరోజూ యేదేని ఒకమార్పు కన్పడుతూ వుంటుంది.

నటుడు చంద్రమోహన్‌కు తమిళ సినిమాలను తదేకంగా చూడడం అలవాటు.

నిర్మాత ప్రసాద్‌కు నిమ్మతోటలను కొనడం సరదా.



'రాజయోగం'లో రాజశ్రీ.



'నవ్వులు పువ్వులు'లో చలం, సి.ఐ.డి. అఫీసర్‌గా దర్శకుడు శ్రీనివాస్

సినిమా

దేవి, కాంతారావు, రంగారావు, శోభన్ బాబు, రాజశ్రీ, పద్మనాభం, గీతాంజలి, సీమరాజా, ఆనందమోహన్ ధరిస్తున్నారు. రాజనాలవేస్తున్న వేషం హాస్యంతో కూడుకున్న విలన్‌పాత్ర. ఒకప్రక్క నవ్విస్తూ, మరియొకప్రక్క నాయికా నాయకుల్ని యేడ్పిస్తాడు. హైద్రాబాదులోని వీధుల్లోను, పరిసర ప్రాంతాల్లోను కొన్ని ముఖ్యఘట్టాల్ని చిత్రీకరించి వెంటనే వీనస్ స్టుడియోలో విజయలలిత యింటి సెట్టులో వర్కు జరిపించారు. దర్శకునికి శేఖర్ తోడ్పడుతున్న వైఖరిని గమనించి నప్పుడు, ఆ యువకునికి చేరువలోనే దర్శకుడయ్యే అదృష్టంవుందని నిర్ణయించాను. క్రమశిక్షణగల యూనిట్ చిన్నిబ్రదర్స్‌కు వుండడంవల్ల షూటింగ్ కార్యక్రమం సాఫీగా సాగిపోతుంది. ఈ చిత్రాన్ని ఆగస్టువరకు విడుదలచేసే వుద్దేశం తమకులేదని, 'మహాకవిక్షేత్రయ్య'ను అత్యుత్తమ కళాఖండంగా రూపొందించాలని వువ్విళ్ళూరుతున్నట్లు చెపుతూ, నాగేశ్వరరావు క్షేత్రయ్యను పునర్జీవితుడ్ని చెయ్యగల నటనను ప్రదర్శిస్తాడనే నమ్మకం తమకున్నట్లు ఆదినారాయణరావు వ్యక్తపరిచారు.

*　　*　　*

సూర్యకాంతానికి ముగ్గురు కొడుకులు పెద్దవాడయిన సత్యనారాయణ యీమెకు సవతికొడుకు. ఉదయంనుండి సాయంత్రం వరకు పొలం జీవితానికే సరిపెట్టుకునే వాడు. మిగతా యిద్దరు కొడుకులు హరనాథ్, కృష్ణలు వరుసగా మృదుస్వభావాన్ని, గడుగ్గాయితనాన్ని కలిగివుండేవారు. కూతురు రమాప్రభ సూరమ్మకు గారాబు పట్టి.

తల్లి ఆజ్ఞలేనిదే చీమ అయినా కుట్టరాదు. అంటే యింట్లో కాఫీకూడ ఆమెతోచెప్పి త్రాగాలి. ఈవిడ కుడబ్బంటే ప్రాణం. అందుకే పెళ్ళయిన రమాప్రభను (కట్నం భయంతో) భర్తయింటికిపంపదు. పాపం...రాజబాబు రమాప్రభ పేరుస్మరిస్తూ జీవితాన్ని గడుపుతుంటాడు. సవతి కొడుకును, కోడలిని రాచి రంపాన పెట్టుకుంటూ యింట్లో నరకాన్ని యేర్పరుస్తుంది సూర్యకాంతం. సూరమ్మ తమ్ముడు రంగారావు తెనెవ్వూసినకత్తి. ఎలాగయినా ఆమె ఆస్తిని కాజేయాలని అక్కడే మకాం వేస్తాడు.

లత, రమలు ప్రాణస్నేహితురాండ్రు. అందుకే యిల్లువదలివచ్చిన జయంతిని ఆమె ప్రేమించిన హరనాథ్‌కిచ్చి వివాహం చేస్తుంది విజయనిర్మల. ఇది యిలావుండగా సూరమ్మ సవతికొడుకుపై దొంగతనాన్ని అంటగట్టి యిద్దర్ని యింటినుండి బైటికి గెంటేస్తుంది. ఈవార్తవిన్న హరినాథ్ ఆస్తిలో భాగాన్ని యివ్వబోతాడు. కాని సత్యనారాయణ దానికి ఒప్పుకోక పొలం, పుట్టా బాధ్యతల్ని హరనాథ్‌కే అప్పగిస్తాడు.

ఈ సన్నివేశం కల్పనాచిత్ర 'అత్తగారు కొత్తకోడలు' చిత్రంలోనిది. శ్రీ బాబూరావు నిర్మిస్తున్న యీచిత్రాన్ని ఆంధ్రాలో పూర్తా పిక్చర్స్ విడుదలచేస్తారు. సినికొట్టి కథకు ఆత్రేయ సంభాషణలు వ్రాశారు. పాటల్ని ఆత్రేయ, దాశరథి, ఆరుద్ర,



'పగటిదొంగలు'లో భారతి, రవిచంద్రన్.

కొసరాజులు రచించారు. కెమెరాను కె. ఎస్. ప్రసాద్, సంగీతాన్ని జి. కె. వెంకటేష్, అర్ట్కును సూరన్న, నిర్మాణ నిర్వాహణను జి. వాగేశ్వరరావు సక్రమంగా నెరపిన చిత్రానికి అక్కినేని సంజీవి దర్శకులయితే వారికి సహాయకులుగా హరి. పి. డి. ప్రసాద్, జి. రాంమోహన్‌లు చిత్ర నిర్మాణానికి తోడ్పడి పెద్యూలు ప్రకారం షూటింగు పూర్తిచేసారు.

* * *

సీతారామ్మ ప్రొడక్షన్స్ అనేడి నూతన చిత్ర నిర్మాణ సంస్థ తమ తొలి ప్రయ



'ముహూర్తబలం'లో జమున.

త్నంగా 'పోస్టుమేన్ రాజు' అనే చిత్రాన్ని ఆంధ్ర ప్రేక్షకులకు అందిస్తున్నారు. జయలలిత, రవిచందర్ నాయకీ, నాయకులుగా నటించిన యీ చిత్రంలో జయశంకర్, నాగేష్, పండరీబాయి, షీలా, రామదాసు సహాయ భూమికల్ని ధరించారు. శ్రీ ఎం. ఎస్. విశ్వనాథం, రాఘవులు సమకూర్చిన బాణీలకు ఘంటసాల, లీల, ఎల్. ఆర్. ఈశ్వరి శ్రావ్యమయిన గొంతునిచ్చారు. శ్రీ వి. ఎస్. బోసు నిర్మించే యీ చిత్రం జూన్ మాసాంతానికి విడుదలౌతుంది. ఈ చిత్రానికి మాటలు, పాటలను రాజశ్రీ వ్రాసారు. కె. శంకర్ డైరెక్టు చేశారు.



'మూగజీవులు'లో రాజకుమార్, జి. వరలక్ష్మి, ప్రసన్నలక్ష్మి.

ప్రస్తుతం చిత్ర నిర్మాణం శ్యామల్ స్టుడియోలో జరుగుతూ వుంది.

కన్నతల్లికే ఉరిశిక్ష

రాజ్యాన్ని కోల్పోయిన రాజనాల అరణ్యంలో ఒక మునీశ్వరుని వల్ల శాపం పొంది మతివిహీనుడై తిరుగుతుంటాడు. సాగరయ్య పేరుతో చెలామణి అవుతున్న రాజకుమారుడు (కాంతారావు) దుష్టుడయిన సత్యనారాయణ బారినుండి గీతాంజలిని రక్షిస్తాడు. కాంతారావు తన శక్తి, సామర్థ్యాలను ప్రదర్శించి విదర్భకు చక్రవర్తి అవుతాడు. ఆ దేశపు రాకుమారి రాజశ్రీని వరిస్తాడు. విధివశాత్తు మహారాణిగా

సినివహా

ఉండిన పుష్పకుమారి దాసిగా వరహాలశెట్టి దగ్గరచేరి, అతన్ని చంపాడనే నేరాన్ని ఆమెపై మోపుతారు. తన తల్లికే ఉరిశిక్ష విధిస్తాడు కాంతారావు. ఇలాంటి రసవంతమయిన ఘట్టాలు యెన్నో చూడగలరు మీరు. ఎందులో? మేకప్ వీరరాజు నిర్మిస్తున్న 'రాజయోగం'లో సుబ్బరామదాస్ దర్శకత్వంలో సర్వాంగసుందరంగా తయారయిన యీ జానపద చిత్రం విభిన్న ప్రేక్షకావళికి నచ్చుతుందని రషస్ చూసినవారు చెప్తున్నారు.



'రాము'లో జమున, మాస్టర్ బాబు.

పేదరికంలో స్వర్గం

దాశరథి వ్రాసిన 'నీవే నా కనులలో నీవే నా మనసులో...నేనే నీ నీడగా, నిలిచియుందు బ్రతుకులో' అని సుశీల పాడగా, జయంతి తన భర్త జగ్గయ్య రూపురేఖా విలాసాన్ని, ఆయన సౌశీల్యాన్ని చూచి మురిసిపోతూ ప్రదర్శించిన అభినయం చాలా సహజంగా వుంది. జగ్గయ్య బీదవాడయినా సౌమ్యుడు. సుగుణవంతుడు. భార్యను పువ్వుల్లో పెట్టి కాపాడుకుంటూ వుంటాడు. దంపతులొకరినొకరు అర్థం చేసుకుని పేదరికంలోనే స్వర్గాన్ని అనుభవిస్తుంటారు. ఈ సన్నివేశం శ్రీదేవి కంబైన్స్ నిర్మిస్తున్న 'చుట్టరికాలు'లో చూడగలరు. శ్రీ పేకేటి శివరాం దర్శకత్వంలో జగ్గయ్య; గుమ్మడి, శోభన్‌బాబు, జయంతి, లక్ష్మి, బాలకృష్ణ, అల్లు రామలింగయ్య, రమాప్రభ తమకిచ్చిన పాత్రలను సక్రమంగా పోషించారు. శ్రీ ఘంటసాల సంగీత సారథ్యంలో ఆరు పాటలు రికార్డు చెయ్యబడ్డాయి. అయిదింటిని దర్శకుడు చిత్రీకరించారు. ఈ చిత్రంలోని కొన్ని ముఖ్యపాత్రలలో కృష్ణకుమారి, కాంతారావు, సత్యనారాయణ అతిధులుగా అగుపడ్తారు. చిట్టిబాబు చక్కటి ఫొటోగ్రఫీని కల్పింప చేసిన యీ చిత్రాన్ని తోట సుబ్బారావు జ్యోతి ఫిలింస్‌కు నిర్మిస్తున్నారు. జూన్ రెండవ వారంలో యీ చిత్రం విడుదల చేయాలని, నిర్మాతలు అభిప్రాయం.

ముప్పాతిక భాగం

రమణీయ ప్రకృతిలో చిత్రీకరణ

'మల్లీశ్వరి', 'బంగారుపాప' లాంటి కళాఖండాల్ని ఆంధ్ర ప్రేక్షకులకు అందించిన శ్రీ బి. ఎన్. రెడ్డి 'బంగారు పంజరం' మొదటి షెడ్యూలును శ్రీశైలంలో ముగించుకుని, రెండవ షెడ్యూలును వాహిని స్టుడియోలోవేసి నాయికా, నాయకులకు సంబంధించిన కొన్ని సన్నివేశాలను చిత్రీకరించి, మూడవ షెడ్యూలును ఏర్కాడ్‌లో నాయికా, నాయకుల యుగళ గీతాల చిత్రీకరణతో వాల్యు రీళ్ల చిత్రాన్ని ఒకనెల తిరగకముందే పూర్తిచేశారు.

మల్లీశ్వరి తర్వాత బి. ఎన్. రెడ్డిగా



'కలెక్టరు దళ్లు'లో రాజశ్రీ

డేవులపల్లి కృష్ణశాస్త్రి, రాజేశ్వరరావుల కాంబినేషన్ ఈ పౌరాణిక చిత్రానికి ప్రత్యేక శోభను చేకూర్చక మానదు. కథ, సంభాషణలను పాలగుమ్మి పద్మరాజు, ఆర్టుమ శేఖర్, ఫొటోగ్రఫీని పి. ఎస్. మణి, మేకప్‌ను రూపశిల్పి కుమార్, నృత్య దర్శకత్వాన్ని వెంపటి చినసత్యం, సహకార దర్శకత్వాన్ని పి. వి. రమణ నిర్వహించిన ఈ చిత్రంలోని ముఖ్యపాత్రలను వాణిశ్రీ శోభన్‌బాబు, రమణారెడ్డి, రాజబాబు, ముక్కామల, కాకరాల, వల్లభ జోస్యుల శివరాం, త్యాగరాజు, శ్రీరంజని, పండరీబాయి, బేబిరాణి ధరిస్తున్నారు.

మండుటెండలకు మద్రాసులో ఆగలేక చల్లని ఏర్కాడ్ కొండలకు వాహిని యూనిట్ తరలివెళ్ళి, వేసుకున్న షెడ్యూలును పూర్తిచేసుకుని మే 21కి మద్రాసు చేరుకున్నారు.

ఈ చిత్రంయొక్క ముఖ్యాంశిక భాగాన్ని ప్రకృతి రామణీయకమయిన సుందర ప్రదేశాల్లో షూట్‌చేసి, చిత్రాన్ని సర్వజన రంజకం చెయ్యాలని శ్రీ బి. ఎన్. రెడ్డి అభిప్రాయపడుతున్నారు

—శ్రీనివాస్

అవీ-ఇవీ...

వివాహం

విజయవాడ వాస్తవ్యులు ఆంధ్రపత్రిక, హిందూ ఏజెంటు, ప్రముఖ ఎడ్వర్టైజింగ్ కన్సల్టెంట్ శ్రీ నిమ్మగడ్డ వెంకట కృష్ణారావు అయిదవ కుమారుడు చి. రామప్రసాద్‌కు, పశ్చిమ గోదావరి జిల్లా పెదపాడు వాస్తవ్యులు శ్రీ కాకరాల అచ్చయ్య జ్యేష్ఠ కుమార్తె చి. ని. శ్యామలాదేవికి మే 4 వ తేదీ ఉదయం ఏలూరు కేసరి పిక్చరు ప్యాలెస్‌లో వైభవంగా వివాహం జరిగినది. పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావు దంపతులు, శ్రీయుతులు శివలెంక రాధాకృష్ణ, దుక్కిపాటి మధుసూదనరావు, అనుమోలు వెంకట సుబ్బారావు, కొట్టగడ్డ శ్రీనివాసరావు, చెరుకూరి పూర్ణచంద్రరావు, పర్వతనేని చంద్రశేఖరరావు, కె. యల్. యస్ ప్రసాద్, కొమ్మారెడ్డి సూర్యనారాయణ, డి. విశ్వనాథశర్మ, ప్రభృతులు, పెక్కుమంది బంధుమిత్రులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అనేకమంది మిత్రులు సందేశాలు పంపారు. 5 వ తేదీ రాత్రి విజయవాడలోని వారి స్వగృహంలో పూర్ణాహారవిందు జరిగినది.

నృత్య ప్రదర్శన

కళారంజనివారు మద్రాసు గోఖలే హాలులో కుమారి రత్నపాప, కుమారి సీతల భరతనాట్య ప్రదర్శన ఏర్పాటు చేశారు. రత్నపాప, సీత ఇద్దరూ శ్రీమతి కె. జె. సరస శిష్యురాండ్రు. ఒకరికొకరు తీసిపోని విధంగా నాట్యంచేసి ప్రేక్షకులను ఆనందింపజేసి విశేష ప్రశంస లందుకున్నారు.

శ్రీశైల సాంస్కృతిక సమితి

"బంగారు పంజరం" చలనచిత్ర నిర్మాణానికి అవుట్‌డోర్ షూటింగ్‌నిమిత్తం శ్రీశైలంప్రాజెక్టుకి ప్రఖ్యాత దర్శక నిర్మాత శ్రీ బి. యన్. రెడ్డి గారు వచ్చిన సందర్భంలో శ్రీశైలసాంస్కృతికసమితి 14—4—68 వ తేదీ రాత్రి 8 గంటలకు ప్రాజెక్టు హైస్కూలు ఆవరణలో శ్రీ రెడ్డిగారి గౌరవార్థం ఒక బ్రహ్మాండమైన ఐహారంగసభను ఏర్పాటు చేసింది. దాదాపు 5 వేలమందికి పైగా ప్రాజెక్టు సిబ్బందిహాజరైన ఆసభకు సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ జె. రాజారావుగారు అధ్యక్షత వహించారు.



వోపెన్ టెన్నిస్‌లో విజయాన్ని సాధించి ప్రపంచ క్రీడా చరిత్రలో స్థానాన్ని ఏర్పరుచుకున్న ప్రథమ మహిళ వర్జీనియావేడ్.


అతి త్వరలో!
కన్నడ దేశమంతా "శెహబాష్" "ఎంత చక్కని చిత్రం"
అని పేరు పొంది పత్రికలు, ప్రజలు ప్రశంసించిన
"చక్రతీర్థ" కధను అదే దర్శకునితో తెలుగులో
చిత్రీకరిస్తున్న చిత్రం!
యన్. రంగారావు సమర్పించు శ్రీదేవి కంబైన్స్
చుట్టరికాలు
కథ: త.రా. సుబ్బరావు. మాటలు పాలగుమ్మి పద్మరాజు.
పాటలు: దాశరధి. కొసరాజు. శ్రీశ్రీ సి. నారాయణరెడ్డి. సంగీతం ఘంటసాల.
కెమెరా: బిట్టిబాబు. ఆర్ట్ వాలి. ఎడిటింగ్ బి. గోపాలరావు. డాన్స్: జయరాం
నిర్వహణ N.V. సత్యనారాయణ - తోట రంగారావు ప్రొడక్షన్ చెంచురామయ్య.
దర్శకత్వం: పేకేటి శివరామ్ B.A. నిర్మాత: తోట సుబ్బారావు
ఆంధ్ర జోతి సిడెడ్ నవభారత్ నైజాం విశ్వదత్తా
STUDIO KETHA
JOTHEE

పుస్తకాలు

రాజకీయవీరుడు డాక్టరు ఖాను

రచన: శ్రీ బోయి భీమన్న, క్రౌను సైజు V+109 పుటలు. వెల: 3 రూ. ప్రకాశకులు—మలేఖానికేతన్, I.C 85. ఇశ్రంమంజిల్ కాలనీ, హైదరాబాదు—34.

పదవులకోసం గాని, ప్రఖ్యాతికోసంగాని కాకుండా కేవలం దేశం కోసమే త్యాగం చేసినవారు చాలా అల్ప సంఖ్యలోనే వుంటారు. వారు నిస్వార్థులై తెరవెనుకనే వుండి ఎలాంటి కష్టాలనయినా ఎదుర్కొని తమ ఉదారాశయాలను ఢంకా మీదదెబ్బ కొట్టినట్లు ప్రకటిస్తారు. అటి వారిలో రాజకీయ వీరుడు డాక్టర్ ఖాను (సర్కార్ మహబూబ్‌అలీ ఖాను) అగ్రస్థానానికి చెందిన వాడు! ఈయన జన్మచేత ఇస్లామ్ మతనాయకులయినా, 'కర్మచేత ఇస్లాం, హిందూ, క్రైస్తవ మత ధర్మాలలోని ఉదాత్తతను తన వ్యక్తిత్వమును మేళవించుకొనిన సంస్కృతివరులు.

శ్రీఖాను తనకు న్యాయమని తోచిన మార్గంలో నడుచుకునే ధైర్యశాలి. ఆ సమార్గంలో ప్రవర్తిస్తున్నట్లు తోచినప్పుడు ఎంతటి మహానాయకులయినా విమర్శించ డానికి వెను తియ్యడు. వంశపారంపర్యంగా వస్తూవున్న ఆవుషధయోగం మూలంగా కుటుంబ పోషణకు లోపంలేకుండా ధనం సంపాదిస్తూ, ఆంధ్రదేశం లోని పలుతావుల్లో గటి వైద్యుడుగా కీర్తి గడించాడు. తనకుటుంబంలోని వారికి హిందువులు పెట్టుకునే పేర్లు కూడాపెట్టి ఐక్యతకు దారి చూపాడు. తన బంధువుల అసంతృప్తిని లక్ష్యం చెయ్యలేదు. కాంగ్రెసు నాయకుల విజయానికి పాటువడ్డాడు. పెద్దలతో తనకు వుండే పరిచయాన్ని స్వార్థానికెప్పుడూ ఉపయోగించుకోలేదు. ఉర్దూతోపాటు ఆంధ్రభాషలో కూడ చక్కని ప్రవేశాన్ని సంపాదించాడు. ఇలాటి గుణాలున్న వ్యక్తులు చాలా అరుదుగా వుంటారు.

సాధారణంగా ప్రసిద్ధ నాయకుల చరిత్రలే గ్రంథ రూపంగా వెలువడుతూ వుంటాయి. రచయితల దృష్టిలో దేశసేవ చేసిన సామాన్యులు పడరు. కాని యీ రచన దానికి విరుద్ధంగా కనబడుతుంది. సుప్రసిద్ధ రచయితలైన శ్రీ భీమన్నగారు తమకు అత్యంత పరిచితులూ, మిత్రులూ, స్వార్థరహితులూ సాధారణకుటుంబానికి చెందినవారూ అయిన శ్రీ ఖానుగారి చరిత్రను రచించి తమ మైత్రిని సార్థకం చేసుకున్నారు. ఇది జీవిత చరిత్ర అయినా చరిత్ర రూపంగా కాకుండా ఒక నవలమాదిరిగా ఉన్నదిది. పాఠకునికి—ఎంతో కుతూహలాన్ని కలిగిస్తుంది. చరిత్ర రచనలో ఇది ఒక నూతనపక్కి, చరిత్రలు రసవంతంగా ఉండి అందరి మనస్సులనూ ఆకుకోవాలంటే యీ పద్ధతిలో వెలువడడం మేలు! ఇటి రచనలు జనులకు ఉత్సాహాన్ని, కార్యాచరణా శక్తినీ కలిగిస్తాయి.

ఆదర్శ వీరులైన డాక్టరు గారికీ, ఈ చరిత్రను రచించిన శ్రీ బోయి భీమన్నగారికీ, ప్రకాశకులయిన మలేఖానికేతన్ వారికీ ధన్యవాదాలు! —అంగీరస.

ఆటలు

కార్యనిర్వాహకుల ఎన్నికలో స్వేచ్ఛ అవసరం



మే మూడవ వారంలో జరిగిన ఆలిండియా కౌన్సిల్ ఆఫ్ స్పోర్ట్స్ సమావేశంలో క్రీడాసంస్థలకి సంబంధించిన కొన్ని ముఖ్యమైన తీర్మానాలను ప్రతిపాదించడం జరిగింది.

ఈ కౌన్సిల్ ఆటలకి సంబంధించిన విషయాల్లో కేంద్ర ప్రభుత్వానికి సలహాలు యివ్వడానికీ, క్రీడాకారుల బృందాలు విదేశాలలో పర్యటించడానికి కావలసిన గ్రాంట్లు మంజూరు చేయించడానికీ, కేంద్ర విద్యాశాఖ క్రింద ఉన్న నిపుణుల సంఘం . ఈ సంఘంలో అనేక ఆటలకి సంబంధించిన, ప్రభుత్వం సూచించిన సభ్యులు, కొందరు అనధికారులు, పార్లమెంట్ సభ్యులు ఉంటారు. ప్రస్తుతం దీనికి చైర్మన్‌గా జనరల్ కె. ఎం. కరియప్ప ఉన్నారు.

ఈ సంఘం అనేక ఆఫీసులు కలిగిఉన్నటువంటి జాతీయ సంస్థలని కార్యనిర్వాహకులని తీవ్రంగా ప్రతిఘటించింది. ఇటీవలి సమావేశంలో కొత్తవారు (యువతరం) జాతీయ సంస్థలలోకి ప్రవేశించడాన్ని గురించి నొక్కి చెప్పబడింది. కొత్తవారిని చేర్చుకోనటువంటి సంస్థలకి సహాయాన్ని నిలిపివేయవలసిందిగా రాష్ట్ర స్థాయి సంఘాలకి ఈ కౌన్సిల్ సిఫార్సు చేసింది. ఇది నిర్బంధాలని విస్తరించడం అవుతున్నదని నా భయం. బృందాలకి గ్రాంట్స్ మంజూరు చేయడం విషయంలో ప్రభుత్వానికి సలహాలని యిచ్చే ఈ సంఘం దాన్ని ఆసరాగా తీసుకుని జాతీయ సంస్థలని అవి చెయ్యాలి, ఇవి చెయ్యకూడదు అని బెదిరించి ఆజ్ఞాపించే హోదాలో ప్రవర్తించకూడదు. కార్యనిర్వాహకుల ఎన్నిక అన్నది క్రీడా సంస్థలన్నిటికీ ప్రజాస్వామ్యపరంగా ఉన్న హక్కు. మరి ఈ సంఘం ఆ విషయంలో ఆంక్షలు విధించడం ఏమిటో అర్థం కాని విషయం. దక్షతగల కార్యనిర్వాహకులు ఏ సంస్థకైనా, సంస్థలన్నైన అవసరమైనప్పుడు స్వేచ్ఛగా ఎన్నుకోడం అన్న హక్కుని ఈ సంఘం ఎలా కాదనగలదు? అనుభవశాలురైన కార్యనిర్వాహకులని బహిష్కరించడానికి కారణం ఏమిటో కనిపించదు. వయోధికులైన కార్యనిర్వాహకుల విషయంలో, అనేక కార్యాలయాలు కలిగి ఉండడం విషయంలో ఈ సంఘం దృక్పథానికి అనూయ ద్వేషాలు దారితీసి ఉండవచ్చు. ఈ సంఘం తనకి ఉన్నటువంటి ఉన్నత అధికారాలని ఆసరాగా తీసుకుని ప్రవర్తించినట్లే అవుతుంది. క్రీడా సంస్థలు మంచి దక్షత గల కార్యనిర్వాహకుని సేవలని అందుకోడాన్ని, చాలా సంస్థలు ఒకే వ్యక్తిని కావాలని కోరుకుంటున్న సందర్భంలో కూడా ఆటంకపరచకూడదు.

ఆటగాళ్లకి సంబంధించినంతవరకూ యువతరాన్ని ఎన్నుకోడం విషయంలో ఈ సంఘం సిఫార్సుచేస్తే చేయవచ్చు. అంతేగాని కార్యనిర్వాహకుల విషయంలోమాత్రం అంత నిరంకుశంగా ప్రవర్తించకూడదు.

క్రీడా సంస్థలకి మంత్రులు అధ్యక్షులుగా ఉండకూడదన్న నియమాన్ని అమలు పరచడంలో ఈ సంఘం ఎంతవరకు పని చేస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా నేను అడగదల్చుకున్నాను. ఒక సందర్భంలో (టెన్నిస్) మంత్రిగారిని అధ్యక్షునిగా ఎన్నుకున్నప్పుడు భారతదేశంలో ప్రముఖ క్రీడాకార్యనిర్వాహకుడైన కల్నల్ జి. డి. రాజా యిదే ప్రశ్నని లేవదీశాడు. దానికి సమాధానంగా ఆ నిర్ణయం సిఫార్సు చేయబడినదే కాని ఆజ్ఞాపించడం కాదని అన్నారు. ఇలా ఈ సంఘం రెండు రకాల విధానాలని అనుసరించడం దేనికి? ఇలాంటప్పుడు మంత్రుల్ని ఎన్నుకోరాదన్న నియమాన్ని సాధ్యంగా ప్రకటించడం ఎందుకు?

* * *

పూనాలో మే మూడవ వారంలో జరిగిన ఇంటర్ అసోసియేషన్ చదరంగం పోటీలో హైదరాబాదు ఆటగాళ్లు ఉన్న ఆంధ్ర 'బి' బృందం విజయాన్ని సాధించింది. మద్రాసు రెండవ స్థానాన్ని సంపాదించుకున్నది.

—కె. ఎస్. నరసింహన్

బాలసాహితి

(13వ పేజీ తరువాయి)

ప్రాంతానికి పెద్ద కరువు రాబోతుందని జ్యోతిశ్శాస్త్రజ్ఞులు చెప్పారు. దానికి నివారణ మార్గం ఉందా? అని నేను వారిని ప్రశ్నించాను. మతం యెడల విశ్వాసంగల వ్యక్తి వంద బస్తాల బియ్యపు అన్నాన్ని దేవునికి నివేదించి తాను ఆ అన్నా నంతటినీ ఒక్క రోజులో తినివేయాలి. అలాగ చేసినట్లయితే కరువు రాదు అని వారు నాతో చెప్పారు.

'మన అదృష్టం వలన అంతటి సామర్థ్యంకల మత గురువులు యిక్కడనే ఉన్నారు. ఇదివరకు వారు తమ శక్తిని ప్రదర్శించారని నేను మీకు చెప్పాను. అందుచేత మన దేశానికి కరువు రాకుండా చేయడానికిగాను వంద బస్తాల బియ్యపు అన్నాన్ని తినవలసినదిగా ఈ మత గురువులను కోరుతున్నాను. దానికి కావలసిన యేర్పాట్లన్నింటినీ నేను చేస్తాను.'

మల్లన్న మంత్రి మాటలను వినగానే మత గురువుకు మతి పోయింది.

ఇదివరకు మత గురువు అంత అన్నాన్ని తిన్నాడని మల్లన్న మంత్రి ప్రజలకు చెప్పాడు. మత గురువు 'అది నిజమే' నన్నట్లుగా ప్రజల యెదుట నటించాడు. 'ఇప్పుడు తాను అంత అన్నాన్ని తినలేన'ని మత గురువు చెప్పినట్లయితే ప్రజలు అతనివిూదనే తిరగబడే ప్రమాదం ఉంది.

ఈ అన్ని విషయాలను మత గురువు బాగా ఆలోచించుకొన్నాడు. తరువాత అతను మల్లన్న మంత్రితో ప్రజల యెదుట యిలాగ అన్నాడు.

'ఈ దినం మంచిదికాదు. అందుచేత రేపటిదినం దేశక్షేమంకోసం అంత అన్నాన్ని నేను తినగలను.'

ప్రజలు ఆ మాటలు విని మత గురువును చాలా పొగిడారు. కాని ఆ రాత్రికి రాత్రే మత గురువు యెవరికీ తెలియకుండా అక్కడనుంచి పారిపోయాడు. తరువాత అతను యెన్నడూ ఆ ప్రాంతానికి తిరిగి రాలేదు.

మల్లన్న మంత్రి తరువాత కొంత మంది పండితులను అక్కడకు పంపాడు. వారు ప్రజలకు విద్యా వివేకాలను కలిగించారు. ●

...బృహత్కథామంజరి

(12–వ పేజీ తరువాయి)

వతి ఇది కపటమని, మిథ్య అని ఎందుకు శంకిస్తావు? దీనివల్ల వత్సరాజుకు అపారమైన సిరి ఒనగూడుతుంది దశకంఠకులాంతకుడైన దశరథరాముడు జానకీ విరహంతో మరణించాడా? అమాత్యుల యుక్తులతో రాజులకు సంపదలు సిద్ధిస్తాయి. 'ఉత్తములైన మంత్రులు రాజుల సిరిసంపదలను రక్షించే అగడ్తలు, పర్వతాలు వంటివారు "

"పూర్వం పుణ్యసేనుడనే రాజు దేశాన్ని శత్రువులందరూ చుటుముట్టారు ముట్టడి ఎన్నాళ్ళయినా వీగిపోలేదు మంత్రులు ఒక మిథ్యాప్రవాదం వ్యాపింప జేశారు—పుణ్యసేన మహారాజు మరణించాడని ఇది ముట్టడించిన శత్రురాజుల చెవులవరకు ప్రాకింది కాని, వారు అతడు యశస్వుడయ్యాడని సంతోషించి ఏమరుపాటులో వున్నారు అప్పుడు పుణ్యసేనుని మంత్రులు వారిపైపడి యుక్తితో వారిని హతమార్చారు "

యౌగంధరాయణుడు ఈ విధంగా పెక్కు ఉదాహరణలు చెప్పి రుమణ్వంతుణ్ని ఒప్పించాడు ఈ మంత్రాలోచన వాసవదత్తసోదరుడయిన గోపాలునికి కూడా తెలుపడం ఉచితమని వారిద్దరూ భావించారు గోపాలుడు ఉదయనుని హితం కోరేవాడు. అతనికి వారు తాము తల పెటిన కృత్రిమ ప్రయోగం వివరించారు అతడు ఉదయనుని హితం కోరుతున్న వాడు గనుక ఆ కుట్రకు అంగీకరించాడు.

ఈ మంత్రాలోచన తర్వాత యౌగంధరాయణుడు ఉదయనునికి, వాసవదత్తకు లావాణకమనే ప్రాంతానికి వేటకోసం వెళ్లాలనే ఉత్సాహం కలిగించాడు. "లావాణకం మగధ దేశం ఎల్లలను తాకే కౌశాంబీ రాజ్య ప్రాంతం. మృగయావినోదానికి అతి అనువైన ప్రదేశం పక్కనే మగధరాజు మన సీమా ప్రాంతాలపై పడి ప్రజలను బాధిస్తున్నాడని మనచారులు తెలుపుతున్నారు దేవా, ప్రజలను కాపాడినట్లూ అవుతుంది. మీ మృగయావినోదమూ తీరుతుంది" అని యౌగంధరాయణుడు ఉదయనునికి విన్నవించాడు.

వత్సరాజుకు యౌగంధరాయణుని మాటలు ఉచితంగా తోచాయి వాసవదత్తతో పాటు కొత్త ప్రాంతాలలో విహరించి వినోదించవచ్చుననే ఆశతోను లావాణక ప్రయాణానికి అంగీకరించాడు ప్రౌఢులైన మంత్రుల చరిత్రలు కనుగొనడం కష్టం.

(ఇంకా ఉంది)

Edited, Printed and Published by S Radhakrishna at the Andhra Patrika Press; 6 & 7. Thambu Chetty Street, Madras-1, Chief Editor: S. Sambhu Prasad.

